
# మహాకాలుని శంఖారావం
## (మాస్టర్ ఆర్.కె. లెటర్స్ - 2)



విషయ సూచిక


1. యుగసంధి ప్రబోధం - 1 4
2. యుగసంధి ప్రబోధం - 2 22
3. యుగసంధి ప్రబోధం - 3 42
4. యుగసంధి ప్రబోధం - 4 61

# యుగసంధి ప్రబోధం - 1



- ఒకటి మాత్రం గుర్తుంచుకోండి, పృథ్విని పవిత్రముగా మార్చే ఈ కార్యక్రమము బాధ్యతా రహిత, విచక్షణా రహిత, నరనరాలలో స్వార్థాన్ని జీర్ణించుకొన్న మానవ జాతి సహకారముతో జరుగుతుందని ఋషులు ఎంత మాత్రము అనుకొనుటలేదు.

-- కానీ వారి విశాల ప్రేమ పృథ్వీ మీద ఉన్న ప్రతి చేతనా ఘటము ఈ అద్భుత ఉత్సవములో పాల్గొనాలని కోరుకుంటుంది.

- మనము పాలు పంచుకున్నా, పంచుకొనక పోయినా నియతి తన మార్గాన్ని తనే నిర్ణయించుకుంటుంది.

మరి మీరో ? ? ?



జూన్ 95

# మనవాళ్ళతో నామాట

ఆహారము, వస్త్రాలు, వ్యాయామము, వ్యవసాయము, చికిత్స, విద్య, భాష మొదలైన అనేక ఉపయోగకరమైన సాధనాలలో ఎంత ఎక్కువ భేద - ఉపభేదాలు ఉన్నాయంటే, వాటన్నిటినీ ఏ వ్యక్తీ కూడ ఒకేసారి నేర్చుకొన సమర్థుడు కాజాలడు. అతని యొక్క మనఃస్థితి, పరిస్థితులకు అనురూపంగా ఏదో ఒకటి లేక కొన్నింటిని మాత్రమే ఎన్నుకోవలసి ఉంటుంది.

✾ ఈ ఎన్నుకోవటంలో మనస్సుకు నచ్చటము ఒక్కటే కారణము కాకుండా, అనేక సార్లు ఈ ఎన్నిక కూడా దేశ, కాల, పాత్రతల, విభిన్నతల వల్ల వివిధ కాలాలలో నిర్ణయం తీసుకునే విధానం చాలా మారిపోతూ ఉంటుంది.

ఉదాహరణకు,

✧ శీతల ప్రధాన దేశాలకు, ఉష్ణ కటి బంధ క్షేత్రాలకు ఆహార విహారాలలో చాలా తేడాలు ఉంటాయి.

✧ శీతాకాలంలోనూ, ఎండాకాలంలోనూ వాడే బట్టలు, నివసించే విధానము, దినచర్య నిర్ధారణలోని తేడాలు చాలా స్పష్టంగా గుర్తించవచ్చు.

✧ పిల్లలు, ప్రౌఢ వయస్కుల యొక్క అవసరాలలో, ఇష్టాలలో సహజంగానే ఎన్నో తేడాలు ఉంటాయి.


✧ ఒక లక్ష సంవత్సరాల క్రిందట ఉన్న భాష, వేషధారణ, మాన్యతలు, ఉపకరణాలు ఏవైతే ప్రచారంలో ఉండేవో, వాటిని ఈనాటితో పోల్చి చూస్తే, ఊహించలేని మార్పులు వచ్చాయి.

-- వ్యవహారంలో, శిష్టాచారంలో వచ్చిన తేడాలు ఆకాశానికి, పాతాళానికి ఉన్నంతగా ఉన్నాయి. విజ్ఞానము యొక్క అనేక శాఖ, ఉపశాఖలలో పూర్వ కాలంలో ఉండే మాన్యతలు పూర్తిగా మారిపోయాయి.

✧ ఒకనాడు మనిషి పచ్చి ధాన్యములనే కాక పచ్చి మాంసమును కూడా హరాయించుకోగలిగేవాడు.

అంచేత ఇప్పుడు ఉన్న వ్యవహారము, వాతావరణము,
జలవాయువులు, శారీరక స్థాయి వలన
పూర్వకాలపు అలవాట్లు ఈనాడు తగవు.

మీ







జూన్ 95

# దశ వేదీయ శత గ్రామ గాయత్రీ హవన మహోత్సవము

యుగసంధి గురించి మనకు అందరికి తెలిసినదే. వేదాలలో అగ్నిని పురోహితునిగా వర్ణించారు. గాయత్రి మంత్రము - అగ్నిని సమ్మేళనం చేసి --

రూప రహిత మానసిక స్థాయిలో (Abstract levels of Thinking) ఉన్న గురువులు, అవతార మూర్తులు, ముఖ్యంగా, సి.వి.వి., బ్లావెట్స్కీ సముదాయము, లాహిరీ మహాశయ, యోగానంద పరంపర, మాతా - అరవిందుల పంథాలో నడిచే సమగ్ర దివ్యయోగ అనుయాయులు, శారదామాత - శ్రీరామకృష్ణ పరమహంస విశుద్ధ సాంప్రదాయకమైన రాజమార్గ సాధకులు, సంపూర్ణ మానవ, మానవేతర ప్రాణి కోటికి గురుత్వము వహిస్తున్న దత్తుని మూర్తులయిన సాయి భక్తులు, అగ్నివిద్యను ఒక సమగ్ర అవగాహనకు తీసుకొని వచ్చిన వేదమూర్తి, తపోనిష్ఠ, పూజ్య గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య అంతరంగికులు,

-- యజ్ఞవిద్య యొక్క అంతర్ముఖ ప్రేరణను అర్థము చేసుకుని రూపుదాల్చని స్థాయిలో ఉన్న ఆలోచనలను స్పష్టమైన రూపముగల ఆలోచనల పర్జన్య వర్షము కురిపించటానికి, తద్వారా పైన పేర్కొనబడిన వారి అనుగ్రహ వర్షమును ప్రతి గ్రామములోను కురిపించుటకు "దశ వేదీయ - శతగ్రామ గాయత్రీ హవన మహోత్సవము" నిర్ణయించబడినది.

ఈ లేఖ అందగానే వచ్చే మొదటి ఆదివారం మీకు అందుబాటులో ఉన్న అన్ని గ్రామాలలో ఉదయం గం. 5.30 లకు మొదలుపెట్టి యజ్ఞకుండములలో గాయత్రీ హవనము 108 ఆహుతులతో చేయించి, గాయత్రీ మంత్ర దీక్ష, జ్ఞాన ఘట స్థాపన, జన్మ దినోత్సవము, వివాహ దినోత్సవము, గురు చరణ పీఠ స్థాపన గురించి వివరిస్తూ, వారి వారి సాధనలను గురువులను వదలకుండానే వాతావరణ కాలుష్య నివారణకు, సద్బుద్ధి ప్రేరణకు, విశ్వ ప్రణాళికను అర్థము చేసుకోవటానికి రోజుకు ఒక గంట సమయ దానము ఇవ్వమని కోరండి. ఉపాసన, సాధన, ఆరాధన, సమయదాన - అంశదాన కార్యక్రమాలు వివరించండి.

ఈ కార్యక్రమము ప్రతి ఆదివారము కొనసాగిస్తూ, ప్రతి గ్రామములో కనీసము ముగ్గురు కార్యకర్తలను తయారుచేస్తూ, నాల్గవ ఆదివారానికి 100 గ్రామాలలో ప్రతి గ్రామములో 10 యజ్ఞ కుండముల చొప్పున మొత్తము సహస్ర కుండములలో ఒకేసారి ఒకే రోజు, ఉదయము 5.30 గంటలకు గాయత్రీ యజ్ఞము జరగాలి. తద్వారా కనీసము ఊరికి 100 చొప్పున 10 వేల మంది సాధకులను తయారుచేయండి.

వెంటనే రంగములోకి దిగండి. కావలసిన హవన సామాగ్రి, ఫొటోలు, జపమాలలు కూడా సమీకరించుకోవటానికి తగిన ప్రణాళిక వేసుకోండి.

మీ
శ్రీరామకృష్ణ



సుకృతవిల్లా
29-6-95

యుగస్సృజనం చేయుటకు
పరాక్రమం చూపించగల శూర వీరులకు,

✣ కాలచక్ర భ్రమణంలో కలియుగం ప్రవేశించిన నాటి నుండి ఈనాటి యుగసంధి వరకు గురుసత్తాతోపాటు మనమందరము అనేక జన్మలు ఎత్తుతూనే ఉన్నాము.

-- ప్రతి జన్మలోనూ "మీ పని కోసమే గదా గురువుగారు నేను జన్మ తీసికొనేది" అని ప్రగల్భాలు పలుకుతూ చివరికి ఉత్తరకుమారుల వలే బాధ్యతల నుండి పలాయనం చిత్తగిస్తూ, "ఈసారి మా ప్రతాపం చూడండి" అని నిరర్థకమైన, అణుమాత్రము పూర్తి చేయలేని ఆశ్వాసనల పరంపర మాత్రమే మనము గురుసత్తాకు ఇవ్వగలిగాము.

✳ యుగసంధి కాలంలో అతి ముఖ్యమైనది "లక్ష్య నిర్ధారణ".

-- యుద్ధము చేయమని సైనికుని చేతిలో ప్రభుత్వం తుపాకిని పెడితే, వారికి యుద్ధరంగం ఎక్కడుందో తెలియకుండా తూటాలు, తుపాకి ఉన్నాయికదా అని ఉన్నచోటనే ఢాం ఢాం అనిపిస్తే ఎంత హాస్యాస్పదంగా ఉంటుందో, ఈనాటి మన ఆధ్యాత్మికత కూడా అలాగే ఉన్నది.

ॐ లక్ష్యం తెలిసికొని ఏ రంగంలో ఎలా చేయాలి అనేది సుస్పష్టమైన అవగాహన రావటానికి స్వాధ్యాయ-సత్సంగాలు తప్ప వేరే మార్గము లేదు.

☆ అందువల్ల ఇప్పటికైనా మేల్కొని ఆవరించి ఉన్న గాఢ తమస్సుని విదిలించుకొని, ఎప్పుడో సుదూర భవిష్యత్తులో ఏదో ఊడబొడిచేస్తామనే కాకమ్మ కబుర్లు చెప్పకుండా- "సమయదానం", "అంశదానం", "ఉపాసన", సాధన", మరియు "ఆరాధన" అనే పంచవిధ ఆచార సంహితను (Code of Conduct) తక్షణమే అమలుపరచండి.

ॐ ఈ రోజు నుండే "అంశదానం" మొదలెట్టి, ఆ విధంగా ఏకత్రితమైన ధనం లేక వనరులను ఆ ఊరిలో మాత్రమే ఉపయోగించండి. ఎట్టి పరిస్థితులలోను "అంశదానం" ఊరి పరిధిని దాటి వెళ్ళరాదు.

ॐ ఉపాసన, సాధన, ఆరాధన చేయని వారి నుండి అంశదానం స్వీకరించవద్దు.

☹ వ్యక్తిగతంగా మారటానికి ప్రయత్నించకుండా, ఇతరులను మారమని అడగటం, ఎంత తెలివితక్కువ ప్రయత్నమో తెలుసుకోండి.

-- మీరు చెప్పే దానిని మీరే ఆచరించకపోతే, ఇతరులను ఆ విధంగా చేయమని బాకాలు పెట్టి ఊదటం కంటె పెద్ద "మిధ్యాచారము", ఇతరులను మోసగించుట మరి ఉండదేమో!

❀ సమయదానంలో ఇప్పటికైన పూజ్య గురుదేవులు మరియు గురుసత్తా మీద మీరందరూ దయతలచి స్వాధ్యాయం మొదలుపెట్టి, మేమిచ్చిన పుస్తకాలను యుద్ధ ప్రాతిపదిక మీద అధ్యయనం చేయండి.

-- అధ్యయనం చేస్తున్నప్పుడు పెన్ను-కాగితం ప్రక్కన పెట్టుకొని ఆ పుస్తకంలోని అంశాలను మిగతా విషయాలలో నోట్సు ఎలా తయారు చేసుకొంటామో అలా తయారు చేసుకోండి.

-- ఒక్క విషయం మాత్రం గుర్తుంచుకోండి. ఈ నోట్సు ఒక ప్రయోగ దీపికలాగ మీరు స్వంతంగా ఆచరణలో పెట్టగల్గే విషయాలను వ్రాసుకోండి.

అతి త్వరలో మీకు ఈ పుస్తకాలన్నిటి మీద మీ అవగాహనను మీరే పరీక్షించుకొనుటకు ఒక ప్రశ్నావళిని పంపిస్తాను. దానికి మీరు ఏ విధమైన పుస్తకము చూడ కుండా స్వంతంగా జవాబు ఇవ్వగలిగే స్థితికి రావాలి.

♣ ఈ క్షణం నుంచి మీ భృకుటి మధ్య అఖండ జ్ఞాన జ్యోతి వెలిగించుకోండి.

మధ్యలో నీలిజ్యోతి,

ఎడమవైపు పసుపురంగు జ్వాల,

కుడివైపు ఎరుపురంగు జ్వాల.

-- మధ్యన ఉన్న నీలిజ్యోతిలో గురుసత్తా మూర్తిని (ఎవరి గురువుని వారు) ఊహించండి.

-- ఆ గురుసత్తా యొక్క నిరంతర పర్యవేక్షణలో రోజు లోని 24 గంటలూ ఉండండి.

-- ఈ అఖండజ్యోతి ప్రకాశం ఇంక ఆగకూడదు.

✡ ఇంట్లో దీపం వెలుగుతున్నప్పుడు ఆ జ్యోతి ప్రకాశం లోనే అన్ని రకాలైన పనులు ఎలా చేసుకొంటున్నామో, అదే విధంగా ఈ గురుసత్తా జ్యోతిలోనే మన జీవితం గడుస్తున్నది అనే భావన రావాలి.

✡ సూర్యుడు ఆకాశంలో వెలుగుతూ ఉంటే మనం అన్ని విధాలైన మంచి - చెడు పనులు ఏవిధంగా చేస్తు న్నామో, అదే విధంగా ఆకాశతత్వ రూపమైన విశుద్ధి చక్రము పైనున్న ఆజ్ఞాచక్రంలో ఈ జ్ఞాన సూర్యుని వెలిగించుకోండి.

వెంటనే ఇది పూర్తి అభ్యాసంలోకి రావాలి. మరి ఈ క్షణంలోనే జ్యోతిని వెలిగించుకున్నారు కదా!

దీనితో పాటు పంపుతున్న "త్రిముఖీ గాయత్రి సాధన"ని పూర్తిగా అర్థం చేసుకొన్న తరవాతనే ఆచరణలో పెట్టండి. ఇది బ్రహ్మవర్చస్సులోని 24వ శక్తి పీఠమైన త్రిపురా సాధన.

మీ
శ్రీరామకృష్ణ

✧❋✧❋✣❋✧❋✧



50, సుకృతవిల్లా
వేణుగోపాల్ నగర్
గుంటూరు - 4
6.42 పి.ఎమ్., 31-7-95

ఆత్మీయులకు,

❀ అనేక జన్మల నుండి భారతదేశాన్ని తిరిగి తన పూర్వపు గౌరవమైన స్థాయికి తీసుకుని వెళ్ళటమేగాక, పశ్చిమ దేశాల వైజ్ఞానికతను భారతీయ ఆధ్యాత్మికతకు జోడిం చటానికి ప్రయత్నిస్తూ,

ఒక కోటి 95 లక్షల సంవత్సరాల చరిత్రగల ఈ పృథ్వి యొక్క జీవ పరిణామములో (Evolution) అజరా మములయ్యే, ఇంకెప్పుడూ లభించబోని కాలచక్ర పరిధిలో ఉన్నాము.

ప్రతిజన్మలోను గురువులకిచ్చిన ప్రతిజ్ఞానుసారము సమయదానము, అంశదానము మన అందరికి జీవితా లలో అభిన్న అంగములుగా రూపుదిద్దుకుంటున్నాయి.

సమయదానములోని ఒక నిర్ణీతకాలమును మనము స్వాధ్యాయ సత్సంగాల కోసము వినియోగించు కుంటున్నాము. ఈ కాలములో మనమందరము భారత దేశము విశ్వానికి ఇవ్వవలసి ఉన్న వైజ్ఞానిక ఆత్మజ్ఞాన విధా నాన్ని, అనేక మంది గురువుల చరిత్రలు, వారి రచనలు,

వారి గురించి వ్రాసిన రచనల ద్వారా పొందటానికి ప్రయత్ని స్తున్నాము. మన స్వాధ్యాయ సత్సంగాల దిశ నిర్ణీత లక్ష్యము వైపే సాగుతోందని మనకు మనము జ్ఞప్తి చేసుకొనుటకే ఈ పరీక్షలు.

ముందు అనుకున్నట్లుగానే పూజ్య గురుదేవుల ఆత్మకథతో మన పరీక్ష ప్రణాళికను ప్రారంభిద్దాము. మీకు కొన్ని ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. వాటికి ఒక నిర్ణీత సంఖ్య లేదు. ఈ ప్రశ్నలు అన్నిటికీ మీరు పూజ్య గురుదేవుల ఆత్మకథ నుంచి, ఇంతకు ముందు చదివిన పుస్తకముల పరిజ్ఞానం తో తయారుచేసుకొన్న Notes వలె, ప్రశ్న- జవాబులు వ్రాసుకోండి.

అందరూ అన్ని ప్రశ్నలకు జవాబు వ్రాయకుండా, ప్రశ్నలను మీరు పంచుకొని, మీరు తయారు చేసుకున్న ప్రశ్నల జవాబులను ఇతరులకి యిచ్చి, వారు ఏ ప్రశ్నలకు జవాబు తయారు చేసుకున్నారో మీరు వ్రాసుకోండి. సత్సం గములలో వాటి గురించి చర్చించుకోండి.

- చర్చలు పరిజ్ఞానాన్ని పెంచుకోవటానికి ఉపయోగించుకోండి. ఎప్పుడూ చర్చల వాతావరణాన్ని ప్రేమతో, సుహృద్భావముతో నిండి ఉండేటట్లు చూసుకోండి.

ఈవిధంగా మీకు చేతనైనన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాసుకుని, అర్థం చేసుకున్న తరువాత ఆగష్టు 15వ తేదీన మీకు వీలున్న ఒక ప్రదేశములో ఏకత్రితమై, మీకు నచ్చిన 5 ప్రశ్నలకు ఎవరి సహాయం లేదా వ్రాత ప్రతి సహాయం లేకుండా వ్రాయండి. 3 గంటల లోపల ఎంత వ్రాయగలి గితే అంత వ్రాయండి.

- గురుదేవుల ఆత్మకథ మీద ఆధారపడి, ఆత్మజ్ఞానాన్ని వృద్ధి చేసుకోవటానికి జవాబులు తయారు చేసుకో వలసిన ప్రశ్నలు.

1. ఎటువంటి మానసిక స్థితి ఉన్నప్పుడు ఆధ్యాత్మిక గురువు లభ్యమవుతాడు? గురువుని గుర్తించటం ఎలా?
2. అనేక మంది వారికి కాలము సరిపోవుటలేదు అనే బాధను వ్యక్తం చేస్తారు. వారికి గురుదేవులు యిచ్చే సలహా ఏమిటి?
3. నిజమైన గురు - శిష్య సంబంధము యొక్క అసలు రహస్యమేమిటి?
4. పాత్రత పెంచుకొనుటకు ఆధ్యాత్మ విజ్ఞానము ఏ విధ మైన సలహా ఇస్తుంది?
5. ఈనాడు అనేకమంది గురుస్థానములో ఉన్నవారు తమ పూర్వ జన్మలను తెలుపుతున్నారు. ఎందుకు? ముఖ్యంగా గురుదేవులు తన 3 ప్రధాన పూర్వజన్మలు అని ఎందుకు పేర్కొన్నారు?
6. "యజ్ఞం ద్వారా లక్షమంది అపరిచితులను అత్యంత ఆత్మీయులుగా చేసి, కలసిమెలసి పని చేయగలిగే స్నేహితులుగా దగ్గరకు తీసుకొని వచ్చారు" అన్న పూజ్య గురుదేవుల ఉక్తిని యజ్ఞ విధానము యొక్క వైజ్ఞానికతను తెలుపుతూ, అది ఎలా సంభవమో వివరించండి?
7. సూక్ష్మ శరీరము ద్వారా పనిచేసే ముందు స్థూల శరీరాన్ని పూర్తిగా ఉపయోగించుకోవటం నేర్చుకోవాలి. ఎందువల్ల?
8. గురుదేవులకు గురుసత్తా తన మొదటి సాక్షాత్కార సమయములో 3 కార్యక్రమాలను యిచ్చింది.
   మనకి మన గురుదేవులు యిచ్చిన మొదటి 3 కార్యక్రమములు ఏమిటి?
9. గురుదేవుల మొదటి హిమాలయ యాత్ర మనకి ఏ సందేశాన్నిస్తుంది?
10. ఆధ్యాత్మిక జీవితములోనే కాక భౌతిక జగత్తులో అన్ని రకాల సఫలతలను పొందటానికి గాంధీగారి ద్వారా గురుదేవులు అందించిన సూత్రములు ఏమిటి?
11. గురుసత్తా సాక్షాత్కారానికి పూర్ణిమ చాలామంచి రోజు. పూజ్య గురుదేవులు ఒక పూర్ణిమనాడు ఋషులతో భావవాణితో మాట్లాడేరు.
    భావవాణిని వినగలగటానికి మనము ఏం చేయాలి?
12. రెండు మనసుల మల్ల యుద్ధము, గురుదేవుల ఉదాహరణలు ముందుంచుకొని మీ జీవితములో అటువంటి మల్ల యుద్ధములు జరిగాయా? బయ

టికి చెపితే తప్పు లేదనుకుంటే వ్రాయండి. లేకపోతే మనస్సులో చాలా స్పష్టముగా ఆ యుద్ధాన్ని మళ్ళీ చిత్రీకరించుకోండి.

13. 'హిమాలయాలే పురాణాలలో వర్ణించబడిన స్వర్గము' నిరూపించండి.

14. గురుదేవుల రెండవ హిమాలయ యాత్ర విశేషాలు తెలుపుతూ, వ్యక్తిగతంగా అది మన జీవితాలను ఎలా మలచుకోవాలో ఎలా తెలుపుతోంది?

15. ఋషి పరంపర బీజారోపణ శాంతికుంజ్‌లో ఏ విధంగా జరుగుతోంది?

ఇంకా మీకు తోచిన ప్రశ్నలు తయారు చేసుకొని సమాధానములు వ్రాయండి.

మీ
శ్రీరామకృష్ణ

---



50, సుకృతావిల్లా
గుంటూరు-4
24-8-95

ఆత్మీయులకు,

పూజ్య గురుదేవుల ఆత్మకథను మీరందరూ చాలా గంభీరంగా అధ్యయనం చేశారని మీరు పంపించిన ఉత్తరముల ద్వారా తెలుసుకొని ఆనందించాను.

* యుగసంధి యొక్క ఈ చివరి 5 సంవత్సరాలలో మనం చాలా పెద్ద కార్యక్రమాలు కలసి చేయవలసి ఉన్నది.

  కానీ మనము చేయవలసిన కార్యక్రమాలన్నీ సూక్ష్మ జగత్తుకు సంబంధించినవి. భౌతిక జగత్తులో చేయవలసిన దేమియు లేదు అని మనము పూర్తిగా అర్థము చేసుకొని రంగప్రవేశము చెయ్యాలి.

* అవతారాలను జాగ్రత్తగా గమనించినా ఈ రహస్యం స్పష్టంగా తెలుస్తుంది.

* రామావతారములో భౌతిక శరీరము దాల్చిన అవతార మూర్తి, అందరితో పాటు తాను స్వయముగా యుద్ధములో పాల్గొన్నాడు.

* తరవాత అవతారమైన కృష్ణ భగవానుడు మహాభారతానికి కావలసిన అవకాశాలను నిర్మిస్తూ, తాను యుద్ధములో పాల్గొనకుండా సారథిగానే మిగిలిపోయాడు.

* తరవాత బుద్ధుని అవతారము యొక్క పూర్వార్థము సుమారు 2500 సం॥ల క్రిందట "బుద్ధం శరణం గచ్ఛామి" అంటే విజ్ఞానమయ కోశములోనే జీవిస్తాను (Plane of Intution) అనే నినాదం ఇచ్చి ఆ తలంలో తాను తెలుసుకున్న ధర్మాలకు శరణుజొచ్చి (ధర్మం శరణం గచ్ఛామి) వాటిని సంఘానికి అందివ్వాలి అనే ప్రక్రియ (సంఘం శరణం గచ్ఛామి) చేపట్టాడు.

* బుద్ధుని యొక్క ఉత్తరార్థముగా అవతరించిన నిష్కళంక అవతారము మనము ఎదురు చూస్తున్న అవతారమును మహాశక్తిగా, మహాప్రజ్ఞగా గాయత్రీ మంత్ర అక్షర సమూహమును ఆధారముగా చేసుకొని యజ్ఞ విధానములోని పరాకాష్ట అయిన, ఇది వరకు ఎన్నడూ జరగనంత అపూర్వ రీతిలో అశ్వమేధ యజ్ఞ శృంఖలను కొనసాగిస్తూ, సౌరశక్తిని పృథ్వి మీద అవతరింప చేస్తూ, తాను సూక్ష్మ శరీరధారియై, మన మందరము గూడ సూక్ష్మ శరీరాలను వుపయోగించు కుంటూ, నవ సృజన క్రియా కలాపాలలో పాల్గొనమని ఆహ్వానించడమే గాక, అతి సూక్ష్మమైన నిరంతర వత్తిడిని కలుగజేస్తున్నాడు.

-- ఆ సూక్ష్మ వత్తిడికి మనము ప్రతిస్పందించగలిగితే అంతకంటే అదృష్టము ఏముంటుంది?

ఈ స్థాయికి రావటానికి మేము ఏమిచేయాలి అనే భౌతిక తిప్పల నుండి బయటపడి, ఇతరుల నుండి ఏ విధమైన సహాయాన్ని ఆపేక్షించకుండా, ఇటువంటి దృష్టి కోణం కలిగిన వ్యక్తులు ఎక్కడున్నా, వారు ఎలాంటివారైనా, ప్రేమ, సుహృద్భావాలతో కలసి మెలసి, ఒక స్వర్గ సదృశ్య వాతావరణము నిర్మించడానికి ఒంటరిగా ముందుకు సాగిపోగలిగే సాహసము వున్నదా?

✼ దీని కొరకు మీరు యింటిని కానీ, కుటుంబాన్ని కానీ, మిత్రులను గానీ వదలనక్కరలేదు.

-- ప్రకృతికి, కర్మాధి దేవతలకు మనము ఎక్కడుండాలో మనకంటే చాలా బాగా తెలుసు.

-- అందువల్ల మీరు ఉండకూడనిచోట వుందాము అని ఎంత తపన పడినా వుండలేరు.

✼ కావలసినది స్థలములో మార్పుకాదు, జీవితమును మీరు ఏ దృష్టికోణముతో చూస్తున్నారో - అది మారాలి.

✼ ఫలానావాళ్ళ పిల్లలుగా, బంధువులుగా, ఉద్యోగిగా, భార్యగా, తల్లిగా మొదలైన భౌతిక బంధాలతో కాక, ఒక ఆత్మవలె జీవించటం నేర్చుకోండి.
ఈ ఆత్మ జ్ఞానము కొరకే గురువుగారిచ్చిన ఉపాసన, సాధన, ఆరాధన అనే త్రిపుటి.

✼ అత్యంత ధైర్యము, సాహసము కావలసి వచ్చే ఈ మొదటి అడుగులు వేస్తూ, సూక్ష్మ జగత్తులో మార్పులు తీసుకురావటానికి చేసే ప్రయత్నాలే, ఈ శక్తి పీఠ స్థాపనా కార్యక్రమాలు.

☺ ఈ ఉత్తరాన్ని చదివి కంగారుపడి ఇదంతా మేము ఎక్కడ చేయగలము అని నిరాశ చెందకండి.

-- గత 5 ఏళ్ళుగా మీ వూహకు కూడా అందని రీతిలో ఈ కార్యక్రమాలన్నీ మీ ద్వారా చేయబడుతున్నాయి. మీరు వాటిని గమనించడము లేదంతే!

✼ వాటిని గమనించి, క్రమబద్ధం చేసి, సామూహికంగా ఒక విశాల జన సమూహం జగత్తును ప్రక్షాళన చేసే కార్యక్రమం చేపట్టడానికి, అనేక శక్తిపీఠాలు స్థాపించి, వాటిలో మీకు నేను అందించిన 8 కార్యక్రమాలు ఒక మంత్రం వలె చేసుకుంటూ పోయే పరిస్థితిని కల్పించండి. వీలయితే మీకు అందుబాటులో వున్న ప్రతి యింటిని శక్తి పీఠములుగా మార్చివేయండి.

✼ గురుదేవుల ఆత్మకథ తరవాత మన లక్ష్యాన్ని చాలా స్పష్టముగా తెలియజెప్పే గ్రంథములు 2 వున్నాయి.
అవి, సూక్ష్మీకరణ సాధన,
దేవ సంస్కృతి దిగ్విజయము (అశ్వమేధము).

-- ఈ పుత్తరము అందగానే ఈ రెండు పుస్తకాలు ప్రతి ఒక్కరూ కొనుక్కోండి. నవరాత్రి అనుష్ఠానం పూర్తి అయిపోగానే ఈ రెండు పుస్తకముల మీద కలిపి ఒకేసారి పరీక్ష నిర్వహింపబడుతుంది.

గురుదేవుల ఆత్మకథలో మీరు అర్థము చేసుకున్నది పాటిస్తూ, సూక్ష్మీకరణ, అశ్వమేధముల వలన నవ యుగ నిర్మాణము ఎలా సంభవమో తెలుసుకుంటూ అందరము కలసి ముందుకు సాగిపోదాం.

నవరాత్రి సాధనా కార్యక్రమములో భాగముగా యిచ్చిన 5 పారాయణ గ్రంథములను ఈపాటికి చదవటం మొదలెట్టి వుంటారు. అనుష్ఠానము పూర్తి అయిన తరవాత ఒక వారం రోజులు విశ్రాంతి తీసుకొని, ఆ తరవాత పరీక్షకు సన్నద్ధులు కండి. సుమారు అక్టోబరు 15 ప్రాంతములో పరీక్ష వుండవచ్చు.

మీరందరూ చూపుతున్న ఉత్సాహము, సాధనాతీవ్రత, విషయాన్ని అవగాహన చేసుకోవాలనే తపన, ఎంత కష్టమైనా సాధిద్దామనే ఓర్పు, అతి త్వరలోనే "గురుసత్తా"ను మీ ముందుంచుతుంది.

పూజ్య గురుదేవుల ఆశీర్వాదము మీకు నిరంతరము లభించాలని ప్రార్థిస్తూ,

మీ

శ్రీరామకృష్ణ

50, సుకృతవిల్లా
వేణుగోపాల్ నగర్
గుంటూరు-4.
7.57 ఎ.ఎమ్., 10-11-95

ఆత్మీయులకు,

సూక్ష్మజగత్తులో జరుగుతోన్న అతి భీకర పోరాటంలో మన వంతు కృషిగా నవంబరు 4, 5, 6, 7 తారీఖులలో బ్రహ్మాస్త్ర ప్రయోగంలోని భాగంగా యుగసంధి పురశ్చరణ యొక్క ప్రథమ పూర్ణాహుతిగా ఆవల్‌ఖేడాలో పూజ్య గురుదేవుల జన్మస్థలిలో జరిగిన 27వ అశ్వమేధ యజ్ఞంలోని భాగంగా శక్తిధారల మహాభిషేక మహోత్సవము వేటపాలెంలో జరుపుకున్నాము.



♣ వేదమాత అయిన గాయత్రి రానున్న నాలుగున్నర సంవత్సరాలలో దేవమాతగా, విశ్వమాతగా పరిణతి చెందనున్నది.

-- దీనికి ఋషికల్ప జీవితము జీవిస్తూ, వేదముల పునః ప్రతిష్ఠ ఇంటింటా జరగాలి.

శ్రీ అందువల్ల మన పరివార్ సభ్యులందరూ ఏ ఊరి వారు ఆ ఊరిలోనే ఒక సామూహిక శిబిరము నిర్వహించుకోండి. ఆ శిబిరములో --

① మొదటిరోజు - ఋషికల్ప జీవితము లేక విజ్ఞానమయ కోశములో జీవించుట,

② రెండవ రోజు - సూర్య విజ్ఞానము,

③ మూడవరోజు - గాయత్రీ మరియు యజ్ఞవిద్యకు సంబంధము చర్చించుకోండి.

వేటపాలెంలో జరిగిన మహాయజ్ఞంలో శారీరకంగా, ఆర్థికంగా, మానసికంగా నలిగిపోయి ఉంటారు. అతి తక్కువ కాలంలోనే ఇంతటి మహాయజ్ఞాన్ని నిర్వహించిన మీకు నా వ్యక్తిగత కృతజ్ఞతలు తెలుపుకోవటమేకాక, పూజ్య గురుదేవుల ఆశీస్సులు లభించాలని కోరుకుంటూ,

గురుసత్తా దగ్గరికి మిమ్మల్నందరిని అతి త్వరలో తీసుకువెళ్ళటానికి
నేను అతి తీవ్ర కృషి చేస్తానని మాట యిస్తున్నాను.

ఈ కార్యక్రమములో వ్యక్తిగత, కుటుంబ, సామాజిక మనస్థాపములు కలిగించే సంఘటనలు ఏమైనా ఉంటే, వాటన్నిటిని మరచిపోయి నూతన ఉత్సాహముతో అందరము కలసి ముందుకు వెళదాము.

మీ
శ్రీరామకృష్ణ

50, సుకృతవిల్లా
వేణుగోపాల్‌నగర్
గుంటూరు-4
23-12-95.

నూతన యుగ సృజన సైనికులారా,

- "మహా" భారత నిర్మాణానికి ద్వాపర యుగాంతంలో మొదలుపెట్టిన మహాసంగ్రామము ఈనాటికీ కొన సాగుతూనే ఉన్నది.

-- ఇక్కడ మహా అనే పదములో ఉద్దేశ్యము, భూర్, భువః స్వః అనే తలాలు (PLANES) దాటి మహర్ లోకములో "భా"రత నిర్మాణము జరగవలసి ఉన్నది.

-- ఇక్కడ "భా" అంటే వెలుగు అని గుర్తుంచుకోవాలి.

- <u>కాలపురుషుని వాక్కు, ప్రేరణ</u> ఆనాటి దేశ, కాల పరిస్థితులను బట్టి అప్పుడు శరీరధారులై యున్న "మహా"త్ముల ద్వారానే అందించుట సంభవం అవుతుంది.

-- అశరీర వాణిని లేక ఆకాశవాణిని భూర్, భువః స్వః తలాలలో (PLANES) ఉన్న ప్రాణులు పట్టుకోలేరు.

- సమకాలికులలో (CONTEMPORARIES) అందరి వలె శరీరము ధరించి ఉన్నా, మహర్ లోకపు వార్తలను, ప్రణాళికలను, లక్ష్యాలను, గుణకర్మ స్వభావములను బట్టి తప్పటడుగులు వేసే చిన్న పిల్లలను, పెద్దలు వ్రేలు పట్టుకొని ఎలా నడిపిస్తారో, అలాగ సమస్త ఖనిజ, వృక్ష, జంతు "గణములను" పరిణామ వికాసక్రమంలో మార్గచ్యుతులు కాకుండా నడిపించ గలిగే సామర్థ్యము గల అద్భుత ప్రతిభా సంపన్నులనే "<u>ఋషులు</u>" అంటాము.

- శరీరములో ఉన్నారు కనుక వారి "వాక్కులను" గుర్తించకుండా,

-- ఆ తరవాత కోట్ల కోట్ల సంవత్సరాల వరకు యుగాలు మారిపోతున్నా, వారు ఏమి చెప్పారో తెలియకుండా,

-- వారు వేసిన ప్రణాళికలు ఏమిటి అని తెలుసుకోకుండా వారిని కీర్తిస్తూ,

-- ఈనాటి దేశ, కాల పరిస్థితులలో 1996 నుంచి 2000 A.D. వరకు మనము చేయవలసిన కార్యక్రమాల గురించి ఒక క్రమబద్ధమైన TIME BOUND RESULT ORIENTED (కాలపరిమితి గల ఫలితాలను యిచ్చే) ప్రణాళికలకు శుభారంభము ఇప్పటికీ పలకకుండా,

-- గుళ్ళు, గోపురాలు, ఆశ్రమాలు కట్టిస్తూ,

-- <u>అక్కడ కూడా మన కుసంస్కారాలను ప్రదర్శించు కుంటూ,</u>

-- కోయిల వేషములో ఉన్న కాకులలాగ,
హంస వేషములో ఉన్న కొంగల వలె
చేసే మిధ్యాచరణకు స్వస్తి పలకాలి.

- ఈ తప్పు ప్రతిసారి జరుగుతూనే ఉంటుంది కనుక యుగ సైనికులందరిని సర్వకాల సర్వావస్థల యందును అత్యంత జాగరూకతతో జీవించాలని తెలుపుతూ,

"అవజానన్తి మాం మూఢా మానుషీం తనుమాశ్రితమ్"
(మూఢులు శరీరములో ఉన్న నన్ను గుర్తించలేరు) అన్నాడు జగద్గురువు గీతలో.

- అంతేగాక మహాభారత సమరంలో పాల్గొనే ప్రతి వ్యక్తి యొక్క జన్మ, కర్మ దివ్యమైనదని, మోహగ్రస్తులై దైవీ ప్రణాళికకు పూర్తి సహకారము అందించకుండా నేను ఏమి చేయలేను అని చేతులెత్తి వేసిన వారికి, గాండీవమును వదలివేసిన వారికి, సముద్రమును నేను దాటలేను అనేవారికీ, వారు ఈ ప్రస్తుతకాల

పరిస్థితులలో జన్మించిన ఉద్దేశ్యమును జ్ఞప్తికి తెస్తూ, "మా శుచః సంపదం దైవీమభిజాతోఽసి పాణ్డవ" (నీవు దైవీ గుణములు పొంది ఉన్నావు. దుఃఖించకు) అని ప్రేరణ యిస్తూ,

*తతో యుద్ధాయ యుజ్యస్వ కృతనిశ్చయః* (స్థిరముగా నిర్ణయించుకొని మరీ యుద్ధము చేయి) అని ఆజ్ఞాపించాడు జగద్గురువు (గురుసత్తా).

- ప్రేరణాదాయకమైన భగవానుని ఈ పలుకులు మన యుగ సైనికులందరికి కూడ కరదీపికలే.

- గురుసత్తాతో భుజము భుజము కలిపి, అతి తీవ్ర భావనాత్మక, సంకల్పాత్మక, ఆలోచనాత్మక, భీకర యుద్ధము "ప్రతి యుగ సైనికుడు", వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, సామాజిక స్థాయిలో చేయవలసి ఉన్నది.

- శక్తిపీఠ స్థాపనలో యిచ్చిన కార్యక్రమాలను పరిపూర్ణ ముగా కార్యాచరణలోనికి తెస్తూ,

  గాయత్రీ మంత్రమును ఉపయోగించి అనంత కాల గర్భములో సూర్యుని ద్వారా మాత్రమే పొందగలిగే THE ONE AND THE ONLY ONE YOGA (ఇమం వివస్వతే యోగం) ఈనాడు పూర్తిగా నశించిపోయిన (స కాలేనేహ మహతా యోగో నష్టః పరన్తప) యోగ విద్యను తిరిగి వెలుగులోనికి తీసుకురావాలి.

- అంతేగాక యజ్ఞమునకు - శ్వాసకు గల సంబంధాన్ని అర్థము చేసుకుంటూ, అవ్యక్తముగా ఉన్న వాటిని వ్యక్తము చేయుటకు, సృజనాత్మక శక్తిధారలను భూర్, భువః స్వః తలాలలోకి (PLANES) దింపాలి.

- చిన్న పిల్లవాని చేతిలోని కత్తి BRAIN SURGEON చేతిలోని కత్తి ఒక్కటే. తేడా కేవలము ఉపయోగించు కొనే వాడి మానసిక స్థాయిలోనే ఉన్నది.

- అందువల్ల బాహ్య కర్మకాండను అర్థము చేసుకొని శ్వాసను ఉపయోగిస్తూ (మహర్‌లోకము),

-- అగ్ని ద్వారా స్వః లోకములోనికి దిగి,
-- కలశములో ఉన్న జలములను (భువః)
-- పృథ్వీతత్వము (భూర్)తో జోడించి,
-- కావలసిన పరిస్థితులను తయారుచేసే యుగసైనికులుగా మనమందరము కలసి ముందుకు వెళ్దాము.

- దయవుంచి ఈ బృహత్ కార్యక్రమములో "నా ఆరోగ్యము బాగా లేదు, ఇంటి పరిస్థితి బాగా లేదు. సామాజిక అనుకూలత లేదు. లేకపోతేనా, నేనొక్కడినే ఈ ప్రపంచాన్ని ఊపేసేవాడిని" అనే ప్రగల్భాలు, ఉత్తర కుమారుని ప్రతిజ్ఞలు చేయవద్దు.

- అనేక సార్లు చెప్పినట్లే మళ్ళీ, మళ్ళీ చెప్తున్నాను. సముద్రములోని అలలు ఆగవు. పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడే పనిచేస్తాను అంటే కుదరదు.

లేవండి, నడుము బిగించండి!

స్వాధ్యాయ, సత్సంగాలతో అవగాహన పెంచుకుంటూ,
అంశదాన, సమయదానములను పూర్తిగా పాటిస్తూ,
వ్యక్తిగత, కుటుంబ బాధ్యతలను విస్మరించకుండా,
మీ సంపూర్ణ సామర్థ్యాన్ని మహాకాలుని ప్రణాళికకు అర్పించండి.

మీ
శ్రీరామకృష్ణ





జనవరి, 96

# భారతదేశము యొక్క నియతి - విశ్వ కుటుంబానికి కేంద్రబిందువగుట

(ఇంటింటికి గాయత్రీ మంత్రము, యజ్ఞవిద్యను తీసుకొని వెళ్ళుట)

యుగసైనికులారా!

- ప్రతి శతాబ్దపు చివరి దశాబ్దము ఊహించలేని అతి వేగమైన మార్పులను చూపిస్తుంది.

-- గత 5000 సంవత్సరాలుగా ఋషులు, మహా మానవులు, భవిష్యత్ వక్తలు, జ్యోతిశ్శాస్త్రవేత్తలు, మానవజాతి వికాసక్రమాన్ని అధ్యయనం చేసే శాస్త్రజ్ఞులు, వైజ్ఞానికులు, అర్థశాస్త్ర, రాజనీతి శాస్త్ర దురంధరులు, ఏక కంఠముతో ఈ శతాబ్దము చివరి దశాబ్దము ప్రపంచ మనుగడలో అతి కీలకపాత్ర వహిస్తుందని, అంతేకాక పరిస్థితులు ఇంకాస్త దిగజారుతాయని చిత్రీకరిస్తున్నారు.

- కానీ 13వ శతాబ్దము నుంచే ఒక "చేతనత్వము" విభిన్న రూపాలు ధరించి,

-- కబీరుగా, సిక్కు గురువులుగా, మహారాణా ప్రతాప్‌గా, అక్బరుగా, చైతన్య మహాప్రభువుగా, శివాజీగా, సమర్థ రామదాసుగా, లాహిరీ మహాశయగా, మాస్టర్ C.V.V. గా, శ్రీరామకృష్ణ పరమహంసగా, అరవిందోగా, సాయితత్వముగా,

-- అంతేగాక రెడ్‌క్రాస్, లయన్స్, రోటరి, దివ్యజ్ఞాన సమాజము మరియు అనేక విభిన్న సమాజాలు ఏవైతే పరోక్షంగా వేదశాసనములు అయిన - "ఆనోభద్రా క్రతవో యంతు విశ్వతః" (ఉచ్ఛ ఆలోచనలు అన్ని దిశల నుంచి నా వైపు వచ్చుగాక), "వసుధైక కుటుంబకం" (ఈ విశ్వమంతా ఒకే కుటుంబం) అనే వాటిని పాటించే అన్ని సమాజాలను ఉపయోగించుకుంటూ,

-- ఖనిజ, వృక్ష, జంతు, మానవ లేక అతి మానస స్థాయిలో ఉండే ప్రతి అవరోధాన్ని కూకటి వ్రేళ్ళతో సహా పెకలించి వేయడానికి అత్యద్భుతమైన అంతిమ మహా యుద్ధాన్ని, అతి సనాతన, నిత్య నూతన ఋషులు, అతి నిపుణతతో అద్భుతంగా మలచిన రెండు పరమోచ్ఛ శస్త్రములను - గాయత్రీ మంత్రము మరియు యజ్ఞవిద్యను ప్రయోగిస్తూ, అందరి గురువుల చేతనత్వ ప్రతీకగా "గురుసత్తా"గా అభివ్యక్తి చెందినది.

☆ గాయత్రీ మంత్రము, యజ్ఞవిద్యను ఉపయోగించుకుంటూ 5 సమూహాలుగా భువిపై స్వర్గాన్ని అవతరింపజేయటానికి అతి తీవ్ర ప్రయత్నము జరుగుతున్నది.

① గాయత్రీ పరివార్

ఈ సమూహము గాయత్రీ మంత్రమును వైజ్ఞానిక పంథాలో ఉపయోగించుకుంటూ, సూర్య కిరణముల లోని పావక, పవమాన, శుచి అనే త్రివిధ శక్తిధారలను ప్రపంచంలోని ప్రతి ప్రాణికోటికి అందజేయాలని ప్రయత్నిస్తోంది.

② యుగ నిర్మాణ యోజన

ప్రపంచంలో ఉన్న అన్ని సామాజిక, ఆర్థిక, రాజనీతిక, ధార్మిక సేవా సంస్థలు అన్నిటిని ఉపయోగించుకుంటూ, ఈ సంస్థల యొక్క చేతనత్వముల మూడు తలములను సౌరశక్తి ప్రేరణతో స్పందింప చేసే సమూహము.

③ శాంతికుంజ్

ప్రాచీన, ఈనాటి, భవిష్యత్తులో రాబోయే ఋషి చేతనత్వాల యొక్క నర్సరీగా రూపొందించి, అవసరమైన చోట ఈ అంకురాలను తీసుకువెళ్ళి మహావృక్షాలుగా పెంపొందించగలిగే వాతావరణాన్ని తయారుచేసి ఉంచుట ఈ సమూహం యొక్క ఉద్దేశ్యం.

④ బ్రహ్మవర్చస్ శోధ్ సంస్థాన్

ఈ సంస్థ ఉచ్ఛస్థాయి ప్రశిక్షణ పొందిన శరీర శాస్త్రవేత్తలను, శస్త్రచికిత్స నిపుణులను, మనోశాస్త్రజ్ఞవేత్తలను కలిపి, అత్యంత ఆధునిక పరికరములన్నీ ఉపయోగిస్తూ గాయత్రీ మంత్రము యొక్క "ప్రజ్ఞ"ను పెంపొందించే లక్షణములను,యజ్ఞవిద్య యొక్క విధేయాత్మక సత్వర ఫలితాలను ఇవ్వగలిగే ప్రభావములను పరిశోధన చేయుచున్నది.

⑤ గాయత్రీ తీర్థ్

యోగవిద్య యొక్క అతి తీవ్రమైన పరాకాష్ఠ నందున్న భారతదేశ కుండలిని జాగరణతో పాటు విశ్వకుండలిని జాగరణ ఒకే వ్యక్తి ద్వారా చేయబడి భూమినే స్వర్గంగా మార్చి వేయడానికి చేయబడిన దధీచి చేతనత్వము యొక్క నభూతో నభవిష్యతి స్థాయి ప్రయోగము.

❀ ఈ 5 కార్యక్రమాల వెనకాతల ఉండి, వారి ప్రయత్నాలకు దిశా నిర్ధారణ చేస్తూ నిల్చున్న ఋషియుగ్మము, యుగద్రష్ట, తపోనిష్ట, మహా క్రాంతిదర్శి, వేదమూర్తి, పండిత శ్రీరామశర్మ ఆచార్య, మాతా భగవతీదేవి శర్మలు. వీరు 2000 A.D. నాటికి సత్యయుగావతరణ జరిపించి తీరుతామని, భువిపై స్వర్గమును దింపుతామని, సమాజము దివ్య మానవులతో నిండిపోయేటట్లు చేస్తామని ప్రతిజ్ఞాబద్ధులై ఉన్నారు.

నేటి విశ్వవ్యాప్తమైనటువంటి భ్రష్టతను తీసివేయటానికి
హృదయ పూర్వకముగా దీక్షతో సంకల్పమును తీసుకొని,
పృథ్విపై దేవత్వమును అవతరింప చేయుటకు
తనవంతు సహాయ సహకారములను అందించటానికి
ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే !

పైన ఇవ్వబడిన పంచవిధ సక్రియ కార్యక్రమాల గురించి ఇంకా ఎక్కువ తెలుసుకొనదలచిన వారు ప్రధాన కేంద్రమైన గాయత్రీ తీర్థ్ - 249411 (యు.పి)కు వ్రాసి తెలుసుకొనవచ్చును.

❀ గాయత్రీ మంత్రమును యుగసంధి పురశ్చరణగా 1980 నుంచి 2000 వరకూ నిత్యమూ 240 కోట్ల జపము అయ్యేటట్లు చేస్తూ నేటి అవాంఛనీయ పరిస్థితుల మీద బ్రహ్మాస్త్ర ప్రయోగము జరుపబడుచున్నది.

-- ఈ బ్రహ్మాస్త్ర ప్రయోగములోని అంగంగానే దేశ విదేశాలలో ఇప్పటికి 26 అశ్వమేధ యజ్ఞములు జరిగినవి.

-- అంతేగాక ఈ దివ్యాస్త్ర ప్రయోగము యొక్క ప్రథమ పూర్ణాహుతిగా పూజ్య గురుదేవుల జన్మ స్థలమైన ఆగ్రా వద్ద ఉన్న ఆవల్‌ఖేడా గ్రామములో 27వ అశ్వమేధ యజ్ఞము 2, 3, 4, 5, 6, 7 నవంబరు 1995లో జరిగినది.

ఈ బ్రహ్మాస్త్ర ప్రయోగము యొక్క ఫలితాలను, వివరాలను తెలుసుకొనదలచినవారికి,
గాయత్రీ మంత్రము, యజ్ఞవిద్య ద్వారా 2000 A.D. నాటికి ఖచ్చితంగా సత్య యుగావతరణ
ఎలాగ ప్రతిష్ఠింపబడుతుందో తెలుసుకొనదలచిన వారికి, పాలుపంచుకోదలచిన వారికి,
వారి శక్తి సామర్థ్యములతో సహకారములను అందించి, అతి అరుదైన ప్రయత్నములో
తమ జీవితాలను మానవజాతికి వరదానముగా మలచుకోదలచుకున్న వారికి
మా హృదయపూర్వక ఆహ్వానము.

గాయత్రీ పరివార్ యొక్క ముఖ్యోద్దేశ్యము పైన వివరించినట్లు ఇంటింటికి గాయత్రీ మంత్రము, యజ్ఞ విధానమును తీసుకెళ్ళుట. ఈ దిశలో విశేష కృషి చేసే కేంద్రాలనే గాయత్రీ శక్తిపీఠములని అంటున్నాము.

* గురుదేవుల ప్రణాళికలో రెండవ చరణము యుగ నిర్మాణ యోజన.

-- దీనికి సంకేతము అనేక చేతులు కలసి ఎత్తిపట్టిన ఎర్ర కాగడా. ఈ ఎర్ర కాగడా ఆత్మజ్ఞానానికి ప్రతీక అయితే, దానిని ఎత్తిపట్టిన చేతులు ఆత్మజ్ఞానము లేక ఆధ్యాత్మికతను సాధించదలిచే అనేక మంది గురువుల చుట్టు ఏర్పడిన ఆధ్యాత్మిక సంస్థలు అని గుర్తించాలి.

* అందువల్ల గాయత్రీ పరివార్ నుంచి గురుదేవులు ఆశించిన సహజమైన మార్పు, యుగ నిర్మాణ యోజన.

-- దీని యొక్క దిశానిర్దేశక సూత్రములే యుగ నిర్మాణ యోజనా సత్సంకల్పములు. (గాయత్రీ పరివార్ సత్సంకల్పములు అని అనలేదు)

అందువల్ల సింహనాదము చేయగలిగే యుగసైనికులు
ముందు సంస్థాగతమైన సంకుచిత మనోభావాలు వదిలివేయాలి.
యుగాన్ని మార్చటానికి చేసే ప్రయత్నాలు సంపూర్ణ మానవాళికి వర్తించేవి అవ్వాలి తప్ప,
ఒక సంస్థ నిర్దేశించే క్రియాకలాపాలు కాజాలవు.

✧ మరి యుగ సైనికులు దేనిని ఆధారము చేసుకొని తమ కార్యక్రమాలను నిర్ధారణ చేసుకోవాలి?

* ఆత్మ జ్ఞానాన్ని పొందుటకు అనేక సాధనా మార్గాలు ఉన్నా, వీటన్నిటిని గాయత్రీ ఛందస్సులోని 3 పాదములుగా వర్గీకరించవచ్చు. (గాయత్రీ మంత్రము అనే మాట వాడబడలేదు. దీనిని గమనించండి.)

అవి 1. శ్వాస, 2. సూర్య విజ్ఞానము, 3. అవ్యక్త స్థితిలో ఉండే సంకల్పములను (అతి స్పష్టముగా మలచబడిన ఆలోచనా విధానములను) వ్యక్తస్థితిలో తీసుకు రావటానికి చేసే ప్రయత్నాలు లేక యజ్ఞవిద్య లేక యాతుధానవిద్య.

ఇవి ఆత్మ విజ్ఞానము యొక్క 3 లక్ష్యాలు.

దీనినే బలిచక్రవర్తిపై మోపిన (ఆత్మాహుతి చేసుకో గలగటంలో చక్రవర్తి పదవి పొందినవాడు) వామనుడి యొక్క 3 పాదాలు లేక "అస్యవామస్య సూక్తము" (సుపర్ణ సూక్తము) అని తెలిపారు.

* అందువల్ల గాయత్రీ మంత్రము, యజ్ఞ విధానము యొక్క కర్మకాండలలో మాత్రమే ఇరుక్కుపోకుండా, కాల చక్రమును, సంపూర్ణ మానవజాతి ఆలోచనా విధానాన్ని మార్చగలుగుటకు, నేడు ఉన్న ఆలోచనా విధానపు దిశను విపరీత దిశలో మార్చటానికి అన్ని ఆధ్యాత్మిక సంస్థలను కలిపి ముందుకు సాగుటకు గాయత్రీ ఛందస్సును ఉపయోగించుకోమని మా ఆహ్వానము.

మీ
శ్రీరామకృష్ణ
యుగ నిర్మాణ యోజన

P.S. : యుగ నిర్మాణ యోజన పరిణతి చెంది శాంతికుంజ్ అవుతుంది. అది కట్టడాలు కాకుండా ప్రతి మానవుని హృదయం శాంతికుంజమై ప్రపంచమంతా ఒక అత్యద్భుత శాంతికుంజముగా మారుతుంది. అంచేత ప్రతీ ఆధ్యాత్మిక సంస్థ ఒక నర్సరీగా మారి, అక్కడ ఉన్న సాధకులు శాంతికుంజ్ మహావృక్షములు (ఋషుల ప్రణాళికలు) గా ఎదిగి సత్యయుగ స్థాపనకు సింహనాదము చేస్తారని ఆశిస్తున్నాను.



50, సుకృతవిల్లా
వేణుగోపాల్‌నగర్
గుంటూరు-4
7-50 ఎ.ఎమ్., 24-2-96

ప్రియమైన పరిజనులు, ఆత్మీయులు, యుగసైనికులు,
ప్రపంచంలో శాంతిని కోరేవారు, ఆధ్యాత్మిక అనురక్తి కలిగినవారు,
గురువుల మీద అభిమానం చూపించేవారు, సాధనలో అభిరుచి గలవారికి,

మీ అందరికి నా హృదయపూర్వక నమస్కారములు.

అనేకసార్లు ఈ రానున్న కాలము అత్యద్భుతమైనది అని తెలియజేస్తూ వచ్చాను.

✳ గురువుల లక్ష్యము ఖండ ఖండాలుగా ఉన్న దానిని పూర్తిగా కలిపి అఖండముగా చేయుట. (అఖండ మండలాకారం, వ్యాప్తంయేన చరాచరం).

-- కాని ప్రస్తుత పరిస్థితులను చూస్తే ఈ లక్ష్యము వైపు మనము ఎంతవరకు పయనించగలుగుతున్నాము అనే అనుమానము వస్తుంది.

✳ ఏ సంస్థను చూసినా పెట్టిన నెల రోజుల లోపల అనేక చీలికలు ఏర్పడుట మనము గమనిస్తూనే ఉన్నాము.

-- ప్రతీ వాడు చీలిపోయిన తరవాత నాదే నిజమైన సంస్థ, దాని చిహ్నాము, దాని లక్ష్యాలు నావే అని న్యాయ పరంగా సాధించాలని కోర్టుల చుట్టూ తిరుగుతారు.

✳ ఆధ్యాత్మిక సంస్థలలో కూడ ఈ దోషము కొండంత ప్రమాణాలకు పెరుగుతోంది.

-- అందువల్లనే పూజ్య గురుదేవులు సంస్థలకు, సాంప్ర దాయాలకు, వ్యక్తులకు ప్రాముఖ్యత ఇవ్వకుండా 18 సత్సంకల్పాలను ఏర్పరచి,

-- ఆ లక్ష్యాలను సాధించటానికి మీరు ఏ జాతి, సాంప్ర దాయ, లింగమునకు సంబంధించినా, కలసి మెలసి ముందుకు రండి అని తెలపటానికి అనేక చేతులతో జ్ఞానజ్యోతిని ఎత్తి నిలపండి అని ఆజ్ఞాపిస్తూ,

-- యుగాన్ని మార్చటానికి సూత్రధారులు కావలసిన వారు ఒకే సంస్థ ఏర్పరచిన మార్గదర్శక సూత్రాలు పాటించలేరని,

-- వారు ఉన్న వ్యక్తిగత, స్థాన, చుట్టూతా వున్న వ్యక్తుల మానసిక ధోరణులను బట్టి కార్యక్రమాలని నిర్ణయిం చుకోవాలని చెప్పారు.

☆ ఆయన ఆత్మకథలో తన వ్యక్తిగత శరీరాన్ని సమిష్టిగత పంచ వీరభద్రులుగా మారుస్తూ,

-- గాయత్రీ ఉపాసకులకు,

-- పసివారికి, బుద్ధి ఇంకా వికసించని వారికి,

-- తల్లిదండ్రుల బాధ్యతలు (అనగా గురువు బాధ్యతలు) తను నిర్వర్తించలేక ఇతరుల మార్గదర్శనం కోరేవారికి,

-- భౌతిక సుఖలిప్సలు గురువు పేరుతో తీర్చుకునేవారికి,

-- గురువు ఆదర్శాలకు తామే వెన్నుపోటు పొడుస్తూ బాధ్యతారహితముగా ప్రవర్తించేవారికి,

-- శరీరాలు, వయస్సులు ఎంత పెద్దవైనా, భౌతిక విజ్ఞాన డిగ్రీలు ఎంత పెద్దవి పేరు వెనకాతల ఉన్నా, పుస్తక జ్ఞానమే తప్ప లక్ష్యసాధన తెలియకుండా, పుస్తకాలను చూస్తూ వంట వండేవారి వలె ఉన్న వారందరికి

-- వారి బాలబుద్ధికి తగిన చాక్‌లెట్లు పంచటానికి ఒక వీరభద్రుడ్ని వేరుగా ఉంచుతాను అని ఆయన చెప్పిన మాటలలో ఉన్న వ్యధను ఎంత వరకు అర్థము చేసు కుంటున్నాము!!!

మామూలు విద్యావ్యవస్థలోని స్థానికమైన వ్యక్తుల విద్యావసరాలు తీర్చటానికి అనేకమంది భావనాశీల వ్యక్తులు ఒక విద్యాసంస్థను తమ మేనేజిమెంట్‌లో నిర్మించుకుని ఇచ్చే డిగ్రీలన్నీ ఒకే విశ్వవిద్యాలయానికి చెందుతాయి. కాని ఈ విశ్వవిద్యాలయాలన్నీ ఒకే స్థాయి డిగ్రీలనిచ్చినా వారి పాఠ్యక్రమ విధానాలు, Syllabus మారినా, మార్గదర్శక సూత్రాలు మాత్రము University Grants Commission (U.G.C.) ద్వారానే నిర్ణయింపబడతాయి.

- స్థానికమైన అవసరాన్ని బట్టి కావలసిన Subjects ని, చెప్పవలసిన విధానాన్ని ఏ స్థాయిలో ఎవరికి బోధించాలి అనేది పూర్తిగా స్థానిక విశ్వవిద్యాలయాల స్వయం నిర్ణయాధికారమే.

-- దీనినే గురుదేవులు "సాంప్రదాయాల కంటే వివేకానికే ప్రాముఖ్యతనివ్వండి" అని చెప్పారు.

- అందువల్ల యుగ నిర్మాణానికి ప్రాతిపదిక వేసే వ్యక్తులు తమ కార్యక్రమాలు నిర్ణయించుకోవటానికి సంస్థలవైపు దృష్టి సారించకుండా,

-- వీటన్నిటికి కేంద్రమైనటువంటి, ఆధ్యాత్మిక ధృవ కేంద్రమైనటువంటి పరమ గురువులు, ఋషుల యొక్క సూక్ష్మ ఉత్తేజక తరంగాలను పట్టుకొనుటకు సాహసం చూపండి.

- ఏ సంస్థకు చెందినవారైనా, ఈ తరంగాల తాకిడి మీకు తెలిస్తే నిశ్చింతగా కూర్చుని ఉండలేరు.

- మీరు ఉన్న ప్రదేశము, మీ యొక్క అభిరుచిని బట్టి పూజ్య గురుదేవులు చెప్పిన 4 కార్యక్రమాలను లేక ఏదో ఒకటి తప్పక ఆచరించాలి. అవి,

1. సేవ, 2. స్వాధ్యాయము, 3. సత్సంగము, 4. సాధన.

ఈ చతుర్విధ లక్ష్యాలను సాధించటానికి మీ సాహసము, పూజ్య గురువుల నుండి పొందే ఉత్తేజము బట్టి ఎంత పెద్ద కార్యక్రమాన్ని అయినా పెట్టుకోండి.

కానీ కార్యక్రమాలు పెట్టుకొనే ముందు ఆధ్యాత్మికతను వైజ్ఞానికంగా అందజేయటానికి అవసరమయిన 3 వైజ్ఞానిక ఆధారాలను మర్చిపోకండి. అవి,

శ్వాస,
సూర్య విజ్ఞానము
యజ్ఞమయ జీవనము.

ఈ మూడు విషయములే గాయత్రీ యొక్క 3 పాదములు లేక గాయత్రీ ఛందస్సు అంటారు.

- అందువల్ల వ్యక్తిగతమైన, సంస్థాగతమైన బంధాలను ఛేదించుకుని మీ, మీ ప్రాంతాలలో ఎంత పెద్ద కార్యక్రమాలు పెట్టగలిగితే అంత మంచిది.

- మన గమ్యము విశాలత్వము, అఖండత్వము.

-- కానీ దానికి తగిన జన సమీకరణ, సామర్థ్యము, పరస్పర అవగాహన, ఒకరిమీద ఒకరికి ప్రేమ, నమ్మకము లేకపోతే అటువంటి వారిని చాలా దూరముగా ఉంచటమేగాక మీ మనస్సులలోనుంచి చెరిపేసుకోండి.

- విధ్వంసకరమైన శక్తులు మనలోనే, అనగా ప్రతి వ్యక్తిలోను ఉంటాయి అని గుర్తించండి.

వాటికి నీరు పోయక లక్ష్యాన్ని మాత్రమే గుర్తుంచుకొని వ్యక్తిగత, కుటుంబపరమైన, సంస్థాగతమైన బంధనాలను ఛేదించుకుని, యుగనిర్మాణ దిశలో మీరందరూ "ఇంతింతై వటుడింతై" విశాల అంతరిక్షాన్ని ఆవరించుకుంటారని ఆశిస్తూ,

కార్యక్రమ నిర్ధారణ నా నుంచి ఆశించకుండా ఉంటే,
నేను మీకు అందజేయగలిగే సహకారము మీరు ఏ రూపంలో కావాలంటే
ఆ రూపంలో అందజేయగలను అని ప్రతిజ్ఞ చేస్తూ,
ఏ సంస్థ కార్యక్రమానికైనా నా పూర్తి సహకారాన్ని అందిస్తానని మళ్ళీ మీకు గుర్తు చేస్తూ,

మీ
శ్రీరామకృష్ణ



50, సుకృతవిల్లా
గుంటూరు-4
9.20 ఎ.ఎమ్., 17-3-96

ఆత్మీయులకు,

2,400 కుండీయ గాయత్రీ మహాయజ్ఞం మీ అందరి అత్యధిక శ్రమతో, గురుసత్తాకు సమర్పణ భావం వల్ల అద్భుతంగా జరిగింది.

కార్యకర్తల మధ్య, ముఖ్యంగా ఇతర గ్రామాల నుంచి వచ్చిన వారిని పరిచయం చేసుకొని, వారి మధ్య పరస్పర అవగాహన పెరుగుటకు తగినంత కృషి చేయలేక పోయాము. అంచేత మీరందరు ఒకరికి ఒకరు విశేషాలు తెలుపుతూ, ఏవిధమైన కార్యక్రమాలకు మీరు ప్రయత్ని స్తున్నారో, దానికి మీకు ఇతర ప్రదేశాలలో ఉన్న కార్యకర్తల నుంచి ఏవిధమైన సహాయ, సహకారాలు కావాలో స్పష్టంగా అడుగుతూ ఉత్తరాలు వ్రాయండి. మీరు వారిని రమ్మంటే, ఏ విధమైన ఏర్పాట్లుతో రాగలరో అడుగుతూ వ్రాయండి.

- యుగ సైనికులకు సుఖాలు కాదు, పని ముఖ్యం అని సర్వదా గుర్తుంచుకోండి.
- ఈ ఉగాది చాలా ప్రాముఖ్యత వహిస్తుంది. అందువల్ల మీ కుటుంబ, వ్యక్తిగత పరిస్థితులు ఎలా ఉన్నా, ఈ ఎండాకాలములో మీ సత్తా చూపించే స్థానిక కార్యక్రమాలు తప్పక చేయండి.
- మనం చేసే కార్యక్రమాలు ప్రపంచ భవిష్యత్తు కొరకు.

-- మనకి పత్రికలు, ప్రచారాలు ఎట్టి పరిస్థితులలోను వద్దు. వారంతట వారు వచ్చి వివరాలు అడిగితే మీ కార్యక్రమ వివరాలు పూర్తిగా చెప్పండి.

-- ఎవరి గురించి చెడుగాని, మిమ్మలను మీరు సమర్థిం చటం కాని చేయవద్దు. రెండు కథలు మీ హృద యాలలో ముద్రించుకోండి.

1. బుద్ధుడు దగ్గరకు ఒకరోజు సాయంత్రం ఒక వ్యక్తి వచ్చి సుమారు రెండు గంటలు అతన్ని నిందించాడు. అంతవరకు బుద్ధుడు ఏమీ మాట్లాడలేదు. తర్వాత అతన్ని

"మీరు ఎవరికైనా ఏదైనా వస్తువు ఇస్తే, అది స్వీకరించకపోతే ఏమవుతుంది" అని అడిగాడు.

"నా దగ్గరే ఉండిపోతుంది" అన్నాడు ఆ వ్యక్తి.

- మనం కూడా ఎవరి దూషణకాని, మెప్పుగాని పట్టిం చుకోము. యుగ నిర్మాణ కార్యక్రమాలు ఇంకా, ఇంకా ఉధృతం చేయండి.

2. ఒక భక్తుడిని చాలా మంది రాళ్ళతో కొడుతు న్నారు. ప్రతి దెబ్బకు అతను నారాయణ, నారాయణ అంటు న్నాడు. వైకుంఠం నుంచి శ్రీమహావిష్ణువు అతన్ని రక్షించాలని బయలుదేరాడు. కాని మధ్యలో నుంచి తిరిగి వైకుంఠం వచ్చేశాడు. లక్ష్మీదేవి,

"ఏమి స్వామి మధ్యలోనే వచ్చారు?" అని అడిగితే,

స్వామి ఇలా అన్నారు - "అంత వరకు నా రక్షణ అడిగిన భక్తుడు, తనే క్రింద పడిన రాళ్ళు తీసుకొని తనని బాధిస్తున్న వారి మీద విసరటం మొదలెట్టాడు. ఇక అతనికి నా అవసరం లేదు. అందుకని మధ్యలోనే తిరిగి వచ్చాను".

- అందువల్ల మీరు ఎవరి మీద రాళ్ళు విసరవలసిన అవసరం లేదు. ఒక విధంగా అది మహాకాలుడు మనకు ఇచ్చిన పరీక్ష,
- సర్వత్ర ప్రేమను పంచుతూ, కార్యక్రమాలు ఉధృతం చేయండి. కార్యక్రమాల లక్ష్యం - 1. శ్వాస, 2. సూర్య విజ్ఞానం, 3. యజ్ఞం ఇంటింటికీ తీసుకువెళ్ళటం.

నా సలహాకాని, ఉపస్థితికాని, మీ కార్యక్రమాలలో అవసరం అనుకుంటే ముందే వ్రాసి తారీఖులు నిర్ణయించుకోండి. వీలైతే నన్ను వ్యక్తిగతంగా కలసి నిర్ణయించండి.

సాధనా శిబిరాలు. చాలా పెద్ద కార్యక్రమాలకు మాత్రమే నన్ను పిలవండి. (శతకుండి యజ్ఞం లేక ఇంకా పెద్దవి లేక కనీసం 200 మంది సాధకులతో 9 రోజుల సాధనా శిబిరం లేక సహస్ర దీప యజ్ఞాలకు మాత్రమే నన్ను పిలవండి).

ఒక్క రోజు కూడా వృధా కాకుండా మీ క్షేత్రాలలో కార్యక్రమాలు నిర్వహించండి.

మీ
శ్రీరామకృష్ణ

---



విజయవాడ
1.20 పి.ఎమ్., 25.4.96

ఆత్మీయ పరిజనులారా!

* అనేకసార్లు మీకు రకరకాలుగా చెప్పినా, జరిగిన విషయాలను గురించి (Past) తప్ప, ఎందుకు, ఏ పనిని చేశాము, అక్కడి నుండి తరవాత చేతిలోకి తీసుకోవలసిన కార్యక్రమాలేమిటో హృదయం విప్పి చర్చించుకునే అలవాటు ఈనాటికీ కలగలేదు.
-- దీనికి కారణము లక్ష్యము మీద సరియైన అవగాహన లేకపోవటమే.

* భువిపై స్వర్గావతరణ లక్ష్యమే అయినా, అది దిగటానికి సాధ్యమైన ఒకే ఒక స్థలము గురించి మనం యోచన చేయటం లేదు.
-- అదే మహాత్ములందరూ చెప్పే దివ్యమైన స్థలము - మన హృదయాలే.
-- హృదయాలలో దిగిన స్వర్గమే బాహ్యముగా అభివ్యక్తీకరించబడుతుంది.

* హృదయాలలో దిగిన ఆ స్వర్గము, అటువంటి హృదయాల పొందునే కోరుతుంది.
-- మెహర్‌బాబా దానిని సహవాస కార్యక్రమం అన్నా,
-- మాస్టర్ ఇ.కె.గారు సహజీవన కార్యక్రమాలని అన్నా,
-- ఆచార్య శ్రీరామశర్మ గురుదేవులు గాయత్రీ పరివార్ అని అన్నా,
-- సాయి పరివార్ అన్నా,
-- ఇక్కడ చేరేవారి ఉద్దేశ్యము మొదట తమ హృదయాలలో స్వర్గము దింపుకొని, అటువంటి హృదయము కలవారందరూ కలియుట.

* ఈ లక్ష్యాన్ని త్వరగా సాధించుటకు సకల సమర్థ సద్గురువాణి ఒకే లక్ష్యాన్ని దింపదలచుకొన్నది అని అనుభూతి చెందినవారు తమ ఘోరమైన జడత్వాన్ని వీడి, సంస్థలను విడనాడి, ఒక ఆదర్శవంతమైన దేవ పరివారముగా ఏర్పడుటకు సన్నాహాలు సూక్ష్మజగత్తులో జరుగుచున్నాయి.
-- ఇచ్చట గురువుకంటే, గురువు ప్రబోధం ముఖ్యము.
-- ఇది మంచిది అని చెప్పుట కంటే, దీనిని ఆచరించి చూపుట ముఖ్యము. అందువలననే దేవపరివార స్థాపన జరుపబడుచున్నది.

వ్యక్తిగత సాధనకు 4 గంటలు, గురువుల ఉద్దేశ్య పూర్తి కోసం సమాజంలో 4 గంటలు వెచ్చించగల్గే వ్యక్తులు దేవపరివార్ సభ్యులగుటకు అర్హులు. అన్యులు నన్ను కలవటానికి ప్రయత్నం చేయకండి.
ఏ విధమైన రాయితీలు (Concessions) అడగకండి.

మీ
శ్రీరామకృష్ణ

# యుగసంధి ప్రబోధం - 2



* ఒక గ్రూప్‌గా ఏర్పడండి అని నేను మీకు పదే పదే సలహా ఇస్తున్నాను.

-- అయితే దురదృష్టమేమంటే,
నేడు ఈ గ్రూపులు కార్యసాధనకంటే విఘాతానికి ఉపయోగపడుతున్నాయని నాకు అర్థం అయింది.

-- అందుకని గుర్తుంచుకోండి,
ఆ గ్రూపులు ప్రేమలో నుండి పుట్టుకురావాలి. అహంకారం నుండి కాదు.

-- మీలో ఒక్కొక్కరూ అవసరమైనపుడు లక్ష్యం కొరకు ప్రాణాలర్పించగల 108 మంది సాధకులతో ఒక గ్రూప్‌ను తయారుచేయగలిగితే చాలా ఆనందిస్తాను.

-- ఈ పత్రిక చదువుచున్న ఓ మిత్రుడా !
నీవు ఒక మాసంలో దీనిని సాధించగలవా?



కొత్తపేట,
విజయవాడ
జూన్ 1996

ఆత్మీయులకు,

- మహాకాల చక్రగమనంలో కొన్ని నిర్ణయాలు గురుసత్తా ప్రేరణ అని స్పష్టముగా తెలిసి పోతాయి.

  వాడరేవు (చీరాల) వద్ద జరిగిన శిబిరము, దానిలో పాల్గొన్నవారు దీనికి ప్రత్యక్ష సాక్షులు.

అన్ని విజ్ఞాన విషయాలను ఒక విద్యాలయంలో చేరి నేర్చుకొన్నట్లే వైజ్ఞానిక ఆధ్యాత్మికతను కూడ నేర్చుకొన వచ్చునని నిరూపించుటకు సమర్థ గురుసత్తా గత వంద సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నప్పటికీ, అది ఇప్పటి వరకు రూపుదాల్చలేదు.

- ఈ గాయత్రీ జయంతి నాడు, 27-5-96న ఒక ఆధ్యాత్మిక విద్యాలయానికి అంకురార్పణ జరిగింది.

  దానికి కావలసిన అన్ని హంగులు ఏర్పరచటానికి దేవమాత గౌతమి సమాఖ్య బాధ్యత తీసుకుంది.

- వైజ్ఞానిక ఆధ్యాత్మిక విద్యాలయమునకు ఒక జెండా, ఒక చిహ్నము (Seal) నిర్ధారించబడింది.

- తెలుపులోంచి వచ్చే ఏడు రంగులు, అనాహత చక్ర ములో ప్రతిబింబించే జీవాత్మ మధ్యలో 6 అంగుళాల వృత్తంగా చిత్రీకరించబడినది.

-- ప్రతి రంగుకు 26 అంగుళాల పొడవు, 5 అంగుళాల వెడల్పు గల పట్టికగా సూచించబడి,

-- అనాహత చక్రము మాత్రము 6 అంగుళాల వెడల్పు గల మధ్యనున్న పట్టికగా రూపొందించబడినది.

- ఆధ్యాత్మిక విజ్ఞానానికి ఆధారమైన 7 అనే సంఖ్య,

-- ఉత్తర దక్షిణ మార్గాలను చూపించే 26 అంగుళాలు,

-- అన్ని రంగాలలో ఉపయోగించబడే పంచకోశములను సూచించే 5 అంగుళాలు,

-- ఈ కోశాలను ఉపయోగించుకునే 6వ ఇంద్రియమైన మనస్సుగా ఆకుపచ్చరంగు పట్టీ 6 అంగుళాలుగా నిర్ణయించబడింది.

-- 3 అవస్థలలో (జాగ్రత, స్వప్న, సుషుప్తి) ఉండే జీవాత్మకి ప్రతీకగా 3 అంగుళాల అర్థవ్యాసం గల తెల్లని వృత్తం మొత్తం ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని సూక్ష్మంగా వివరిస్తుంది.

- విద్యాలయము యొక్క చిహ్నము (Seal) సూర్య, చంద్ర, అగ్నివిద్యలను జ్యోతిష్య శాస్త్రము ద్వారా నేర్చు కొనవచ్చునని తెలుపుతుంది.

- ఇంతేగాక వేద ప్రచారము, దేవతా స్వరూపాల వైజ్ఞాని కత, ఈ రెండింటిని సమన్వయపరచే విధానము 3 వర్గాలు చేపట్టనున్నాయి. అవి,
  వేదమాత సమూహము, దేవమాత సమూహము, విశ్వమాత సమూహము

ప్రస్తుతము ఈ ఆధ్యాత్మిక విద్యాలయములో 100కు పైగా విద్యార్థులు జేరారు. వివరములకు పత్రిక ఎడిటర్‌ను సంప్రదించండి. ఈ Course తెలుగు, ఇంగ్లీషు రెండు భాషలలోను ప్రస్తుతము లభ్యమగును.

మీ
శ్రీరామకృష్ణ

P.S. : యజ్ఞవిధానము నూతన మార్పులతో ద్వాదశ రాశి మహాకాల చక్ర గాయత్రీ మహాయజ్ఞముగా మొట్టమొదటి సారిగా మహాకాలునికి ప్రతినిధి అయిన ఉమామహేశ్వరుని సన్నిధిలో పురుషోత్తమపట్నం, (చిలకలూరి పట్నం)లో 30-5-96 ఉదయం 8-30 నిIIలకు జరిగినది.



గుంటూరు
31-7-96

# ఋషి జీవిత విధాన ప్రణీతులకు మాత్రమే

ఆధునిక సమాజములో 'ఆధ్యాత్మికత' అనే పదము ఎంత అపహాస్యానికి గురి అవుతుందో అందరికీ తెల్సిందే.

❀ అంతేకాక ఆధ్యాత్మిక జీవితం జీవిస్తున్నామనే భ్రమలో అనేక మంది,

-- చిత్ర, విచిత్ర ఆహార నియమాలు పాటించటం,

-- యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార ధారణ స్థాయిలు అధిగమించకుండా ధ్యానం చేస్తున్నా మని చెప్పుకోవటం,

-- అంతా గురువులే చూసుకుంటారు అని నోటితో వాక్కును ఉచ్చరిస్తూ తమ కోరికల లిస్టును పెంచు కునే ప్రబుద్ధులు,

నాస్తికులకంటే హీనమైన బాధ్యతా రహిత, కర్తవ్య పాలన చెయ్యని నిత్యజీవితాన్ని, భారతీయ ఆధ్యాత్మి కత అనే పేరుతో జీవిస్తూ తమని తాము మోసగించు కుంటున్నారు.

❀ ఋషిమయ జీవితం అంటే భగవత్ ప్రదత్తమైన ప్రాకృతిక నియమాలను అర్థం చేసుకుని, తమ పంచ జ్ఞానేంద్రియాలను, కర్మేంద్రియాలను దానికి దత్తం చేసుకునే ప్రచండ సాధనా పౌరుషం.

-- ఈ స్థాయికి చేరుకున్నవారు దత్తావతారులేకాక, ప్రాకృతిక నియమాలకు అజ్ఞానులమైన మనకు జ్ఞాన జ్యోతిని ఇచ్చే గురువులు.

-- అందుకే దత్తావతారాన్ని 'నిత్యావతారం' అంటారు.

ఎందుకంటే, 'విష్ణు' అంశ 10 అవతారాలుగా దిగి వచ్చినా, దాన్ని గుర్తించడానికి, అర్థం చేసుకోవటానికి ఈ గురుపరంపర నిత్యమూ సర్వవ్యాపకమై, సర్వజ్ఞుడై, సర్వ సమర్థతతో పాత్రత గల్గిన సాధకునకు అనుక్షణం, ఎల్ల వేళలా యుగ, యుగాలుగా లభ్యమౌతూనే ఉంది.

❀ చంద్రునికి ఎలాగైతే షోడశకళలుంటాయో, గురువు కూడా షోడశకళా పరిపూర్ణుడే. అందుకే దత్తునికి 16 అవతారాలు ఉన్నాయని ప్రతీతి.

❀ ఈ 16 కళలలో 15 సాధకుడు తన స్వయం ప్రతిభతో తెలుసుకోవచ్చును. దీనిని పంచదశీ విద్య అంటారు.

దీనికి పంచ తత్వాలు, పంచ తన్మాత్రలు, పంచ ప్రాణాలు ఉపయోగపడతాయి.

దీనినే పంచకోశ సాధన, పంచతన్మాత్ర సాధన, పంచ ముఖీ సాధన అంటారు.

-- దీనిని సాధించిన వాడికే గురుముఖతః బ్రహ్మ, విష్ణు, మహేశ్వర స్వరూపమైన 16వ కళను గురించి తెలుసు కునే పాత్రత లభిస్తుంది.

❀ గురువులందరూ ఏ విధానాన్ని అవలంభించమని చెప్పినా, సాధకుని పంచతత్వాలను, పంచతన్మాత్ర లను, పంచ ప్రాణాలను ప్రకృతి నియమాలకు అను గుణ్యంగా మలుచుకొనుటకే.

కానీ సాధకుడు లక్ష్యాన్ని, ఉద్దేశ్యాన్ని మరచి సాధనా విధానాన్ని పట్టుకుని అజ్ఞానాంధకారంలో గబ్బిలంలా వ్రేలాడుతుంటాడు.

-- ఇటువంటి గబ్బిలాల సముదాయాలే గురువు యొక్క పేరుతో విభిన్న సాంప్రదాయాలు నేర్పరుస్తాయి.

❀ ఇటువంటి ప్రమాదం జరగకుండా ఉండటానికే ఋషి ప్రదత్తమైన ఈశ్వరీయ నియమాలను లేక వేదాలను "అపౌరుషేయాలు" అన్నారు.

సకల సమర్థ సద్గురువాణిని అర్థం చేసుకుని,

సర్వమత ఏకత్వాన్ని ప్రబోధించటం కాకుండా,

సంపూర్ణ మానవజాతి అవలంభించగలిగే ఏక రీతిగా ఉండే ప్రాకృతిక నియమాలను లేక ఈశ్వరీయ ఆజ్ఞలను లేక వేద విజ్ఞానాన్ని తెలుసుకునే అవగాహన పెంచే 'ధీ శక్తి'ని పెంపొందించే ఆధ్యాత్మిక విశ్వ విద్యాలయంలో చేరుటకు జాతి, మత, కుల, లింగ, వయో బేధము లేకుండా అందరూ ఆహ్వానితులే!

ఈ దిశలో ఎదగటానికి అనేక శాఖోపశాఖలుగా వేద విజ్ఞానాన్ని, నేటి ఆధునిక విజ్ఞానాన్ని సమన్వయ పరుస్తూ, విస్తరింప చేయవలసి ఉన్నది.

దీనికి అన్ని విధాలా సంపూర్ణ సమర్పణ చేస్తున్న వ్యక్తులతో ఏర్పడిన దేవమాత గౌతమీ ట్రస్ట్కి, దీనికి అంతర్గతంగా ఏర్పడిన వేదమాత, దేవమాత, విశ్వమాత సభ్యులకు గురుసత్తా అనుగ్రహం సర్వవేళలా కల్గాలని ఆకాంక్షిస్తూ,

మీ

శ్రీరామకృష్ణ



50, సుకృతా విల్లా

వేణుగోపాల నగర్

9.24 పి.ఎమ్., 3.9.96

Desciples on Probation,

(అర్హత నిర్ణయింపబడే కాలంలో ఉన్న అనుచరులారా,)

గురుసత్తా అనుగ్రహ ఆశీస్సులు!

కొన్ని వేల సంవత్సరాలుగా సర్వవ్యాపకమైన, సర్వజ్ఞత్వము కలిగిన సకల సమర్థ గురుసత్తా, తన లక్ష్యము కొరకు ఇతర గ్రహాల నుంచి కూడ కార్యకర్తలను తెచ్చుకొని, మానవజాతి పరిణామక్రమంలో తేదలచుకున్న విశేష లక్షణాలను ఒక క్రమబద్ధమైన నిర్ణీత ప్రణాళిక ద్వారా అందివ్వటానికి సన్నాహాలు త్వరిత గతిలో సాగుతున్నాయి.

❋ గురుసత్తా యొక్క అతి ముఖ్యమైన పనిముట్టు, ఆయుధము, క్రియన్వయము చేసే పద్ధతిని మానవ జాతి "కాలము" గా (Time) గా గుర్తిస్తుంది.

-- సకాలములో తీసుకున్న నిర్ణయాలే ఫలవంతమవుతాయి.

-- కాలము యొక్క మహిమ ఒక ఛందస్సుగా వేదములలో ఋషుల ద్వారా గానము చేయబడినది.

❋ ఈ కాలము యొక్క సంస్కారాలను అంకురింపచేసి, ఒక మహావృక్షముగా తీర్చిదిద్దే బాధ్యత దేవతలది.

-- కాలము, దేవతల యొక్క సమ్మిళిత ప్రభావము పృథ్వి మీదకు ద్వాదశ రాశులలో తిరిగే గ్రహాల ద్వారా అందివ్వబడుతుంది.

-- ఈ గ్రహాలు 27 నక్షత్రాల యొక్క 108 పాదాలుగా కాలచక్ర భ్రమణంలో జీవరాశుల ఉపయోగార్థము అందివ్వబడతాయి.

❋ మానవజాతిలో తన బాల్య, కిశోరావస్థలను దాటి, బాధ్యతలను తెలుసుకుని,

భౌతిక కోరికలే చరమలక్ష్యము కాకుండా,

ఋషి ప్రణీతమైన జీవిత విధానాన్ని సర్వకాల సర్వావస్థల యందు ఆచరించటానికి త్రికరణ శుద్ధిగా ప్రయత్నించే వారందరూ, వారికి తెలిసినా తెలియక పోయినా "Desciples on Probation యే".

* "కరిష్యే వచనం తవ
-- "నీ యొక్క ఆర్తి, వ్యధ, కోట్ల సంవత్సరాలకు ఒకసారి మాత్రమే వచ్చే ఈ మూడు సంవత్సరాల కాలము (1997-2000 A.D.) విలువ అర్థమయింది.
-- "ఇక నా విశుద్ధమైన భౌతిక, వ్యక్తిగత కోర్కెలకు ఉద్వాసన చెప్పి,
-- "నీవు నన్ను ఎటువంటి పరిస్థితులలో పెట్టినా, స్థూల మానసిక వేదనలు ఎంత తీవ్రముగా ఉన్నప్పటికీ,
-- "మొత్తము ప్రపంచము ఎదురుతిరిగినా, నీ లక్ష్య సాధన మాత్రమే నేను జీవించి ఉండటానికి ఏకైక కారణము"

అనే ఆర్తి "గురు పుత్రులు"గా దీక్ష తీసుకునే అర్హతను మీకు ఇస్తుంది.

* 'Probation' మీద ఉండటం తేలికే.
-- కానీ గురువు యొక్క దీక్షితుడైన పుత్రునిగా, పుత్రికగా PERMANENT (శాశ్వతం) అవటం ఎంత కత్తిమీద సాము వంటిదో భక్తుల జీవిత చరిత్ర మరియు వారి ఆచరణాలు తెలుపుతాయి.

* 84 లక్షల యోనులలో పరిభ్రమించి, మానవ జన్మలు అనేకసార్లు తీసుకుని, కొన్ని జన్మలలో గురువులతో సంపర్కము ఏర్పరచుకొని, మరి కొన్ని విశిష్ట జన్మలలో సమర్థ సద్గురువుల సామీప్యత పొందిన అతి అదృష్టవంతులము మన మందరము.

శ్రీ జరిగిపోయిన కాలము ఒక ఎత్తు, రానున్న మూడు సంవత్సరాలు ఒక ఎత్తు.
-- ఎంత మంది అతి స్వల్పమైన కేవలము అహంకార జన్యమైన ఆలోచనా సరళికి లోబడి మార్గచ్యుతులు అవుతారో చెప్పలేము.

తస్మాత్ జాగ్రత .... జాగ్రత ...... జాగ్రత!

శ్రీ ఊకదంపుడుగా గాలి వాటంగా చేసే పనికూడా ఈ కాలంలో నిరర్థకమే.
-- అత్యంత జాగరూకతతో ఉండకపోతే మనము మార్గము నుంచి తప్పటమే కాక కొన్ని వందలమంది దారి తప్పటానికి మనము కారణము కావచ్చు.
-- ఈ Crucial Period లో మీ ద్వారా అటువంటి సంఘటన రాకూడదని నేను మనస్ఫూర్తిగా గురు సత్తాను ప్రార్థిస్తున్నాను.

పైన చెప్పిన భావాలు, ఇదివరకు వ్రాసిన ఉత్తరాలను జాగ్రత్తగా చదివి, ప్రాణాలను సయితము గురుసత్తా పాదాలకు అర్పించగలిగే సాహసము చూపించే 5,000 మందిని రాబోయే సంక్రాంతి లోపల సాధించాల్సిన బాధ్యత మన మీద ఉంది.

సంఖ్యను, దానిని సాధించవలసిన కాల పరిమితిని నిరంతరము మనస్సులో పెట్టుకొని,
కార్యరంగంలో అన్ని రకాల మానసిక వికారాలకు స్వస్తి చెప్తూ,
గురుసత్తా అనుగ్రహాన్ని, ప్రేరణను పొందండి.

మీ
శ్రీరామకృష్ణ

P.S. : 5000 మంది - సంక్రాంతి అనే నినాదాన్ని మర్చిపోవద్దు.





50, సుకృతావిల్లా
వేణుగోపాల్ నగర్
గుంటూరు - 4
9.05 పి.ఎమ్., 7-9-96

ఆత్మీయులైన సద్గురు మానస పుత్రులకు,

మహాకాలుని నిశబ్ద శంఖారావము వినగలిగే
సూక్ష్మ ఆధ్యాత్మిక గురు అనుగ్రహ పాత్రులైన
మీకు నా శుభాకాంక్షలు.

❁ సకల సమర్థ సద్గురువులు అందరూ కలసి పృథ్వీ గ్రహము యొక్క 7 తలాలను అమృతత్వముతో నింపబోతూన్న ఈ అద్భుత శుభసమయములో మీరు జాగరూకులై మీవంతు కృషిని సలుపుటకు సమాయత్తమవుతున్నారు. సంతోషమే!

-- కానీ తీవ్రమైన లోక మానస వత్తిడి వల్ల (Public Opinion) జన్మ జన్మాంతముల నుండి లభించి, నిత్య సత్యమైన, అద్వితీయమైన, ఏకాకి అయిన, సర్వాంతర్యామి - సర్వజ్ఞుడు - సర్వ సమర్థుడు అయిన "గురుసత్తా" ప్రచండ కోరికను కూడా పూర్తిగా అలక్ష్యము చేయుచున్నారు.

❁ గురు సాంప్రదాయాలు ఎన్ని ఉన్నా ఈ (క్లిష్ట) Crisis కాలములో మీ వ్యక్తిగత, పారివారిక జీవితములో ఏ విధమైన అవరోధాలు వచ్చినప్పటికి,
ఏ గురు సాంప్రదాయానికి చెందినప్పటికి,
నిరంతరము మీకు గుర్తుచేస్తోన్న, కేంద్రీభూతమైన లక్ష్యాలను మీరు వ్యక్తిగతంగా సాధించటానికి ఏ విధమైన వంకలు పెట్టుకోకుండా రోజుకు గంటల తరబడి కాలాన్ని దీని కొరకు వెచ్చించండి.

❁ మీ సౌకర్యము కోసము ఆ మూడు లక్ష్యాలను క్లుప్తముగా పునఃజ్ఞప్తికి తెస్తున్నాను.

① సూర్య విజ్ఞానము లేక వేద విజ్ఞానము

② శ్వాస విజ్ఞానము లేక లాహిరీ మహాశయుల ద్వారా ప్రతిపాదించిన యోగము.

③ అవ్యక్త స్థితిలో పరిపూర్ణముగా సిద్ధమైవున్న గురువుల విశ్వ ప్రణాళికను అర్థము చేసుకొని,
మీ యొక్క వ్యక్తిగత లేక సామూహిక ప్రయత్నాలతో దానిని కారణ, సూక్ష్మ, స్థూల స్థలాలలో అభివ్యక్తీకరించుట - దీనినే యజ్ఞము అంటారు.

❁ ఎన్నిసార్లు చెప్పినా మీరు మీ సాధనలో పై మూడు లక్ష్యాల గురించి నిర్మాణాత్మకమైన ప్రయత్నాలేవి చేయుటలేదు.

-- మీరు ఏ సాధనలు చేస్తున్నారో నాకనవసరము.

-- సూర్యకిరణ విజ్ఞానాన్ని ఎంత అవగాహన చేసుకున్నారు?

-- శ్వాస లేక ప్రాణము యొక్క విధాలను గుర్తించి శరీరములోని 72 వేల నాడులలో దానిని ఎలా ప్రవహింపచేసుకోవాలో తెలుసుకున్నారా?

-- యజ్ఞ ప్రక్రియ యొక్క నిత్యజీవితములో ఉపయోగపడే అంశాలను గుర్తించారా?

❁ ఈ ప్రశ్నలకు సంతోష జనకమైన జవాబు మీరు ఇవ్వలేకపోతే "గురుసత్తా" మానసపుత్రులుగా నేను మిమ్మల్ని సంబోధించటం, ఈ శతాబ్దంలోనే కాక ఈ యుగము యొక్క అద్భుతమైన హాస్యాస్పద ఉక్తి (Joke) మాత్రమే అవుతుంది.

❁ గురుసత్తా యొక్క మానసపుత్రులుగా రూపొందుతారో లేక ఇతరుల దోషాలను గుర్తించగలిగే అతి నికృష్టమైన

వ్యక్తిగత స్థాయికి దిగజారుతారో రాబోయే కాలమే నిర్ణయిస్తుంది.

ఈ ఆధ్యాత్మికత అంటేనే "ఏక్‌లా చలోరే" (ఒంటరిగా ముందుకు సాగిపో). కలసి నీతో వచ్చే వాళ్ళను కలుపుకో! రాని వాళ్ళను గురించి వ్యాఖ్యలు చేస్తూ మీరు అపహాస్యముల పాలు కావద్దు.

రాబోయే నవరాత్రులు "గురుసత్తా" యొక్క కుటుంబ సభ్యులందరికి కూడ పరీక్షా కాలమే.

కఠోర పరీక్షను ఎదుర్కొని దానిలో మీరందరు విజయము సాధిస్తారని ఆశిస్తూ, నిరంతరము వర్షిస్తున్న గురుసత్తా అనుగ్రహాన్ని అహంకారముతో, అల్పజ్ఞతతో, ఇతరులను ఉద్ధరించగలను అనే భావనతో Miss కాకండి.

మీకు ఎప్పుడు ఏ విధమైన సలహాకాని, సహాయముకాని కావలసి వచ్చినా,
నన్ను వ్యక్తిగతంగా ఎల్లప్పుడు కలవ వచ్చును.
భౌతిక జగత్తులోని సమస్యలైతే ఉత్తరము వ్రాస్తే చాలు.
గురుచరణాల వద్ద మీ అందరిని నిరంతరము చూడాలని ఆకాంక్షించే,

మీ
శ్రీరామకృష్ణ

P.S. : కాకివాయి వద్ద గురుసత్తా సంకల్పము తనదైన అద్భుత రీతిలో రూపుదాల్చుచున్నది. దాని కొరకు ప్రత్యక్షంగా, పరోక్షంగా శ్రమిస్తున్న వారికి, గురుసత్తా యొక్క విశేష అనుగ్రహ ఆశీస్సులు.
సంభవతః మీ అందరికీ కూడా పరీక్షా స్థలము అదే కావచ్చును.



నవంబరు 1996

సోదర గురుపుత్రులు మరియు గురుపుత్రికలకు,

అనేక శుభాకాంక్షలు.

- 1996 శరన్నవరాత్రులలోని దుర్గాష్టమి నాడు 'గురు సత్తా' (దత్తాత్రేయమూర్తి) మానవజాతి చరిత్రలో ఇది వరకు ఎన్నడూ జరగని ఒక వినూత్న, అద్భుత, విలక్షణ, సామూహిక దీక్షాపర్వమును నిర్వహించింది.
- దాని విశేషాలు తెలిపే ముందు మీరు ఒక విషయము గుర్తుంచుకోవాలి.

భౌతిక శరీరధారి ఎన్నటికి గురువుకాడు.

దానిని మనం గురువుల చరిత్ర నుండి మొట్టమొదట అర్థం చేసుకుని, మన జీవితంలో "మానవ శరీరధారి గురువు కాదు" అనే సత్యాన్ని ఆచరణ ద్వారా చూపించాలి.

ఉదాహరణకు, రసాయన శాస్త్రము నేర్చుకొనదలచినవారు ప్రపంచములోని అనేక దేశ, విదేశ విశ్వవిద్యాలయాలలో విభిన్న జాతి, మత, లింగ వయస్సుగల వారి వద్ద అధ్యయనము చేస్తారు. కాని వీరందరూ నేర్చుకునేది రసాయన శాస్త్రమే.

- నేర్పించేవాని స్వభావము, జాతీయత, భౌతిక స్థాయి విషయసేకరణకు ఏవిధముగానూ అడ్డుకాదు.

✺ అలాగే సృష్టి అనాది నుంచి ప్రకృతిలోని 24 శక్తులను (బిందువులు) చేతనత్వము యొక్క 16 తలాలు (కళలు) ఉపయోగించి ఏర్పడే నాదాన్ని, ఆధ్యాత్మిక జీవితంలో అడుగుపెట్టిన ప్రతి వ్యక్తి, తెలిసో, తెలియకో తన జీవితంలో "భగవద్గీత"గా ఆలపిస్తాడు.

-- దీనిని ప్రతి గురువు నన్ను చూచి నేర్చుకో (My life is my message) అని స్పష్టంగా తెలిపారు.

శ్రీ భౌతికజగత్తులో గురుప్రతీకగా ఉన్న వ్యక్తుల వేష, భాషలను, ఆహారపు అలవాట్లను, భౌతిక జీవితంలో సమాజం హర్షించే లేక హర్షించని విధానాలను కాపీ కొట్టవద్దు.

-- అద్భుతమైన ఆ జీవిత నాదాన్ని "విని" అది మీలో ప్రతిధ్వనించేటట్లు చేసుకోండి.

దేవమాత గౌతమి ట్రస్టు ద్వారా నిర్వహించబడుతున్న, భవిష్యత్తులో జరుపబోయే ఏ కార్యక్రమానికి అయిన పైన వివరించినదే మార్గదర్శక సూత్రము (Guiding Principle).

✺ సూక్ష్మతలాల నుంచి ప్రవహించే గురుసత్తా తరంగాలను భౌతిక జగత్తులోకి అందరికి స్పష్టముగా తెలియజేయటానికి కాకివాయిలోని సకల సమర్థ సద్గురు వాణి విశ్వవిద్యాలయము ఈ శరన్నవరాత్రులలో బీజారోపణ చేసిన కార్యక్రమాలు సంకేతంగా క్రింద తెలుపుతున్నాను.

① "సకల" కృపామృత రసాకర్షిణి స్థూప నిర్మాణము 24 కోట్ల గాయత్రీ మంత్రములను భూమిలో నిక్షిప్తం చేసి జరిగింది. తద్వారా శ్రీ అరవిందులు 24 నవంబరు 1926 నాడు భూమిలో నాటిన బీజాలను సక్రమమైన పద్ధతిలో వికసింపజేయుట.

-- దీనికి భౌతిక నిర్మాణము ఎలాంటి పరిస్థితులలో ఎలా జరిగినదో ఈ సంచికలోనే వేరొక చోట చూడవచ్చు.

② అగ్ని యొక్క పావక, పవమాన, శుచి అనే మూడు స్థితులను జ్వాలాకూల్ మహర్షి సిద్ధాంతీకరణ చేసిన Treatise on Cosmic Fire ఆధారంగా ఋషి దయానంద సరస్వతి, వేదమూర్తి అయిన నా గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య, శిరిడీ సాయి, వెంకయ్యస్వామి పరంపరను, భారతీయ ఋషి ప్రోక్తమైన యజ్ఞ విధానాన్ని వైజ్ఞానిక పంథాలో అందించుటకు ఒక "త్రికోణాకృతిగల ధుని" తాత్కాలికంగా ఏర్పాటు చేయబడింది.

③ 24 శక్తులు, షోడశ చేతనా తలాలను వైజ్ఞానికంగా అధ్యయనం చేయటానికి, షోడశదత్త అవతారములతో "శ్రీజగద్గురు పాదుకా పీఠము",

సృజనాత్మకతకు ప్రతీక అయిన మాతృసత్తా ప్రతినిధిగా 24 గాయత్రీ శక్తిధారలతో "సకల మాతృకా శక్తిపీఠము" స్థాపించబడినది.

④ నేటి మానవజాతి అశాంతికి మూలకారణము, భూగ్రహము మీద ఇతర గ్రహాల ప్రభావాన్ని గుర్తించక, ఆ నవగ్రహ శక్తిధారలను ఉపయోగించుకొనకపోవటమే. దాని కొరకు "నవగ్రహానుగ్రహ పీఠము" సంకేతాత్మకంగా నిర్మించబడినది.

⑤ అష్టదిక్కులను ఉపయోగించుకునే విధానము సంకేతాత్మక ధ్వజపతాకముల ద్వారా "స్థలప్రదక్షిణ" గా అందివ్వబడినది.

⑥ గురుసత్తా అనుగ్రహముతో ద్వాదశరాశి చక్రములో తిరిగే సూర్యకిరణ విజ్ఞానాన్ని స్వీకరించి మానవజాతి ఉపయోగించుకోవటానికి వీలుగా, దత్తానుగ్రహ ద్వాదశరాశి సూర్యనమస్కార విధానము షోడశ దత్త నామాలతో, 9 బీజమంత్రాలతో గాయత్రీ మంత్రము మరియు లలితా మంత్రము ద్వారా ఒక ప్రాథమిక విధానము అందివ్వబడినది. త్వరలో ఇది అత్యద్భుతమైన సూర్యవిజ్ఞానముగా రూపొందుతుంది.

⑦ ప్రకృతిలో నిరంతరము అనాదిగా లభిస్తున్నప్పటికి గురుసత్తా అనుగ్రహము రాబోయే 3 సంవత్సరాలలో ఇది వరకు ఎన్నడు జరగని రీతిలో మానవజాతిని నిరంతరము అభిషేకించుచున్నది.

ఈ "స్పర్శ"ను గుర్తించుటకు "గురుసత్తా అనుగ్రహ అభిషేక మాలామంత్రము" దుర్గాష్టమినాడు రాత్రి 12 గంటలకు అందివ్వబడినది.

-- ఈ అనుగ్రహ అభిషేకము భౌతిక చక్షువులతో కూడ కాకినాయిలో జరుపబడిన గురుసత్తా విశిష్ట అనుగ్రహాభిషేక శిబిరములో చాలా మంది దర్శించారు. దాని విశేషాలు ఈ సంచికలోనే వేరొకచోట చూడవచ్చు.

పై 7 కార్యక్రమాలను తమ తమ స్థలాలలో కూడ నిర్వహిద్దాము అనుకునే వైజ్ఞానిక ఆధ్యాత్మికతలో అభిరుచి గల ప్రతి ఒక్కరూ వారి గురుసంప్రదాయముకాని, వ్యక్తిగత నిబంధనలుకాని విడనాడకుండా దిగువ ఇవ్వబడే రెండు కార్యక్రమాలను డిశంబరు 24 లోపల ఎన్ని చోట్ల పెట్టగలిగితే అన్ని చోట్ల ప్రారంభించండి. అవి -

1. గురుసత్తా విశిష్ట అభిషేక దీక్షా పర్వము
2. సకల సమర్థ సద్గురు అనుగ్రహ పీఠము

దానికి కావలసిన మందిర నిర్మాణానికి నమూనా కూడ జతపరచబడినది. వివరాలు తెలుసుకొనగోరువారు క్రింది చిరునామాను సంప్రదించండి.

వై.పి. రామసుబ్బయ్య,
3-18-21, 3వ లైను,
పాతపట్టాభిపురం,
గుంటూరు - 6.
ఫోన్ నెం. 235254.

మానవజాతికి గురుసత్తా అందివ్వదలచుకున్న అనుగ్రహ వర్షమును
మీరు స్వీకరిస్తూ, సమస్త ప్రాణికోటికి అందిస్తారని,
గురుపుత్రుడు, పుత్రిక Probationary స్థాయిని దాటి,
ఆ స్థాయిని స్థిరముగా పొందగలరని ఆకాంక్షిస్తూ -

మీ
శ్రీరామకృష్ణ

---



50, సుకృతావిల్లా
వేణుగోపాలనగర్
గుంటూరు - 4
9.50 పి.ఎమ్., 8.12.96

" ? " లకు,

సాదర నమస్కారములు.

ప్రకృతి తన ప్రకోపాన్ని తిరిగి మరొకసారి చూపించుకొంది. లక్ష్యహీనంగా బ్రతుకుతున్న మానవజాతికి మళ్ళీ ఒకసారి తన జీవితము యొక్క అర్థమును, తోటి ప్రాణులతో సంబంధ బాంధవ్యాలను అంచనా వేసుకోవలసిన తరుణము ఆసన్నమయినది.

* ఈనాడు ప్రతీ వ్యక్తి మనసులో ఒకే లక్ష్యము స్పందించాలి. అది, ప్రతీ వ్యక్తి తన జీవితాన్ని, తను ప్రభావితము చేయగలిగే ఇతర జీవకోటి యొక్క మనుగడను సార్థకము చేసుకోవాలి.

ఈనాటి వరకు కేవలము ప్రగల్భాలే తప్ప ఆచరణ శూన్యము. ప్రకృతి ఇంకొంచము ఉధృతముగా మన జీవిత విధానముల యొక్క అర్థరాహిత్యాన్ని కటువుగా ఎత్తి చూపకుండా మేల్కొనగలిగితే మనకు మంచిది.

* ఇది వరకులాగ మీకు సలహాలు ఇచ్చే కాలము చేయి దాటిపోయింది. ఆచరించగలిగితే అతి కష్టము మీద బ్రతికి బయటపడగలుగుతాము.

-- ఆచరించ లేకపోతే, ఈ ఉత్తరాన్ని చదివే వ్యక్తులే మిగలరు.

* అందువల్ల మానవజీవితాన్ని సార్థకము చేసుకోవాలనుకునే వ్యక్తులకు ఒక విధముగా నేను అందివ్వగలిగే చిట్టచివరి చేయూత ఇదే కావచ్చు.

-- ఈ వాక్యాన్ని తిరిగి మళ్ళీ చదువుకోండి.

ఉత్తర ప్రశ్నలు వేయకుండా నిజంగా మీ జీవితాలను సార్థకము చేసుకుని, మీకు సంబంధించిన వారి జీవితాలలో ఒక వెలుగు కిరణమైనా ప్రవేశింప చేయాలనుకుంటే, నేను అందించే EMERGENCY పరిస్థితులకు అనుగుణ్యమైన కార్యాచరణ పద్ధతిని తక్షణమే అమలు పరుస్తారని డిమాండ్ చేస్తున్నాను.

① మీరు, మీ పరిచయస్తులు ఏ ఊరి వారయినా 10 మంది గుంటూరుకి 3 రోజులు ఉండే కార్యక్రమము వేసుకుని రండి.

② గుంటూరులో మీ వసతి, భోజన సదుపాయాలు మీరే ఏర్పాటు చేసుకోండి. వాటి గురించి నాకు ఏ విధమైన సంబంధము లేదు.

③ పై రెండు ఏర్పాట్లు మీరు చేసుకున్న తరవాత ఏ మూడు రోజులు మీరందరూ గుంటూరు వస్తున్నారో పేర్లు, వయసులతో తెలపండి.

④ ప్రతి ఉత్తరమునకు Reply card / cover జత పరచండి. ఇక్కడ నుండి అనుమతి లభించిన తరవాతనే బయలుదేరండి.

-- పునరుక్తి అయిన విషయం గమనించుకోండి. వసతి, నిద్ర, భోజన ఏర్పాట్లు మీరే బయట ఎక్కడైనా ఏర్పాటు చేసుకోవాలి.

⑤ ఇక్కడకు వచ్చాక మీరు వేణుగోపాలనగర్‌లోని నా ఇంటికి ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు జరిగే శిక్షణా తరగతులకు హాజరవ్వవలసి ఉంటుంది.

-- 8 గంటల నుంచి 9 గంటల వరకు బయటకు వెళ్ళి మీ అల్పాహార మరియు ఇతర అవసరాలు తీర్చుకొనుటకు విరామము ఇవ్వబడుతుంది.

⑥ 8 గంటలకు బయటకు వెళ్ళిన మీరు తిరిగి 9 గంటలకు శిక్షణా తరగతులకు రావలసి ఉంటుంది.

-- 9 గంటల నుండి 11 గంటల వరకు శిక్షణా తరగతులు నిర్వహించబడతాయి.

⑦ 11 గంటల తరవాత సాయంత్రము 5 గంటల వరకు మీరు వేరొక చోట ఏర్పాటు చేసుకొన్న బసకి వెళ్ళిపోవాలి.

-- ఎట్టి పరిస్థితులలోను 11 గంటలు నుంచి నన్ను డిస్టర్బ్ చేయకూడదు.

-- అదే విధముగా సాయంత్రం 5 గంటలు నుంచి 8 గంటలు వరకు శిక్షణా తరగతులు జరుగుతాయి.

-- 8 గంటలకు శిక్షణా తరగతులు ముగియగానే తక్షణమే మీరు మీ బసకి వెళ్ళిపోవాలి.

-- ఎట్టి పరిస్థితులలోను శిక్షణా సమయంలో తప్ప అనగా ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు, 9 గంటల నుండి 11 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు ఉన్న కాలములో తప్ప నన్ను మాట్లాడించవద్దు.

-- రాత్రి, మధ్యాహ్న కాలాల్లో మీకు ఏ విధమైన విశ్రాంతి లేకుండా తీవ్రమైన సాధనా నిర్దేశములు బస ఏర్పాటు చేసుకున్న చోట ప్రాక్టీస్ చేయుటకు ఇవ్వబడతాయి.

⑧ 3 రోజులు మీరు నేర్చుకున్న ఈ విశిష్ట సాధనలను ఒక నెల రోజులపాటు మీరు మీ మీ స్వస్థానాలకు వెళ్ళి, మీ కార్యక్షేత్రములో అభిరుచిగల ప్రతి ఒక్కరికి మీరు ఆచరిస్తూ, ఆచరింపజేయండి.

-- నెలరోజుల తరవాత తరవాత స్థాయి సాధన నేర్చుకోవటానికి మళ్ళీ 3 రోజుల కొరకు రండి.

-- ఈ విధముగా 3 సార్లు వచ్చిన వారికి శిక్షకులుగా పనిచేయుటకు పెర్మిషన్ ఇవ్వబడుతుంది.

ఈ అవకాశాన్ని సాధ్యమైనంత ఎక్కువ మంది సవ్యముగా ఉపయోగించుకుంటారని ఆశిస్తూ,

మీ

శ్రీరామకృష్ణ



సుకృతావిల్లా
50, వేణుగోపాల నగర్
గుంటూరు - 4
6.20 పి.ఎమ్., 20.12.96

" ? " లకు,

నమస్కారములు.

మహాకాల చక్రములో ఇంకొక సంవత్సరము కరగి పోయినది.

- ✻ రకరకాల భావనలతో, రకరకాల గురువుల చరిత్ర ద్వారా ఇటు ఆధ్యాత్మిక జీవితమా లేక అటు భౌతిక జీవితమా? దేని మీద మొగ్గు చూపించదలచుకున్నారో నిర్ణయించుకోమన్నాను.
- ✻ భౌతికత్వం వైపు మొగ్గు చూపించేవారు కేవలము ఉత్తరము ద్వారానే మీ సమస్యలను పరిష్కరించ గలను అనుకుంటే వ్రాయండి. నాకు సాధ్యమైనంత సంపూర్ణశక్తితో వాటి నివారణకు ప్రయత్నిస్తాను. కేవలము దాని కొరకు మీ విలువైన కాలాన్ని నష్ట పరచుకోకండి, మేము భక్తులమని చెప్పుకోకండి.
- ✻ ఆధ్యాత్మికత అంటేనే భౌతిక జీవనము నుంచి పూర్తి విముఖత.
- -- కానీ మీ భౌతిక కోరికలను, సమస్యలను ఆధ్యాత్మికత ద్వారా నివారించుకొనవద్దు అని నేను అనటంలేదు.
- -- కాని, దానికి భక్తులమనే ముసుగు వేసుకొనవద్దు.
- -- మన నిజస్వరూపాలను ధైర్యముగా ముఖాముఖిగా తెలుసుకొని మీ అభిరుచి ప్రకారం నిర్ణయించుకోండి.
- ✻ భౌతిక సమస్యల కొరకు మాత్రమే అయితే నేను చెప్పిన సాధనలు ఏవీ మీరు చేయనక్కరలేదు. అది గుర్తుంచుకోండి.
- ✻ సాధనలన్నీ కూడా అంతర్ముఖ యాత్రకు సహకరి స్తాయి. అంతర్ముఖ యాత్ర చేసే వారిని బాహ్య పరిస్థి తులు స్పృశించవు.
- -- అవి ఇంకా మిమ్మల్ని బాధ పెడుతున్నాయి అంటే, సాధనా జగత్తులో అడుగు పెట్టటానికి ఇంకా అర్హత పొందలేదు అని అర్థము.
- ✻ శారీరక, ఆర్థిక, భౌతిక సమస్యల నివారణ కొరకు కొన్ని విశిష్ట అనుగ్రహ పీఠాలను స్థాపించమని మిమ్మల్ని కోరి ఉన్నాను.
- -- అనుగ్రహ పీఠములోని గురు పాదుకలు, నవగ్రహ పీఠము, జగన్మాతృకసత్తా వలన - Hospital కి వచ్చిన రోగికి ఉపచారము లభించినట్లు - వారి కర్మాను సారము కచ్చితముగా ఫలితాలు లభిస్తాయి.
- ✻ అందువల్ల పైవిధమైన సమస్యలున్న వారు దగ్గరలో ఉన్న అనుగ్రహపీఠాన్ని దర్శించి అక్కడ ఇవ్వబడిన సలహాను ఒక వారము రోజుల పాటు పాటిస్తే చాలు.
- -- మీ లక్ష్యము అంత మాత్రమే అయితే ఇంక సాధనల జోలికి వెళ్ళవద్దు. అవసరాన్ని బట్టి అనుగ్రహపీఠాన్ని దర్శిస్తూ ఉండండి, ఫలితము రాగానే నిలిపివేయండి.
- ✻ కానీ, ఆధ్యాత్మిక జగత్తులో అడుగు పెడతాము, భారతీయ ఋషులు చెప్పిన లక్ష్యాన్ని సాధిస్తాము అనే తపన ఉంటే ప్రతి నెల నడిచే 3 రోజుల సాధనా శిబిరములో మీరు తప్పనిసరిగా పాలు పంచుకోవలసి వస్తుంది.
- -- పాలు పంచుకొనలేక పోవటానికి మీరు ఏ కారణము చెప్పినా, మిమ్మల్ని మీరు సాధకులుగా మోసగించు కోకండి.
- -- ఆ ఆర్తి లేనప్పుడు లేని పోని జంజాటం ఎందుకు?

* కాదు, మేము చేస్తాము అని త్రికరణశుద్ధిగా చెప్పుకో గలిగితే ప్రతినెల జరిగే ఈ కార్యక్రమాలకు మీ ఊళ్ళలో కాని లేక మనకు దగ్గరగా ఉండే ఊళ్ళలో హాజరై EAMCET పరీక్షకు తయారయ్యే విద్యార్థివలె అంత కాలము, శ్రమ, ధనము వెచ్చించటానికి తయారై రంగ ప్రవేశము చెయ్యండి.

మొదటి నెల కార్యక్రమాలు, రేపల్లె, ఒంగోలు, విజయవాడ, చీరాల, వేటపాలెం, వెంకటగిరి, గన్నవరం, గుంటూరులో ఉన్న మన కార్యకర్తలు నేర్చుకున్నారు.

ఈ కార్యక్రమానికి హాజరైన వారి వద్ద విధానాలు తెలుసుకుని, మీరు తెలుసుకున్న రోజు నుంచి ఒక నెల రోజుల పాటు రోజుకు 4 గంటలు తక్కువ కాకుండ ఆచరించండి. అంత కంటే తక్కువ చేసి, మేము కూడా సాధన చేశామనే భ్రమకు లోనుకావద్దు.

* డిశంబరు 31 రాత్రి 12 గంటల లోపల,

-- మానవ సమాజం యొక్క భౌతిక అవసరాలను తీర్చే అనుగ్రహ పీఠాలు,

-- ఆధ్యాత్మికతను ఒక సవాలుగా తీసుకుని ఒక సంవత్స రము పాటు భౌతిక పరిస్థితులకు ఎంత మాత్రము లొంగకుండా ఉండే అత్యంత తీవ్రసాధకుల తయారీ,

-- ఈ రెండు లక్ష్యాలను ఎంత ఎక్కువగా మీరు సాధిం చగలిగితే, మీరు చేసిన ప్రయత్నాలను బట్టి 1-1-97 నుంచి ఒక అతి విశిష్ట నూతన సాధనా విధానము మీకు అందివ్వబడుతుంది.

మీ
శ్రీరామకృష్ణ

☆✡☆✡❀✡☆✡☆



సుకృతావిల్లా
50, వేణుగోపాల నగర్
గుంటూరు - 4
7.32 పి.ఎమ్., 27.1.97

" ? " లకు,

గత మూడు ఉత్తరాలుగా ఒకే ప్రశ్నను మీ ముందు ఉంచుతున్నాను. అనేక కల్పాంతాలలో లభించే అవకాశం ఇప్పుడు మీ ముందు ఉన్నది.

✣ సాధారణంగా అవతార ప్రక్రియ గ్రహము మీద పరిస్థితులను సవరించి పరిణామ విధానంలో చాలా కాలము పాటు మార్గము తప్పకుండ ఉండేటట్లు ప్రణాళికలు వేసి చేస్తుంది.
ఇది ప్రతీ యుగములోనూ జరిగేదే.

-- కానీ అనేక కల్పాలలో ఒకసారి మాత్రమే ఒక గ్రహము యొక్క చేతనత్వాన్ని పవిత్రీకరణ చేసే అత్యంత శుభ తరుణము ఆసన్నమవుతుంది.

✣ ఆ (Time) (కాలము)లో ఈ పృథ్వీ మాత ఒడిలో మనము జీవించి ఉంటే,

-- అంతర గ్రహాల నుంచి వచ్చే గురువుల సమక్షములో మన పృథ్వీమాత గైకొన బోయే ఆ విశిష్ట దీక్షకు బాధ్యత తెలిసిన పుత్రులవలె / పుత్రికలవలె మన తల్లిని సర్వాంగ సుందరముగా తీర్చిదిద్దవలసి ఉన్నది.

✣ మీ వ్యక్తిగత, కుటుంబ బాధ్యతలను ఏమాత్రము విస్మరించకుండా, అనగా మీ కుటుంబ సభ్యుల నుంచికాని, స్నేహితుల వద్ద నుంచి కాని నీవు నీ బాధ్యత సక్రమముగా నిర్వర్తించుట లేదు అని అనిపించుకోకూడదు.

-- ఆ తరవాత పృథ్వి యొక్క అక్షమును మార్చగలిగే స్థాయికి తగిన సాధనలు అనుగ్రహ పీఠాలలో మీకు ఇవ్వబడుచున్నవి.

-- కనీసము రోజుకు 8 గంటలు సాధనలు మీరు చేస్తూ, ఆ స్థితికి ఎదగ గలిగారా అన్నదే నేను మిమ్మల్ని సంభోదించే ' ? '.

దీనికి జవాబు మీరే ఇవ్వండి.

✣ ఒకటి మాత్రం గుర్తుంచుకోండి, పృథ్విని పవిత్రముగా మార్చే ఈ కార్యక్రమము బాధ్యతా రహిత, విచక్షణా రహిత, నరనరాలలో స్వార్థాన్ని జీర్ణించుకొన్న మానవ జాతి సహకారముతో జరుగుతుందని ఋషులు ఎంత మాత్రము అనుకొనుటలేదు.

-- కానీ వారి విశాల ప్రేమ పృథ్వి మీద ఉన్న ప్రతి చేతనా ఘటము ఈ అద్భుత ఉత్సవములో పాల్గొనాలని కోరుకుంటుంది.

✣ మనము పాలు పంచుకున్నా, పంచుకొనక పోయినా నియతి తన మార్గాన్ని తనే నిర్ణయించుకుంటుంది.

మరి మీరో ? ? ?

అత్యంత ఆవేదనతో, ఆర్తితో, ఆశతో,
ఈ అద్భుత సంఘటనకు దర్శకులుగా మాత్రమే కాక
మీరంతా భాగస్వాములవుతారని ఆశిస్తూ,

మీ
శ్రీరామకృష్ణ



M.G.H.C. కళ్యాణ మండపం,
చీరాల - 523 155

" ? " లకు

దసరా "విశిష్ట గురుసత్తా అనుగ్రహాభిషేక శిబిరం" లో కాకివాయి నందు మీకు ఒక విషయం చెప్పాను. గుర్తు వుండే ఉంటుందనుకుంటున్నాను.

☆ ఈ ప్రపంచంలో దివ్య శ్రవణం (రేడియో), దివ్యదృష్టి (దూరదర్శనం) ఇప్పటికే ఉన్నవి.

-- అలాగే దివ్య స్పర్శ, దివ్య రుచి కూడా డిసెంబరు 1997 కి వస్తాయి.

-- అనగా మనం ఒక వీడియో క్యాసెట్ తీసి దానిని టీవీలో వేసుకుంటే ఆ క్యాసెట్‌లో వ్యక్తుల, వస్తువుల స్పర్శను మనం పొందగలము. (ఇంటర్‌నెట్ ద్వారా దాదాపు ఇది ఇప్పటికే సాధించబడింది).

-- అలాగే ఒక విందును వీడియో కేసెట్ తీస్తే, అందు లోని పదార్థాల రుచిని ఎన్ని సంవత్సరాల తరవాత అయినా మనం ఆస్వాదించవచ్చును.

-- ఇదంతా ఎప్పుడో కాదు, ఇంకొక పది నెలలలో ప్రపంచంలోకి రానున్నది.

-- ఇవి సాధించుటకు కావలసిన సాధనలు మనమే ఎందుకు చేయకూడదు?

అలాగే "ఆధ్యాత్మిక విశ్వవిద్యాలయం" ద్వారా మనం స్థాపించుచున్న అనుగ్రహ పీఠాలకు వచ్చిన వ్యక్తులు దేవతా శక్తుల అనుగ్రహాన్ని సంపాదించాలి. విద్యాల యంలో విద్యలా, వైద్యాలయంలో వైద్యంలా, ఈ

అనుగ్రహ పీఠాల ద్వారా, "వసుదైక కుటుంబకం" అనేది సాధించబడాలి! దానికి మార్గాలు, సాధనలు ఏవి?

వీటన్నిటకి సంబంధించిన సాధనలు నేర్పుటకు ఏలూరు నందు మార్చి 7, 8, 9 తేదీలలో "విశిష్ట సాధనా శిబిరము" జరుగుతుంది.

దీనికి అందరూ ఆహ్వానితులే. భోజన, గృహ వసతులన్నీ ఉచితముగా లభించును.

ప్రతి ఒక్కరు ఈ సదవకాశమును వినియోగించు కోండి. అత్యున్నత దేవమానవులుగా మారండి. వివరాలకు ఎడిటర్‌గారి అడ్రస్‌కు వ్రాయండి.

మీ
శ్రీరామకృష్ణ



మార్చి 1997

సాధనా సమర యోధులకు,

యుగసంధి గురించి మాట్లాడుతూ మనం "యుగ సంధి"లోనే వున్నాము అన్న సంగతి మరచిపోతున్నాము.

సాధకుడు మూడు ముఖ్యమైన సంగతులు గుర్తుంచుకోవాలి.

① మీ దైనందిక నిత్యకృత్యాలు, కుటుంబ బాధ్యతలు, జీవనభృతి, సంపాదక (ఉద్యోగ) బాధ్యతలు త్రికరణ శుద్ధిగా నెరవేర్చి తీరాలి.

② మనము ఎన్నుకున్న 12 మంది గురువుల కార్య క్రమాల మీద స్పష్టమైన అవగాహన కొరకు బృంద చర్చలు, సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలి.

-- గురువుల దారి మీద మూడు నెలల లోపల సమగ్ర అవగాహన పొందటానికి మీరు ఏర్పాటు చేసుకొన బోయే కార్యప్రణాళిక నాకు తెలపండి.

-- ఉదాహరణకు C.V.V. గారి గురించి, ఆయన గురించి బాగా తెలిసిన వ్యక్తుల ద్వారా "C.V.V. మరియు నేటి పరిస్థితులలో ఆయన సాధన యొక్క ఉప యోగము" అనే అంశం మీద కనీసం ఐదారుగురితో చర్చా కార్యక్రమం పెట్టుకోండి.

③ రోజుకు కనీసము 8 గంటలపాటు మన కార్యక్రమాలు అన్నీ ఆచరించండి.

-- యుగసంధి విశిష్టత తెలిసిన మీరు సమయము లభించుటలేదు అని అనకండి.

-- 2000 సంవత్సరము తరవాత మీరు రోజుకు 30 గంటలు ఇచ్చినా వృధాయే.

-- ఈ క్షణం నుండి గురుసత్తా కార్యక్రమాలకు మీరు వినియోగించే ప్రతీ క్షణము బహుమూల్యమైనది.

మీరు చేయండి.
లేకపోతే కనీసం చేయగలిగేవారికి చేయూతనివ్వండి.

మీ
శ్రీరామకృష్ణ



50, వేణుగోపాలనగర్
గుంటూరు - 6
8.30 పి.ఎమ్., 18.3.97

మహాకాలునికి సమర్పణ చేసిన సాధకులకు,

5000 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న చివరి దశాబ్దములోని 7 సంవత్సరాలు గడచిపోయాయి.

✡ కేవలము దీని కొరకే కార్మిక అనుకూలతలు లేకపోయినా గురువుల అనుగ్రహముతో భౌతిక శరీరాన్ని పొందిన మనము, మహామాయ యొక్క విలక్షణ ఇంద్రజాలములో పడి అతి సులభముగా వదిలించుకోగలిగే So called బాధ్యతల వల నుంచి తప్పించుకొనుటకు ఎంత మాత్రము ప్రయత్నించుట లేదు.

✡ మన ఇష్ట, అయిష్టాలతో ప్రమేయము లేకుండా కాలచక్రము తిరుగుతూనే ఉంటుంది.

✡ మహాకాలుని పిలుపు, మనము అతనికి చేసిన ప్రతిజ్ఞను జ్ఞప్తి చేసుకొనుటకు ఈ ప్రతిజ్ఞా శిబిరాలు నిర్వహించుకొని, ఆ ప్రతిజ్ఞను నిరంతరము మన కళ్ళ ముందు ఉంచుకొని, అదే మన జీవితానికి దిక్సూచి అవ్వాలని మన సంకల్పము.

✡ తిరిగి మన ప్రతిజ్ఞను అక్షరాల ఆచరణలో పెట్టటానికి 3 రకాల దైవీశక్తులను మనము ఉపయోగించుకోవలసి వస్తుంది. అవి,

① ఓజస్సు - సూర్య నమస్కారముల ద్వారా దీనిని శరీరములో పెంపొందించుకోవాలి.

② తేజస్సు - షట్చక్ర జాగరణ విధానము ద్వారా.

③ వర్చస్సు - గురువు అనుగ్రహము పొందటానికి సమగ్ర సమర్పణ - దత్త ప్రదక్షిణలు ద్వారా.

✡ అందువల్ల మీకిచ్చిన సాధనా విధానాలతో పై లక్ష్యాలను గుర్తుచేసుకుంటూ, ఏప్రిల్ 8 నుంచి మొదలయ్యే చైత్ర నవరాత్రులలో ఒక బృహత్తర సాధనా శిబిరాలను మీ మీ వూళ్ళలో నిర్వహించుకోండి.

-- నేను మీకిచ్చిన మొదటి సంవత్సరపు మొత్తము సాధనలన్నీ ఉదయము 5 గంటల నుండి రాత్రి 9.30 గంటల లోపల పూర్తి చేసుకోండి.

-- ఉదయమంతా ద్రవాహారము మీద ఉండి రాత్రి తృప్తిగా భోజనము చేయండి.

ఈ విధముగా శ్రీరామనవమికి మీకు మొదటి సంవత్సరపు ప్రణాళిక పూర్తిగా అవగాహనలోకి వస్తే, రెండవ సంవత్సరపు ప్రణాళికను పూర్ణాహుతి లోపలే అందజేసేందుకు ప్రయత్నిస్తాను.

మీ
శ్రీరామకృష్ణ

P.S. : - నవరాత్రి సాధనలో ఉదయం 5 నుంచి రాత్రి 9.30 వరకు ఒక నిర్దిష్టమైన ప్రణాళిక వేసుకోండి.
- వీలున్నవాళ్ళు అందరూ ఒకచోట చేరి చేసుకోండి.
- వీలు కుదరనివాళ్ళు టైంటేబుల్ ప్రకారము ఆ యా సాధనలలో పాలుపంచుకోవచ్చు.
- కానీ ఆహార నియమాలు పూర్తిగా పాటించాలి.

R.K.

✻✻✻✻✻✻✻✻✻



వినుకొండ
కామదహన పౌర్ణమి
12.38 ఎ.ఎమ్., 24.3.97

మహాకాలుని ప్రియ పుత్రికా, పుత్రులకు,

- మహాకాల చక్రంలో ద్వాదశరాశి చక్రానికి అత్యంత ప్రాముఖ్యత ఉన్నది.
-- ద్వాదశ రాశులలో తిరిగే సూర్యుడినే ద్వాదశ ఆదిత్యులు అని అంటాము.
-- ఈ ఆదిత్య లోకము వేదాలలో "ప్రేరణా లోకము"గా, "ద్యు లోకము" (Plane of Illumination) గా చెప్పబడినది. ప్రతీ కాంతీ ఈ తలం నుంచే ఉద్భవిస్తుంది.
-- దీనికి స్పందించగలిగిన వ్యక్తులనే క్రాంతికారులు (Revolutionaries) అంటారు.
- ఎక్కడో ఒక రాశిలోనే ఉత్పత్తి అయ్యే ప్రేరణ కాక ఒకే సూర్యుడు ద్వాదశ రాశులలో తిరుగుతోన్నట్లే,
-- 12 రాశులకు సంకేతాలయిన 12 ఇటుకల మధ్య వెలుగుతున్న ఆత్మజ్యోతి ద్వాదశ ఆదిత్యుల ప్రేరణను భూమి మీదకు దింపుటయేకాక,
-- మేరుదండములో అవస్థితం అయిన షట్చక్రాల జాగరణకు నాందిగా పూజ్య గురుదేవులు సాధించిన విశ్వ కుండలినీ జాగరణ శక్తిని ఈ యజ్ఞము జరిగే ఆయా క్షేత్రాలలో అందించటానికి ఈ "ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తరశత నక్షత్రపాద మహాకాల యజ్ఞము" అతి కీలకమైన పాత్ర వహిస్తుంది.
- దీని కొరకు ముందు ప్రతీ ఇంట్లోనూ 12 ఇటుకలు పూజాస్థలిలో పెట్టుకొని వాటిని పూజిస్తూ ఉండాలి.
- ఈ అమావాస్యతో (7.4.1997) మొదలై ఇక నుండి ప్రతి అమావాస్య, పౌర్ణమికీ మీ మీ క్షేత్రాలలో ఆ 12 ఇటుకలను ఉపయోగించుకుని "ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తరశత నక్షత్రపాద మహాకాల యజ్ఞా"నికి శంఖారావము పూరించండి.
- ఈ పౌర్ణమకు (22.4.97) ఒక్కొక్క క్షేత్రములో 1000 యజ్ఞకుండీల ఏర్పాట్లు జరిగేటట్లు చూడండి.
-- 1000 యజ్ఞకుండీలతో ఒకేచోట యజ్ఞము జరగనక్కరలేదు. ఒకే ఊరిలో విభిన్న ప్రాంతాలలో, విభిన్న సంఖ్యలలో (5, 11, 24) చేసుకొనవచ్చు.
-- యజ్ఞము మొదలెట్టవలసిన కాలము, తేది, ఎప్పటికప్పుడు పత్రికలో ముందుగానే తెలియజేస్తాము.

మీ
శ్రీరామకృష్ణ

P.S. : 7.4.97, 22.4.97, 6.5.97 తేదీలలో ఉదయం 5.30 గంటలకు యజ్ఞాన్ని ప్రారంభించండి.



హైదరాబాద్ కేంప్
బేగంపేట
7.4.97

- ఆధ్యాత్మిక ముసుగులో ఈనాడు ప్రచారంలో ఉన్న ప్రచ్ఛన్న భౌతికతకు స్వస్తి చెప్పే కాలం ఆసన్నమైనది.
-- అధ్యాత్మికత పేరుతో ప్రచారంలో ఉన్న అనేక సంఘటనలు, అనుభూతులు జాగ్రత్తగా పరిశీలిస్తే, వాటిలో అధ్యాత్మికతకాక భౌతిక లాలనల తృప్తి మాత్రమే కన్పిస్తుంది.
- నిజమైన ఆధ్యాత్మికతను పూర్తిగా అంతరించక ముందే ప్రజల ముందు పెట్టకపోతే, "భారతీయత" తన అసలైన సిసలైన వారసత్వాన్ని పూర్తిగా కోల్పోయే ప్రమాదముంది.

వైజ్ఞానికులు ప్రకృతిలోని జడ పదార్థాలు, శక్తుల యొక్క నియమాలను అవగాహన చేసుకుని, ఆ నియమాలకు అనుగుణ్యంగా తమ క్రియాకలాపాలను రూపొందించుకుంటారు.

- వారు ప్రకృతిలోని శక్తులుకాని, పదార్థాలుకాని, తమ ఇష్టానుసారము ప్రవర్తించాలని కలలో కూడా అనుకోరు.
- అధ్యాతికత అనగానే, అది సమస్త సృష్టికి నియామక మైన అద్భుతశక్తి.
-- అసలు దాని నియమాలు తెలియని, దాని గురించి ఏ విధమైన అవగాహన లేని వ్యక్తి కూడ "అది" పాత్రత లేని, అర్హతలేని, జంతుస్థాయికి కూడ దిగజారిన తన ఇంద్రియ లిప్స కొరకు ఉపయోగపడుతుందని అనుకుంటే, ఆ మూర్ఖత్వాన్ని ఏమనుకోవాలి?

అందువల్ల మన ప్రాచీన ఋషులు, భక్తులు, నేటి గురువులు అందిస్తోన్నటువంటి
ఆధ్యాత్మిక విజ్ఞాన నియమావళిని కూలంకషంగా అర్థము చేసుకొని,
దానిని ఉపయోగించుకొనే విధానాన్ని అర్థము చేసుకొని,
నేటి వైజ్ఞానికుల వలె ప్రయోగశాలలో సామూహిక ప్రయోగాలు జరిపి,
ఆ ప్రయోగ ఫలితాలను సమస్త మానవాళికి అందజేయాలనే
ఆవేదన ఉన్నవారికి మా ఆహ్వానము !

- ఆధ్యాత్మిక విజ్ఞానంలో సామూహిక ప్రయోగాలు జరుపదలచినవారు ప్రయోగశాలలు నిర్మించుకోవాలి.
-- ప్రయోగశాలలోని అన్ని పరికరములు పరిపూర్ణమైనటువంటి వర్కింగ్ కండిషన్‌లో ఉన్నప్పుడు జరిపిన ప్రయోగాలు Reproduceble ఫలితాలను ఇవ్వగలుగుతాయి.
-- లేకపోతే ఒక ప్రయోగశాలలోని ఫలితాలను వేరొక ప్రయోగశాలలో పొందలేము.
- ఇంతకీ ఆధ్యాత్మిక విజ్ఞాన ప్రయోగశాల అనగానేమి?
  మానవ శరీరమే!
-- ఈ మానవ శరీరము అనే ప్రయోగశాలలో ఉన్న 24 తత్వాలు, షోడశ కళలు పరిపూర్ణమైన వర్కింగ్ కండిషన్‌లో ఉండకపోతే,
  ఆ శరీరము ద్వారా జరిపిన ఆధ్యాత్మిక క్రియాకలాపాల ద్వారా వచ్చిన విలువలు ప్రామాణికము (Authentic) కాజాలవు.

- ప్రామాణికమైన వేద వాఙ్మయము, అపౌరుషేయము, సనాతనము, శాశ్వతము, నిత్యనూతనము.
- -- మంత్రద్రష్టాఋషులు అందించిన వేదాలను తిరిగి మనము అర్థము చేసుకోవాలి.
- -- అంటే మన శరీరాలు కూడ ఋషుల శరీరాలవలె పరిపూర్ణమైన సంతులన (Harmony) పొందివుండాలి.
- -- దాని కొరకు చేసే ప్రయత్నాలే ఋషులు అందించి నటువంటి 48 సంస్కారాలు.
- మెల్లిమెల్లిగా ఈనాడు 16 సంస్కారాలు మాత్రమే నామ మాత్రంగా మిగిలాయి. సంస్కారాల ద్వారా సంస్క రింపబడిన వ్యక్తులు కనిపించుట లేదు.

కారణం ఏమిటంటే, సంస్కారాలలో ఉపయో గించే అగ్నివిద్యను భౌతిక అగ్నిగా రాజేస్తున్నాము తప్ప, దాని యొక్క సూక్ష్మ, కారణ లక్షణాలను సంస్కరింప జేసేందుకు ఉపయోగించుట లేదు.

- జంతువులలో సర్వశ్రేష్ట ప్రాణి అయిన మానవ శరీరములో పిండాండ బ్రహ్మాండ "సమన్వయము" అత్యంత అద్భుతమైన రీతిలో జరిగినది.
- -- ఋషులు జ్యోతిశాస్త్రము ద్వారా మానవ శరీరములో బ్రహ్మాండాన్ని దర్శించడానికి "దివ్యచక్షువులు" ప్రసాదించారు. ఈ దివ్యచక్షువులు సంపాదించుకున్న ప్రతి సాధకుడు "విశ్వరూపాన్ని" దర్శించగలడు.
- ఈ విరాట్ దర్శనాన్ని సాధించటానికి, శరీరమును మంత్ర దర్శనముకు అనుకూలముగా సంతులనము చేయటానికి, ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తర శత నక్షత్ర పాద మహాకాల యజ్ఞము మరియు అనుగ్రహ పీఠ స్థాపనలు చేయబడుచున్నవి.

## అనుగ్రహ పీఠములు

- మానవ శరీరము మనకి ప్రకృతి ద్వారా అందివ్వబడ్డ "అనుగ్రహము".
- -- ఈ అనుగ్రహాన్ని సంపూర్ణముగా ఉపయోగించుటకు ప్రతి వ్యక్తి రోజుకు కనీసము 6 గంటలపాటు విశిష్ట మైన సాధనా కార్యక్రమములు చేయవలసి ఉన్నది.
- ఈ సాధనా కార్యక్రమాలు గురు సంరక్షణలో జరగాలి కనుక సాధకుడు ప్రతీరోజు 18 గురు సమర్పణా ప్రదక్షిణలు లేక దత్త ప్రదక్షిణలు జరపాలి.
- -- ఈ సాధన ద్వారా సర్వజ్ఞుడు, సర్వవ్యాపి, సర్వ సమర్థుడు అయిన అఖండ మండలాకారుడైన గురువు అనుగ్రహము లభిస్తుంది.
- ప్రకృతిలో ఉన్న యోగవిద్యకు మూలాధారమైన సూర్యుని యొక్క శక్తిని ఉపయోగించటానికి వీలుగా తనకు తాను మలచుకొనుటకు సాధకుడు,
- -- నవగ్రహ ప్రదక్షిణములు, షట్చక్ర జాగరణా విధానము, సూర్యవిజ్ఞానము, గురుపాదుకాస్తవము ద్వారా, నవగ్రహ ఉపాసన ద్వారా, సౌందర్యలహరి లోని మంత్రముల ద్వారా దానిని సాధిస్తాడు.
- ప్రకృతిలో ఉన్న అనంత విజ్ఞానాన్ని తన సొంతము చేసుకొనుటకై విభిన్న ప్రాణాయామ పద్ధతులను ఉపయోగించుకుంటాడు.

పై కార్యక్రమాలన్నిటిని సామూహికంగా ఒక చోట చేసుకోటానికి వీలుగా అనుగ్రహపీఠ స్థాపన జరుగుచున్నది.

## ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తర శత నక్షత్ర పాద మహాకాల యజ్ఞము

- ప్రకృతిలోని శక్తులకు, సాధకుని అవసరాలకు మధ్య సమన్వయకర్తగా యజ్ఞవిద్య ఉపయోగపడుతుంది.
- మనిషి ఉపయోగించే అతి ప్రముఖమైన శక్తులు అన్నీ ద్వాదశ రాశులలో ఉండే 27 నక్షత్రముల యొక్క 108 పాదముల నుండి నవగ్రహముల ద్వారా లభిస్తాయి.
- -- అంతేగాక మన కాలగణన (టైమ్) కూడ వీటి మీదే ఆధారపడి ఉన్నది.
- -- అందువల్ల వీటన్నిటి మీద ఒక సమగ్రమైన అవ గాహన పొంది, అవసరాన్నిబట్టి, సమయానుకూల మైన, ప్రకృతి గత మార్పులను చేసుకొనుటకు ఈ యజ్ఞ విధానము ఉపయోగపడుతుంది.

- ఈ యజ్ఞ విధానములో అతి కీలకపాత్ర వహించేవి - ఇటుకలు. ఇవి ద్వాదశ రాశులకు సంకేతాలేగాక, మానవ శరీరంలో ద్వాదశ రాశులకు సంకేతాలయిన విభిన్న అంగములకు ప్రతీకలు.
- యజ్ఞకుండములో రాజేసే అగ్ని లేక వెలిగించే జ్యోతి సూర్యుడు లేక ఆత్మకు ప్రతీక.

-- ఈ Symbolism ను ఉపయోగించుకొని ద్వాదశ రాశులలో ప్రతిష్ఠితమై ఉన్న అష్టోత్తర శత నక్షత్ర పాదముల ద్వారా సూర్యుని యొక్క 'హరికేశ' కిరణం ద్వారా మరియు నవగ్రహముల ద్వారా, మానవుడు పొందే శుభాశుభ కర్మల ఫలితాలను క్షీణపరచుకునే లేక వృద్ధి పరచుకునే విధానమే ఈ యజ్ఞవిద్య.

- యజ్ఞవిద్య ద్వారా అననుకూలమైన పరిస్థితులను సూర్యుడు, చంద్రుడు యొక్క సమ్మిళిత ప్రభావము వల్ల మార్చవచ్చును.

-- దీని కొరకు సూర్యుడు, చంద్రుడు ఒకే రాశిలో ఉండే అమావాస్యనాడు,

-- 180 డిగ్రీలు దూరముగా ఉండే పూర్ణిమనాడు,

-- 1000 మంది తమ ఉపాసనా బలాన్ని, భావనా బలాన్ని యజ్ఞవిధానముతో పాటు గురునత్తా యొక్క అనుగ్రహముతో జోడించటమే,

ప్రతి అమావాస్య, పౌర్ణమికి జరిగే సహస్ర కుండీయ ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తర శత నక్షత్రపాద మహాకాల యజ్ఞము.

మీ
శ్రీరామకృష్ణ

---

శ్రీ హంస రామ ఆశ్రమము,
కాకివాయి,
10.26 ఎ.ఎమ్., 1.7.97

మహాకాలుని ప్రియ పుత్రికా, పుత్రులకు,

- మహాకాలుని సంకల్పము తన ప్రఖర తీవ్రతను నిరూపించుకుంటోంది.

-- అవసులై దాని వికరాళ నృత్యములో కొట్టుకుపోవటం కంటే, అతని కోరిక తెలుసుకొని అనుగుణ్యముగా మన జీవిత విధానాన్ని మార్చుకొనుట అత్యంత శ్రేయోదాయకము.

- కాల ప్రవాహంలో కర్మానుసారము వచ్చిన శరీరాలు కాదు మనవి.

-- కానీ మాయామోహాల వల్ల మనము ధరించిన ఈ శరీరాల మీద గురుసత్తా హక్కును మరచి సమాజము యొక్క అభిప్రాయానికి మనము కూడా దాసులమై, మన అవతార ఉద్దేశ్యము మరచిపోతున్నాము.

- ఒక్క విషయము నిరంతర స్మరణలో ఉంచుకోండి,

-- మహాకాలుని కార్యక్రమాలు నిర్వర్తించటానికి మానవశరీరము అవసరము.

-- అందుకని ఎవరో ఒకరు తల్లితండ్రులయి తీరాలి.

-- వాళ్ళకు పుట్టాము కనుక ప్రారబ్ధ కర్మానుసారము వారికి జన్మించిన వారు మనకు సహోదరులే.

-- కానీ, వారికి, మనకి ఉన్న తేడాను మనము చాలా స్పష్టంగా గుర్తుంచుకొనవచ్చును. మన లక్ష్యాలు, ఉద్దేశ్యాలు కచ్చితంగా భిన్న పంథాలో పయనిస్తాయి.

- శరీరము ఉంది కనుక దాని పోషణ కొరకు భౌతిక జగత్తులో మనకు చేతనైన, వీలైన కార్యక్రమాలు

చేపట్టవలసిందే. కానీ అవి అన్నీ కూడా ఉదర పోషణ కు మాత్రమే నిమిత్తము, పరిమితము చేసుకోండి.

-- మిగతా కాలాన్ని, ప్రతిభను మహాకాలుని ఆశయాలకు, గురుసత్తా చేసే రూపకల్పనకు త్రికరణశుద్ధిగా పాటు పడండి.

♣ గురుసత్తాకి ఇంకొక పేరే త్రిమూర్తి స్వరూపమైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వర స్వరూపము.

-- అదే దత్తాత్రేయ స్వరూపము.

♣ గురు అనుగ్రహము లేనిదే ఏ విద్యా లభించదు.

♣ సర్వజ్ఞుడు, సర్వవ్యాపి, సర్వ సమర్థుడు అయిన గురువే స్మర్తుగామి కూడ.

-- తలచుకుంటే ప్రత్యక్షమయ్యే ఆ గురుసత్తా యొక్క సూక్ష్మ ప్రకంపనలను పట్టుకోవటానికి తగిన వాతావర ణము ప్రస్తుతము దూరముగా ఉన్న దుర్భేధ్యమైన హిమాలయాలోనే ఉన్నది.

♣ గురు అనుగ్రహము పొందటానికి ఒక సిద్ధక్షేత్రము సాధకులకు చాలా అవసరము.

-- దాని కొరకు గురుసత్తా యొక్క అనుగ్రహాన్ని దక్షిణ భారతానికి అందిస్తోన్నటువంటి ముగ్గురు మహ నీయుల ఆధ్యాత్మిక, ప్రేమమయ శక్తిని హనుమజ్జ యంతి నాడు "స్మర్తుగామి సిద్ధక్షేత్రము"గా బీజా రోపణ చేయటము జరిగినది.

-- ఆ ముగ్గురు మహనీయులు - సొరకాయల స్వాముల వారు, శిరిడీ సాయిబాబా, వెంకయ్యస్వామి.

-- సాధకుల మనోమయకోశ నవ నిర్మాణము కొరకు మరియు అగ్ని ఉపాసన కొరకు ఒక ధుని ఏర్పాటు కూడా జరిగినది.

బీజ రూపములో ఏర్పడిన ఈ సిద్ధ క్షేత్రానికి సాధకులు వచ్చి తమ భక్తి విశ్వాసాల పెట్టుబడితో గురుసత్తా అనుగ్రహాన్ని వారి పాత్రతను బట్టి స్వీకరించటానికి దేవమాత గౌతమి ట్రస్టు తరపున ప్రతి యొక్క సాధకునికి ఆహ్వానమే.

✤ శరీరమునే దేవాలయముగా మార్చుకొమని నిర్దేశించే మన ఋషి పరంపర కార్యకలాపాలకు దక్షిణ భారతములో కాకివాయి కేంద్ర బిందువుగా "శ్రీ హంస రామ ఆశ్రమము" స్థాపించబడింది.

-- దీనిలో ముఖ్యంగా అగస్త్య, దూర్వాస, కణ్వ ఋషుల సాంప్రదాయానికి ప్రాముఖ్యత ఇవ్వబడుచున్నది.

-- దీని కొరకు సాధకుల అన్నమయ కోశ నిర్మాణానికి, తద్వారా కుండలినీ జాగరణ వైపు వెళ్ళడానికి వీలుగా పిప్పలాద ఋషి పరిశోధన ఫలితాల ఆధారంగా ఒక ఆహారశాల నిర్మాణానికి శంకుస్థాపన కూడ హనుమజ్జ యంతి నాడు జరిగినది.

✤ మహాకాలుని పిలుపుని అందుకోగలిగేటటువంటి ధీరోదాత్తులను, వారి కర్తవ్యాన్ని గుర్తించమని కోరు తున్నాను.

-- అంతేగాక శ్రీహంసరామ ఆశ్రమములో నిరంతరము మౌనము పాటిస్తు అన్వయ సాధన చేసుకోదలచిన వారు తమ స్వంత ఖర్చులతో నివాసమేర్పరచుకొన గలిగితే వారికి సుమారు 300 చ. అడుగుల స్థలము కేటాయించబడును. వివరములకు దేవమాత గౌతమి ట్రస్టు వారిని సంప్రదించవచ్చు.

**కానీ ఒక్క మాట,**

ఈ పనులు అన్నిటిలో పడి అనుగ్రహ పీఠ కార్య క్రమాలుకాని, అనుగ్రహ పీఠ స్థాపనా కార్యక్రమాలు కాని ఎట్టి పరిస్థితులలోను కుంటుపడకూడదు.

మీ నిత్య సాధనల అవధి క్రమక్రమంగా 24 గంట లకు పెరగాలి. గురుచరిత్ర పారాయణ ప్రతిరోజు జరగాలి. దీనిని ఎట్టి పరిస్థితులలోను మరవకండి.

మనమందరము ఆ మహాకాలుని చరణాలకు సమగ్ర సమర్పణ
త్రికరణ శుద్ధిగా చేసుకోగలమని ఆశిస్తూ,

మీ
శ్రీరామకృష్ణ

# యుగసంధి ప్రబోధం - 3



❋ ఋషులు ఉన్నారా లేదా?

-- నిజంగా 50,000 సంవత్సరాల వయస్సుగల వ్యక్తులు పృథ్విపై ఉన్నారా?

-- ఇతర గ్రహవాసులు నిజంగా ఉంటే మన మీద వాళ్ళకి ఉన్న ఆపేక్షకు గల కారణమేమిటి?

అనే ప్రశ్నలకు నా దగ్గర జవాబు లేదు.

❋ అందువల్ల దయచేసి పైన చెప్పిన విషయాలలోని నిజానిజాల గురించి మీరు చర్చించుకోవద్దు.

నన్ను అడగవద్దు.

ఇది కేవలము వ్యక్తిగత విశ్వాసానికి సంబంధించిన విషయము.

❋ మీరు విశ్వసించినా, విశ్వసించకపోయినా మనము చర్చించుకుంటున్న సాధనా విషయాలు శాస్త్రప్రమాణానికి, పెద్దలు చెప్పిన విభిన్న మార్గాలకు సరిపోతున్నాయో, లేదో చూసుకోండి.

-- మీరు స్వయముగా ఆలోచించుకొని మన శిబిరాలలో చర్చించుకున్న విషయాలు మీకు, కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడతాయని విశ్వసించగలిగితే, ఈ విచిత్ర క్రాంతికి మీరందరూ సహకరిస్తారని ఆశిస్తున్నాను.



ప్లాట్ నెం. 33
కెనరా టవర్స్
విజయవాడ
7.45 పి.ఎమ్., 26.7.97

మహోకాలుని ప్రియపుత్రికా, పుత్రులకు,

గత సంవత్సరంలో మొదలెట్టిన దేవమాత గౌతమి ట్రస్టు ఆధ్వర్యంలో సకల సమర్థ సద్గురువాణి విశ్వ విద్యాలయము యొక్క మొదటి సంవత్సరము కోర్సు పూర్తి అయినది. కాకువాయిలో స్మర్తుగామి సిద్ధక్షేత్రం, శ్రీ హంస రామ ఆశ్రమము స్థాపించబడ్డాయి. అన్నపూర్ణాలయము త్వరితగతితో నిర్మితమవుచున్నది.

ఇన్ని కార్యక్రమాల హడావుడిలో, సహస్రకుండీయ ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తర శత నక్షత్రపాద యజ్ఞ పరంపరలలో మన ఉద్దేశ్యాన్ని మరువకూడదు.

- పూజ్య గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య మరియు గురుసత్తా కోరిక లక్షా 25 వేల మంది వ్యక్తులు గల ఆధ్యాత్మిక ఆత్మాహుతి దళం తయారుచేయుట.

-- దీనిలో భాగంగా మనం ఏర్పరచిన ప్రతిజ్ఞా శిబిరాలలో పాలుపంచుకున్న వాళ్ళు తమ ఉత్సాహాన్ని, వేడిని కోల్పోతున్నారా అనిపిస్తోంది.

-- నిత్యము ప్రతిజ్ఞా పత్రాలు చదువుకుంటూ మీ యొక్క సర్వస్వాన్ని కాలపురుషుని చరణాలకు సమర్పించే సాహసాన్ని అభివృద్ధి చేసుకోండి.

-- అంతేకాక నెలకి ఒకసారి అయినా ఇది వరకు ఇచ్చిన నియమాలను పాటిస్తూ క్రొత్త క్రొత్త ప్రతిజ్ఞా శిబిరాలను ఏర్పరచుకుంటూ, పై గురుపూర్ణిమకు కనీసము 5 వేల మంది ఇళ్ళల్లో ఈ ప్రతిజ్ఞను తీసుకున్న వ్యక్తులను తయారుచేసే బాధ్యత మీ మీద పెడుతున్నాను.

ఇక స్థాపించబోయే అనుగ్రహ పీఠాలు ఇళ్ళల్లో కాకుండా ఒక ఆదర్శమైన దేవాలయాలుగా రూపొందించ గలిగే స్థలాలలో మాత్రమే పెడతాను. దానికి కావలసిన నియమావళి, స్థల వైశాల్యం త్వరలోనే మీకు అందజేస్తాను.

- సకల సమర్థ సద్గురువాణి విశ్వ విద్యాలయము యొక్క రెండవ సంవత్సరపు కోర్సు భారతదేశంలో ప్రపంచానికి మొత్తము శక్తినిచ్చే శ్రీ చక్ర పుణ్యక్షేత్రమైన శ్రీశైల స్థలానికి పునః ప్రాణప్రతిష్ట చేయటం.

-- దీని కొరకు రాగి రేకులు మీద గీతలు గీసుకొని చేసే శ్రీచక్ర ఉపాసకులు వలే కాక,

మన ప్రాచీన ఋషులు, తరవాత ఆది శంకరాచార్యులు దిగ్బంధనము చేసిన శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని తిరిగి ప్రాణవంతము చేయవలసిన బాధ్యత ఈ రెండవ సంవత్సరము పాఠ్యాంశమును స్వీకరించే జాగృత ఆత్మల మీద ఉన్నది.

-- ఈశ్వరీయ శక్తి రాగిరేకుల మీద, విగ్రహాలలోను ఉండదు అన్న సత్యాన్ని మరువకూడదు.

- జగద్గురు పీఠము వహించబోయే భారతమాత యొక్క అతి పవిత్ర పుణ్యక్షేత్రాలలో, మన ఆంధ్రులకే గర్వ కారణమైన శ్రీశైల పుణ్య క్షేత్రాన్ని, శ్రీచక్ర సిద్ధపీఠముగా జాగృతము చేయవలసిన బాధ్యత, దీనిని అర్థము చేసుకున్న వ్యక్తుల మీద ఆధారపడి ఉంటుంది.

-- ఈ బృహత్ కార్యానికి ఒక వైపు జనశక్తి, రెండవవైపు ఆధ్యాత్మిక శక్తి చాలా అవసరమవుతాయి.

దీనికి మొదటి ప్రయత్నముగా శ్రీశైలానికి తూర్పు ద్వారమైన త్రిపురాంతక పుణ్యక్షేత్రము నుంచి బయలుదేరి గురుపూర్ణిమకు సుమారు 5 వేల మందితో గురు చరణాలకు నివాళులు అర్పించి, జ్యోతిర్లింగము, శక్తిపీఠము కలసి ఉన్నటువంటి శివ - శక్తి క్షేత్రమైన మల్లికార్జున భ్రమరాంబికలను దర్శించి, చంద్రకళలో పాడ్యమి యొక్క "కామేశ్వరి' - నిత్యలో చాలా తక్కువ మందికి తెలిసిన

అతి కష్ట సాధ్యమైన స్థలములో ఉన్న ఇష్టకామేశ్వరీ దేవి దర్శనము చేసుకొనుట జరిగినది.

ఇదే కార్యక్రమాన్ని పశ్చిమ ద్వారమైన ఆలంపూరు, ఉత్తర ద్వారమైన ఉమామహేశ్వరము, దక్షిణ ద్వారమైన (సిద్ధవటము)లో చేయవలసి ఉన్నది. అంతేకాక తూర్పు ద్వారమైన త్రిపురాంతకాన్ని ఒక ప్రసిద్ధ సిద్ధక్షేత్రముగా మలచుటకు కావలసిన ఆధ్యాత్మిక వాతావరణాన్ని నిర్మించ టానికి మొదటి ప్రయత్నముగా ఒక త్రిరాత్రి సాధన ఆగస్టు 7 రాత్రి నుంచి 10 మధ్యాహ్నం వరకు జరపటానికి ప్రయ త్నాలు జరుగుచున్నాయి.

ఇలాంటి కార్యక్రమాలే ప్రతి నెల ప్రతి పౌర్ణమికి 4 ద్వారాలలో జరుగుచూ శ్రీశైలానికి భవిష్యత్తులో ఉండ బోయే అత్యద్భుతమైన ప్రాభవానికి మన అందరి సమిష్టి కృషి శ్రీచక్రసాధన అనే పేరుతో మీకు అందిస్తోన్న సకల సమర్థ సద్గురువాణి యొక్క 2వ సంవత్సర కార్యక్రమం.

పైన ఇచ్చినది ద్వితీయ సంవత్సరము యొక్క ప్రాక్టికల్స్ మాత్రమే. సిద్ధాంతపరమైన, వ్యక్తిగత సాధనలు కొంచెము క్లిష్టంగా ఉన్నప్పటికి మీరందరూ మాత్రమే కాక ఇంకా చాలా మందిని ఈ సాధన చేయమని ప్రేరణ ఇస్తారని ఆశిస్తున్నాను. వీటి వివరాలు శ్రావణ పౌర్ణమి నాటికి మీకు అందజేస్తాను.

ఈలోగా మొదటి సంవత్సరపు పాఠ్యాంశములో మీరు వదిలి వేసిన, మీరు చేయని కార్యక్రమాలేమైనా ఉంటే వాటిని త్వరగా నేర్చుకోమని కోరుతున్నాను.

ఈ బృహత్తర కార్యక్రమాలలో త్రికరణ శుద్ధిగా మీ సహాయ సహకారాలు
నిరంతరము గురుసత్తాకు లభిస్తాయని ఆశిస్తూ,
ఇంతటి సదవకాశాన్ని మీరు వదులుకోరని ఆశిస్తూ,

మీ
శ్రీరామకృష్ణ

*********



సుకృతావిల్లా
50, వేణుగోపాల నగర్
గుంటూరు - 7
7.10 పి.ఎమ్., 21.8.97

ప్రియమైన సాయుధధారులైన మిత్రులారా!

చాలామంది లక్ష్యశుద్ధిని ఏమాత్రము లెక్క చేయ కుండానే భూమి మీద జీవితాలను సాగిస్తున్నారు.

1997 - 2000 సంవత్సర కాలముల సంక్లిష్టతను, ప్రాముఖ్యాన్ని గురించి అలుపు లేకుండా ఆధ్యాత్మికవేత్తలు, జ్యోతిష్కులు, మేధావులు, బుధజనులు, ఋషులు, ఏక కంఠముతో చెప్తున్నారు.

- మనలో చాలా మందిమి "ఈ భూమిని పవిత్ర గ్రహం గా మారుస్తామని" మన స్వగురువులకు ప్రమాణం చేసి ఈ భువిపై జన్మించాము.
- ఈనాటి ఈ సంక్లిష్ట సమయంలో భౌతిక శరీరాన్ని పొందేందుకు మన లక్ష్య సాధనకు సరిపడిన సామర్థ్యం కలిగిన భాగస్వాములను, తల్లితండ్రులను మనమే ఎన్నుకుని జన్మించాము.
- -- అందువలన అసంకల్పితముగా అదే గర్భములో జన్మించినవారు మన ప్రమేయము లేకుండానే మనకు సోదర సోదరీలు అయి మన ఆదరణను కోరుకుంటున్నారు.
- అయితే మనం భూమిపై అవతరించుటకు కారణ

భూతుడైన గురువుకు తప్ప ఇంకెవరికి మన సమయము, సంపద, సామర్థ్యము మొదలుగా గల అన్నిటి మీద హక్కు లేదనే విషయాన్ని మనం తప్పక గుర్తుంచుకోవాలి.

-- కానీ కుటుంబములో, సమాజములో జీవిస్తున్నాము కనుక ఆ వత్తిడితో నిస్సహాయముగా కర్మలు చేయు స్వభావమునకు లోబడతాం.

-- సహజముగా ఏది అసంభవమో దానిని సాధించ ప్రయత్నిస్తుంటాము.

ౕ చివరిగా, హెచ్చరికగా లేదా సందేశముగా నేను తిరిగి తిరిగి పదే పదే చెప్పేదేమిటంటే,

"మీరు మీ స్వంత అవసరాలు, సమస్యలు, అనుకూలతలు, బంధుత్వాలు అన్నీ మరచిపోయి మహాకాలుని, అతని ప్రతినిధులైన సప్త ఋషుల (సూర్యుని ఏడు కిరణాలు) ప్రతినిధులుగా వారి లక్ష్యమార్గంలో మనసా, వాచా, కర్మణా దూకండి!"

❋ "మిత్రులారా!
మీకు భౌతిక, మానసిక మరియు సామాజిక సమస్యలెన్ని సంభవించినప్పటికి ఈ క్రింది విధులను కచ్చితంగా పాటించండి."
ఇది నేను మీకందరకు చేసే విన్నపము.

① మీ కాళ్ళ మీద మీరు నిలబడేందుకు సంపాదించే ప్రయత్నం చేయండి.

-- కుటుంబము లేదా సమాజము మీద ఆధారపడి జీవించకండి.

-- న్యాయబద్ధమైన సంపాదన ఏదైనా ఫరవాలేదు.

-- అయితే మీరు సంపాదించేది మీ గురువుల పని చేయుటకు వలసిన మీ శరీర పోషణకు అనేది గుర్తుంచుకోండి.

-- ఏ విధమైన బంధాలు, ఆవేశాలు మీ లక్ష్యాన్ని ఆటంకపరిచేవి కాకుండా చూసుకోండి.

② "ప్రతి రాత్రి మరణం, ప్రతి ఉదయం క్రొత్త జన్మ" అనే గురువుల సందేశాన్ని గుర్తుంచుకోండి.

-- నిద్రకు ఉపక్రమించునపుడు ఆ రోజు చేసిన అన్ని మంచి చెడుల గురించి మననం చేసుకోండి. చేసిన చెడు కర్మల గురించి పశ్చాత్తాపము చెంది తిరిగి ఆ తప్పులు చేయమని గురువుతో చెప్పుకోండి.

-- అలాగే నిద్రలేచి కళ్ళు తెరవగానే ఆ రోజు చేయవలసిన పనులు గురించి వేగంగా ఒకసారి మననం చేసుకోండి.

-- ఈ విషయాల గురించి నేను ఇంతకు ముందే మీకు అనేకసార్లు వ్రాశాను మరియు చర్చించాను. వాటిని తిరిగి ఒకసారి వివరాల కొరకు చూచుకోండి.

③ మీ స్వంత అనుకూలతలు, పరిస్థితులు ఎలా ఉన్నా, మీరు తప్పని సరిగా కనీసం రోజూ 6 గంటలు సాధన చేసేటట్లుగా ప్లాన్ చేసుకోండి.

-- ఎలా, ఏ విధమైన సాధనలు చేయాలనేది మీ ఇష్టం.

④ నేను మీకు ఒక గ్రూప్‌గా ఏర్పడండి అని పదే పదే సలహా ఇస్తున్నాను.

-- అయితే దురదృష్టమేమంటే,
నేడు ఈ గ్రూపులు కార్యసాధనకంటే విఘాతానికి ఉపయోగపడుతున్నాయని నాకు అర్థం అయింది.

-- అందుకని గుర్తుంచుకోండి,
ఆ గ్రూపులు ప్రేమలో నుండి పుట్టుకురావాలి.
అహంకారం నుండి కాదు.

-- మీలో ఒక్కొక్కరూ అవసరమైనపుడు లక్ష్యం కొరకు ప్రాణాలర్పించగల 108 మంది సాధకులతో ఒక గ్రూప్‌ను తయారుచేయగలిగితే చాలా ఆనందిస్తాను.

-- ఈ పత్రిక చదువుచున్న ఓ మిత్రుడా !
నీవు ఒక మాసంలో దీనిని సాధించగలవా?

⑤ పదే పదే నేను మీకు చెప్పేదేమిటంటే, జీవితంలో ఆధ్యాత్మిక సాధన అనేది తప్పనిసరిగా ఉండాలి.

-- అది జీవితాలను ప్రకాశవంతం చేస్తుంది.

-- సూర్యుడు (గాయత్రి), చంద్రుడు (షోడశి) కలసిపోయినపుడు తిరిగి అగ్నివిద్య (యజ్ఞవిద్య లేదా ధుని) ఆవిర్భవిస్తుంది.


మీ అహంకారాన్ని, భౌతిక కోరికలను మరచిపోయి ఈ సవాల్‌ను అందుకోండి.

మిమ్మల్ని "భారతదేశాన్ని తిరిగి జగద్గురు పీఠముపై కెక్కించే పనికి సహకరించమని" కన్నీటితో అర్థిస్తున్న ఋషులను గమనించండి.

మనం మన పాత్రలను నిర్వహించినా, నిర్వహించకున్నా, భారతదేశం తిరిగి జగద్గురు పీఠాన్ని అధిరోహించి తీరుతుంది.

రండి, చేతులు కలపండి!
మనసులో లక్ష్యాన్ని గురించి సదా మననం చేయండి.
ఆ మననమే లక్ష్యసాధనా మార్గమవుతుంది.
ఇదే నా ప్రగాఢమైన కోరిక !

మీ
శ్రీరామకృష్ణ



సుకృతావిల్లా
50, వేణుగోపాల నగర్
గుంటూరు - 6
సెప్టెంబరు 1997

ప్రియమైన సాయుధధారులైన మిత్రులారా!

కాలచక్రము తన పనిలో తాను నిరంతరము నిర్విరామంగా మన యొక్క పరిస్థితులను గమనించకుండా తిరిగిపోతూనే ఉంది.

మాఘమాసములో గురుసత్తా ముందు మన మందరము ఒక ప్రతిజ్ఞ తీసుకొని ఉన్నాము.

- ఆ ప్రతిజ్ఞలో 12 మంది వ్యక్తుల సాధనా విధానాలను మన నిత్య జీవితములో ఉపయోగించుకుని, మన యొక్క సమిష్టి కృషి వలన పృథ్వీ మాతకు సంబంధించినంత వరకు అతి త్వరలో ఆమె తీసుకొనబోవుచున్న దీక్షకు ఆమె పుత్రులుగా మనము వ్యక్తిగతంగా మరియు సామూహికంగా చేయవలసిన సాధనములు, క్రియాకలాపాలు, పండుగలు ఒక క్రమపద్ధతిలో వేసుకొని నిర్వర్తించవలసి ఉంటుంది.
- దాని కొరకు మీ నెత్తురు యొక్క చివరి బిందువు వరకు మీరు సాధనలలో అర్పించవలసి ఉంటుంది.

***కానీ ఒక విషయం మాత్రము గుర్తుంచుకోండి,***

మీ వ్యక్తిగత మరియు కుటుంబ / ఉద్యోగ బాధ్యతలను పరిపూర్ణంగా నిర్వహించగలిగితేనే మహాకాలుడు మీకు ఇచ్చే ఈ అద్భుత అవకాశములో పాలుపంచుకోవటానికి స్వీకృతి లభిస్తుంది.

- మీ వ్యక్తిగత, కుటుంబ / ఉద్యోగ బాధ్యతలను పరిపూర్ణంగా నిర్వహిస్తూ,

-- మిగతా సమయమంతా, వీలయితే నిద్రను కూడా మానుకొని ఒక క్రమబద్ధమైన లక్ష్యశుద్ధి కలిగిన వ్యక్తిగత, సామూహిక సాధనా విధానాలను తక్షణమే అమలు పరచండి.

✧ 'యుగసైనికులు' అని పేరు పెట్టుకున్న మనలో నిజంగా సైనిక స్వభావము అభివృద్ధి చేసుకొనదలిస్తే, 7.10.97 లోపల మీ బయోడేటా నాకు పంపించండి. దానిలో ఉండవలసిన వివరాలు ఈ దిగువ క్రమంలో ఉండాలి.

① పేరు

② గోత్రము

③ పుట్టిన తేదీ

④ మీరు స్వీకరించిన గురువుల పేర్లు

⑤ వ్యక్తిగత, కుటుంబ బాధ్యతల వివరాలు, లక్ష్యాలు (వాటిని ప్రతిరోజూ ఏ విధమైనటువంటి ప్రణాళికలు వేసుకొని, ఎంత కాలములో సాధించదలచుకున్నారో వివరంగా వ్రాయండి.

-- ఉదాహరణకు వ్యక్తిగతంగా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవటానికి కాయక, వాచక, మానసిక ఆరోగ్యాలకు ఏమి చేయదలచుకున్నారు?

-- కుటుంబములో పెళ్ళిళ్ళు, పిల్లల చదువుల కొరకు ఆర్థికముగా మరియు విద్యాపరంగా ఏమి చేయదలచుకున్నారు?

-- తల్లిదండ్రులు, రక్తసంబంధీకుల గురించి మీరు ఏవైనా ఆలోచిస్తూ వుండి వుంటే, దాని కొరకు మీరు ఏమి చేయదలచుకున్నారు?)

⑥ పైన పాయింట్ల గురించి ప్రతిరోజు మీరు ఉద్యోగం చేసే టైము కాకుండా 5 గంటల వరకు వినియోగించిన తరువాత మాత్రమే ఈ పాయింటుకు రండి.

-- ఇక్కడ గురుచరిత్రలు చదివి, వారి ప్రణాళికలో మీరు విశ్వప్రణాళికలో భాగంగా ప్రతిరోజు 4 గంటలకు తక్కువ కాకుండా చేస్తోన్న వ్యక్తిగత, సామూహిక సాధనలు, తద్వారా ఏ లక్ష్యాన్ని సాధించబోతున్నారో సుస్పష్టముగా వ్రాయండి.

-- ఇటువంటి వారు 7.10.97 లోపల తమ జీవితాలను పైన ఇచ్చిన బయోడేటా పరంగా క్రమపద్ధతిలో పెట్టుకోండి.

✧ 'మహాష్టమి' నాడు అర్ధరాత్రి 12 గంటలకు గురుస్పర్శ లభిస్తుంది.

ఎక్కడ ఉన్నవారు అక్కడ ఆ రోజు అనగా రానున్న 'మహాష్టమి' (9.10.97) రాత్రి 12 గంటలకు సమావేశమై, (వీలయినవాళ్ళు అహోబిలంలో జరగనున్న సాధనా శిబిరమునకు ఆ రోజుకు రావచ్చు.) యుగ సైనికులుగా గురుస్పర్శకు ప్రతిధ్వనిగా ప్రతిజ్ఞ తీసుకున్న వ్యక్తులు గురువుల చేతిలో యంత్రంగా మారి,

-- తమ తనువులను, మనస్సులను, ధనమును, ప్రతిభను, పూర్తిగా గురువుకి సమర్పించి,

-- ఇంక చనిపోయేంత వరకు గురువు యొక్క ప్రణాళికలే అతని పూపిరి కావాలి.

✧ ఇక్కడ వాడిన పదాలను గమనించండి. గురువు అనలేదు. గురువు యొక్క ప్రణాళిక అన్నాము.

✧ ఒక విశిష్ట కాల అవధిలో ఆది గురువు యొక్క ప్రణాళిక <u>కొన్ని కోట్ల సంవత్సరాల ముందే</u> ప్రతి చిన్న విషయముతో సహా పరిపూర్ణంగా, వివరముగా నిర్ణయించబడి ఉంటుంది.

-- అందుకే ఈ మహా ప్రణాళికలో, మహాభారత నిర్మాణంలో పాలుపంచుకునే వ్యక్తులు హనుమంతుడు, అర్జునుడు స్థాయిలో ఉంటూ కూడా నిమిత్త మాత్రులే అవుతారు.

ఈ 'దుర్గాష్టమి' 9.10.97 నుంచి మనము వ్యక్తిగతముగా కానీ, సామూహికముగా కానీ చేసే ప్రతి కార్యక్రమము పరస్పరము ఒకదాని మీద ఒకటి పూర్తిగా ఆధారపడి, వ్యక్తి మరియు కొంతమంది వ్యక్తులు చేసే విభిన్న ప్రయత్నాలు ఎల్లప్పుడూ ఆదిగురువు యొక్క లక్ష్య ప్రాప్తి కొరకే అన్నది నిరంతరము గుర్తుంచుకోవాలి.

ఆ మహా లక్ష్యసిద్ధి కొరకు ఒక్కొక్క యుగ సైనికుడు ఎక్కడెక్కడ ఎంత మందితో కలిసి ఏ విధమైన కార్యక్రమాలు చేపట్టాలో త్వరలోనే మీకు పంపిస్తాను.

✧ కానీ యుగసైనికుడిగా 'నమోదు' కాదలచుకున్న వాళ్ళు ఇవ్వబడిన ప్రణాళికను ఎటువంటి వ్యక్తిగతమైన, కుటుంబపరమైన, ఉద్యోగపరమైన సాకుల్ట్

అడ్డంకులు వచ్చినా, నిర్వర్తించగలిగే మానసిక సాహసము ఉండాలి.

-- అటువంటి వాళ్ళు మాత్రమే నాకు మీ యొక్క "యుగ సైనికుడిగా మారతాను" అనే "ఆవేదనా" పత్రాన్ని పంపించండి.

✧ ఇది మీ భౌతిక సుఖాలను పెంచటానికి షార్ట్‌కట్ అని మాత్రము ఎట్టి పరిస్థితులలోను అనుకోకండి.

-- దీని కొరకు మీరు చేయబోయే త్యాగాలను, బలిదానాలను లిస్టువేసుకొని గొప్పగా చెప్పుకోవద్దు.

-- గురువు యొక్క ఆచరణాలకు మీ జీవితాన్ని నివేదించారు. అంతే సత్యము.

ఏమి అవుతుందో?
ఎలా జరుగుతుందో?
ఎక్కడికి చేరుకుంటామో?
నాకు, మీకు ఆ విషయాలు అనవసరము.

✧ 9.10.97 'దుర్గాష్టమి' తరువాత ఈ సూక్ష్మ మహాభారతంలో మనము పూర్తిగా నిమగ్నమై ఉంటాము.

-- కనుక ఎవరికి ఏ విధమైనటువంటి భౌతిక, ఆర్థిక, శారీరక, మానసిక కష్టాలు ఉన్నా,

-- 'కాకివాయి' లోని స్మర్తుగామి సిద్ధక్షేత్రములో గల ధుని వద్ద 'గురుచరిత్ర' ను పారాయణ చేస్తూ 3 రాత్రులు గడిపితే తప్పక ఉపశాంతి లభిస్తుంది.

-- దాని కొరకు ఎవరూ నా వద్దకు రానవసరము లేదు.

-- దయచేసి దీన్ని గమనించ ప్రార్థన.
నాకు ఉత్తరాలు కూడా వ్రాయనక్కరలేదు.

✧ 'స్మర్తుగామి' సిద్ధక్షేత్రానికి వ్యక్తిగతముగా వెళ్ళలేని వాళ్ళు రిప్లయ్ పెయిడ్ కవరు పెట్టి మీ సమస్యలను వివరంగా C/o. స్మర్తుగామి సిద్ధక్షేత్రము, కాకివాయి (పోస్ట్), వయా కలువాయి, నెల్లూరు జిల్లా. పిన్ 524 343 అను చిరునామాకు వ్రాసి,

-- మూడు రోజులపాటు కేవలము ద్రవాహారాన్ని స్వీకరిస్తూ, గురుచరిత్ర పారాయణ మీరున్న చోటనే చేయండి.

-- సర్వజ్ఞుడు, సర్వసమర్థుడు, సర్వవ్యాపి అయిన ఆ గురుసత్తా తప్పక మీకు దారి చూపిస్తుంది.

✧ కేవలము ఆ గురువు యొక్క విశ్వప్రణాళికను లక్ష్యముగా పెట్టుకున్న వ్యక్తులు మాత్రమే, ఆ ప్రణాళిక వివరాలు తెలుసుకొనుటకు మాత్రమే నన్ను సంప్రదించండి.

9.10.97 తరవాత ఎట్టి పరిస్థితులలో అయినా వ్యక్తిగత సమస్యలకు మీరూ, మీకు చేతనైనంతగా యితరులకు తెలిపి, వారూ కాకివాయిలోని స్మర్తుగామి సిద్ధక్షేత్రాన్ని, ధునిని ఉపయోగించుకోండి.

ఈ సిద్ధక్షేత్రములో మీకు వచ్చిన అనుభవాలను పదిమందికి తెలుపుతూ వారిని కూడా ఈ సిద్ధక్షేత్రాన్ని ఉపయోగించుకోమని ప్రేరణనిస్తూ, మీ అనుభవ వివరాలను మీకు నచ్చిన పత్రికకు పంపించుకోవచ్చును.

యుగసైనికులను ఆహ్వానిస్తూ,
అనేక జన్మల మన బంధము ఒక సుశిక్షిత సైనిక వాహినిగా రూపుదాలుస్తుందని ఆశిస్తూ,

మీ
శ్రీరామకృష్ణ

P.S. : - శ్రీ హంస రామ ఆశ్రమానికి, స్మర్తుగామి సిద్ధక్షేత్రానికి సంబంధము లేదు.
- స్మర్తుగామి క్షేత్రము ప్రపంచములోని వ్యక్తుల సమస్యలు తీర్చటానికి ఉపయోగించుకోండి.
- శ్రీ హంస రామ ఆశ్రమము యుగసైనికులకు ప్రశిక్షణ ఇచ్చే మిలటరీ ట్రైనింగ్ సెంటర్‌గా మాత్రమే ఉంటుంది.
- ఎట్టి పరిస్థితులలోనూ అనుమతి లేనిదే ఆశ్రమములోనికి ప్రవేశము ఉండదు.
- వారు ఎవరైనా సరే అనుమతి కొరకు నన్ను సంప్రదించండి.



సుకృతవిల్లా
50, వేణుగోపాల్ నగర్
గుంటూరు- 4
14-10-97

## (R.K. జన్మదిన సందేశం)

ప్రియమైన సాయుధధారులైన మిత్రులారా,

గత 3, 4 సంవత్సరాల నుండి ఆధ్యాత్మికతలో తీవ్రమైన, సంచలనాత్మకమైన మార్పు తీసుకురావాలని ఋషుల కోరిక. ఆ మార్పుకి ఈ రోజు నుండి నూరుశాతము కలసివస్తామనే వాళ్ళకు స్వాగతం.

అలాంటి వాళ్ళు మాత్రమే నా వద్దకు రండి.

✥ అలా అని భౌతికమైన కోరికలతో నిండి వున్న వాళ్ళను వదలివేస్తున్నాను అని కాదు. వారికి కూడా ఏర్పాట్లు చేసి వుంచాను. అదే సిద్ధ క్షేత్రము.

-- దానిని వుపయోగించుకుంటూ మీ భౌతికావసరాలను తీర్చుకోండి.

✥ భారతదేశం జగద్గురు పీఠాన్ని అధిష్ఠించి తీరుతుంది.

-- ఎప్పుడు? వశిష్ఠుడు, విశ్వామిత్రుడు, జమదగ్ని, భరద్వాజుడు లాంటి సత్ సాధక గురువు లభించి నపుడు. ఇలాంటి వారి వలననే భారతదేశం తిరిగి జగద్గురు పీఠాన్ని అధిరోహించుతుంది.

✥ మరి ఆ స్థాయికి వెళ్ళాలంటే 'ఓం భూర్భువఃస్వః' అని మంత్రం జపించినంతనే కాదు.
దాన్ని అధ్యయనం చేయాలి.

-- బెనారస్ హిందూ యూనివర్శిటీని చూసినంతనే డిగ్రీ రాదు. దానిలో చేరాలి, చదవాలి, పరీక్ష వ్రాయాలి, పాస్ అవ్వాలి. అప్పుడు వస్తుంది డిగ్రీ.

✥ దాని కొరకే 1, 2, 3 ఇలా అనేక జన్మలుగా గురువులతో జన్మిస్తూ వారితో కలసి పనిచేస్తూ వస్తున్నాము.

-- ఈ జన్మలో శ్రీరామశర్మ ఆచార్య, అంతకు ముందు జన్మలలో సి.వి.వి., బ్లావెట్స్కీ, లాహిరీ మహాశయ ఇలా అనేక మంది గురువులతో కలసి పనిచేశాం.

✥ రాముని సంపర్కానికి ముందటి హనుమంతుడ్ని చూడండి.

-- చిన్ననాడే అన్నీ నేర్చుకున్నాడు. సాక్షాత్తు సూర్య భగవానుని నుండే విద్యలు నేర్చాడు.

-- కానీ భౌతిక జీవితం ఎలా వుంది? ఉండటానికి ఇల్లు లేదు. వాలి భయంతో ఎక్కడో ఋష్యమూక పర్వతం మీద తల దాచుకోవలసి వచ్చింది.

-- రాముడు వచ్చాడు. అంతే, అంతా మారిపోయింది.

ఉదాహరణకు మిలటరీలో చేరితే మిషన్ గన్ ఇస్తారు. అది యుద్ధంలో ఉపయోగిస్తే వీరుడు అంటారు. అదే ఏ శంకర్‌విలాస్ సెంటర్‌కో వెళ్ళి అక్కడ మనకు గిట్టని వాళ్ళను కాల్చి పారేస్తే పిచ్చివాడంటారు.

✥ అలాగే ఎన్ని అస్త్ర, శస్త్రాలున్నా 'గురువు' అనగా రాముడు వచ్చేంత వరకూ హనుమంతుడు ఏమీ చేతగానివాడిలా వుండవలసి వచ్చింది.

✥ ప్రతి జన్మలో మనం చేసే తప్పు ఒకటుంది.
అది, మన జీవితంలో చాలా తక్కువ సమయము ఆధ్యాత్మికతకు ఇస్తున్నాము.

-- అందరి గురువుల కార్యక్రమాలు చేసాము. అయినా లక్ష్యం సరిగా లేదు.

ఈ రోజు లక్ష్యం గురించి వివరించడానికి ప్రయత్నం చేస్తాను.

- శిరిడీ సాయి, రామకృష్ణ పరమహంస, బ్లావెట్స్కీ, అరవిందో, లాహిరీ వేరనే వారికి లక్ష్యం అర్థం కాలేదు అని అర్థం. 3 సంవత్సరాల B.Sc. కే అనేకమంది గురువులు ఉంటారు.

-- అలాగే ఈ 12 మంది గురువుల పని చేస్తేనే లక్ష్యం అర్థం అవుతుంది.

- ఇక నుండి నా నుండి గైడెన్స్ ఉండదు. ఆర్డర్ మాత్రమే ఉంటుంది. ఇది ఓ మహాప్రస్థానం.

-- మొన్న అహోబిలం కొండ ఎక్కారుకదా! అలాగే మీరు అత్యున్నత శిఖరాలను ఆధ్యాత్మికతలో ఎక్కాలి. పడకుండా ఉండటానికి ప్రయత్నం చేయాలి.

ఈ ప్రయత్నంలో భౌతికమైన అనేక సమస్యలు ఎదురుకావచ్చు. ఏ సమస్య అయినా 'స్మర్తుగామి సిద్ధ క్షేత్రానికి' లెటర్ వ్రాయండి. అక్కడ మీ లెటర్స్ ధునిలో వేస్తారు. ముగ్గురు మహాత్ములు ఉన్నారు. వాళ్ళ శాయ శక్తులా మీ అందరి కోరికలు తీర్చేందుకు సిద్ధంగా ఉన్నారు.

- వారి ఆశీస్సులు మీరడిగిన అన్ని కోరికలు తీర్చలేవు. మీ కోరిక సమంజసమైనదై ఉండాలి.

ఒకసారి సభలో అక్బరు,
"నేను ఎవరు ఏది కోరినా తీర్చగలను" అన్నాడట.

అప్పుడు బీర్బల్,
"పాదుషాజీ! మీరు గొప్పవారు. ఎవరి కోర్కెనైనా తీర్చ గలరు. కానీ చిన్న పిల్లల కోరికలు తీర్చలేరు" అన్నాడట.

అక్బర్ 'ఆ! ఇంత గొప్పవాడిని చిన్నపిల్లల కోరికలు తీర్చలేనా' అని ఆలోచించి, "సరే బీర్బల్! నువ్వే చిన్న పిల్ల వాడివి అనుకొని కోరికలు కోరు, నేను తీరుస్తాను" అన్నాడు.

బీర్బల్ సరే అని "నాకు ఒక చిన్న సీసా కావాలి" అన్నాడు. అక్బరు నవ్వుకొని ఓ చిన్న సీసా తెప్పించాడు.

బీర్బల్ మరలా 'ఓ పెద్ద ఏనుగు కావాలి' అన్నాడు. అక్బరు ఈసారి కొంచెం పెద్ద కోరికే అనుకొని ఉన్న వాటిలో పెద్ద ఏనుగుని తెప్పించాడు.

అప్పుడు బీర్బల్ "ఆ పెద్ద ఏనుగుని ఈ చిన్న సీసాలో పెట్టండి" అన్నాడు.

- అదిగో అలా ఉండకూడదు కోరికలు. పెద్దవారు చిన్నపిల్లల్లా కోరికలు కోరకూడదు.

-- పెద్ద మనసుతో రంగంలోకి దూకండి.

ఈ సంవత్సరము విజయదశమి నుండి ఒకే కోరిక కోరదాము. "గురువుని నీకేం కావాలని" అడుగుదాము.

- యుగయుగాలుగా, తరతరాలుగా మనం మనకేమి కావాలో అదే గురువుని అడుగుతున్నాము.

-- కానీ ఈనాడు ఆయనకేమి కావాలో అడిగి, ఆయనకు రెస్టు యిద్దాము.

5000 సంవత్సరముల నుండి గురువులందరూ కష్టపడుతున్నారు. వాళ్ళంత మనం చేయలేము. ఒకటి మాత్రం నిజం, మనం చేసేవి వాళ్ళకు విలువైనవే.

గురువుల పని చేస్తున్నాంకదా అని వ్యక్తిగత, కుటుంబ బాధ్యతలు మరచిపోకూడదు. కనీసం రోజుకు 5 గంటల వ్యక్తిగత సాధన చేయండి.

- ఈ 12 మంది గురువుల సాధన మన జీవితంలో కని పించాలి.

-- మనం కూడా ఆ గురువుల స్థితికి వెళ్ళి కొంతమంది బాధ్యతల్ని మోయగలగాలి. వ్యక్తిగత సాధనలైనప్పటికి అవి సమాజానికి ఉపయోగపడతాయి.

మిలటరీవారికి గన్ ఆపరేషన్, టాంకర్స్, బాంబర్స్ వీటన్నిటిలో వ్యక్తిగతంగానే సాధనలు నేర్పుతారు. కానీ అవసరమైనప్పుడు అతడు సమాజం కోసం ఈ విద్యలను ఉపయోగిస్తాడు.

- ఈ సాధనలో భాగంగా మన జీవితంలోని అన్ని పరిస్థి తులు అనుకూలంగా మారవచ్చు.

-- కానీ వాటికోసం మనం సాధనలు చేయం. గురువుల లక్ష్యసిద్ధికోసం సాధనలు చేస్తాము. పెద్ద మనస్సు అంటామే, ఆ స్థాయికి చెందిన సాధనలు చేస్తాము.

- ఇక నుండి నెలనెలా సాధనలు మారుస్తాను. రోజుకు 6 గంటలు సాధనలు చేయాల్సి ఉంటుంది. ఇది ఏ గురువు కార్యక్రమం అయినా కావచ్చు.

ఈ 3 సంవత్సరాలు ఒక తరంగం తరవాత మరొక తరంగంలా కార్యక్రమాలు ఇవ్వబడతాయి.

భారతదేశాన్ని తిరిగి జగద్గురు పీఠంపై కూర్చో పెట్టేందుకు ఈ సాధనలు అన్నీ ఇస్తున్నాం. ఈ కార్యక్రమాలలో భాగంగా అనేక స్థలాలు దర్శిస్తాం.

దర్శించటమంటే అక్కడ ఉన్న భౌతిక కట్టడాలు కాదు. అక్కడ ఎవరు తపస్సు చేశారు? అక్కడ ఉన్న దివ్యశక్తులేవి? ఆ స్థల ప్రభావమేమిటి? ఇవి తెలుసుకునేందుకు ఆ ప్రదేశాలను సందర్శించాలి.

ఈ కార్యక్రమం అనుసరించి వచ్చే జనవరిలో దత్త క్షేత్రాల తపస్సుకై వెళుతున్నాం. అందరూ అందుకు సన్నద్ధం కండి. "వీలులేదు మాస్టారు, టైం లేదు మాస్టారు" అంటారా, అనండి. కానీ మేం మాత్రం ఆగం. వెళ్ళివస్తాము.

అందుకుగాను దత్త చరిత్ర బాగా చదవండి. ఈ దత్తక్షేత్రాల బ్యాక్‌గ్రౌండ్ పూర్తిగా తెలిపే పుస్తకాలు చదవండి. 'దత్తచరిత్రలలో గణపతి సచ్చిదానంద యొక్క దత్తదర్శనం' పుస్తకము పరవాలేదు. అంతకన్నా ఇంకా మంచిది దొరికితే వానిని చదవండి. ఇక భరద్వాజ్‌గారి గురుచరిత్ర చదవండి.

ఇది రోజూ రెండు గంటల సాధన కావాలి. ఈ రెండు పుస్తకాలే కాక రిఫరెన్స్ కోసం అవసరమైన అనేక పుస్తకాలు కూడా చదవండి. రేపు జనవరిలో సంక్రాంతికి దత్తక్షేత్రాలకి వెళుతున్నాము గదా! అక్కడకు వెళ్ళి ఏం చూడాలో, ఏం చూడదలచుకున్నారో ముందే తెలియాలి. అలా సన్నద్ధం కండి.

గురువు అంటే దత్తాత్రేయుడు. కానీ, ఇక్కడ మన మానసిక తలాన్ని ఏ విధంగా కరెక్ట్ చేసుకోవాలి అంటే, 'పంకజం' అంటే బురదలో పుట్టింది అని. కానీ పంకజం అంటే మనకు బురద గుర్తురాదు. చాలా అందమైన ఒక పుష్పము అని గుర్తువస్తుంది. అలాగే దత్తాత్రేయుడు అంటే మూడు తలలున్న, ఆరుచేతులున్నాయనే మూర్తిగా కాక సంపూర్ణ గురుసత్తాకి ప్రతీక అనే యాంగిల్లో అర్థం చేసుకోవాలి. కనుక గురుతత్వాన్ని అర్థం చేసుకోవటానికి నవంబరు మొదటి వారంలో సాధనలిస్తున్నాము.

మీరు యుగసైనికులు అవునో కాదో మీ సాధన తెలియజేస్తుంది. రోజుకు 2 గంటలు దత్త సాధనకి ఇస్తున్నాం కనుక ఇంకా 4 గంటలు సాధనలు చేయండి.

- ✣ "మేము సాధనలు చేస్తున్నాం కనుక గురువే అన్ని పనులు చేయాలి!" అంటే,
- -- ఇంక వాళ్ళేం సైనికులు? సైనికులై యథాశక్తి ఎంత సాధన చేయగలిగితే, అంత చేయండి.
- -- సాధన, సాధన, సాధన. No more lectures.
- ✣ కానీ మీరు ఇంత తీవ్ర సాధనలు చేస్తున్నారని ఇంట్లో వాళ్ళకు కూడా తెలియకూడదు.

తెలిస్తే మీరు సాధకులు కారు. సాధనలు చేస్తున్నాం కనుక ఇంట్లో వాళ్ళ అవసరాలు చూడం, ధ్యానం చేస్తున్నాను కనుక టీ.వీ. ఆపేయండి అంటే, అది సరిగాదు.

RAW ఇన్‌స్టిట్యూట్‌లోని సీక్రెట్ ఏజంట్స్‌లా మీరు కూడా గురువుకు రహస్య సాధక ఏజంట్స్‌లా పనిచేయాలి.

మీరు సాధనలు తీవ్రతరం చేస్తారని,
జనవరిలో దత్తక్షేత్రాలకి వెళ్ళేందుకు అర్హత సాధిస్తారనీ ఆశిస్తూ,

మీ
శ్రీరామకృష్ణ

P.S. : నాకు ఉన్న సమయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా నా టైంటేబుల్ ప్రకారం నాకు ఎవరు ఫోన్ చేయదలచుకున్నా క్రింద తెలియజేసిన సమయాలలో మాత్రమే చేయండి. విధిగా పాటించండి.

ఉదయం 7.15 ని॥ నుండి 8.15 ని॥ వరకు, సాయంత్రం 6.45 ని॥ నుండి 7.45 ని॥ల వరకు,
రాత్రి 8.45 ని॥ నుండి 10.15 ని॥ వరకు.

ఈ సమయాలు తప్పించి ఎవరూ ఫోన్ చేయకండి.



సుకృతావిల్లా
50, వేణుగోపాలనగర్
గుంటూరు - 4
17.11.1997

ఆత్మీయ యుగసైనికులకు,

రాబోయే దశాబ్దంలో మన బాధ్యత ఎరిగి కార్య క్రమాలు నిర్వర్తించవలసివస్తున్నది.

☆ దానికి ముఖ్యముగా అవసరమైన కుండలినీ జాగరణ ప్రాథమిక క్రియను మీకు అందించాను.

-- ఈ క్రియను ఆచరిస్తూ పూజ్య గురుదేవులు శ్రీరామ శర్మ ఆచార్య నామము మరియు గాయత్రీ మంత్రం, శ్రీ లోళ్ళ లక్ష్మీధర దేశికాచార్యుల అనుగ్రహ నామము మరియు షోడశీ విద్యను సాధించండి.

☆ దీని కొరకు గురుదేవులు రచించిన 'గాయత్రీ మహా విజ్ఞాన్' 3 భాగములు మరియు సౌందర్య లహరి మీద ఎంత మంది రచయితల వివరణ మీరు సమ కూర్చుకోగలుగుతారో సమకూర్చుకొని, ఈ పుస్తకాలను అక్షరం, అక్షరం చదివి, మీరు దాని మీద తయారు చేసుకున్న Notes నాకు ప్రతీ వారం చూపించాలి.

ℓ చూపించాలి కాదు, చూపించి తీరాలి.

-- ఏ కారణం చేతనైనా 2 వారాలు Notes చూపించ లేకపోతే యుగసైనికుడిగా అతని క్రియాకలాపాలు తీసివేయబడతాయి.

-- ఈ నియమం ప్రతి ఒక్కరికి వారి స్థాయితో సంబంధం లేకుండా తు.చ. తప్పకుండా అమలులోకి వస్తుంది. ఆఖరికి ఆ వ్యక్తిని నేనైనా సరే.

☆ నాకు ఆ నోట్సును చూపించే ముందు మీరు కనీసం దానిని పదిమంది మీకు అతి దగ్గరగా ఉన్న నోట్సు వ్రాసే సాధకులకు చూపించి ఆ వ్రాసుకున్న విషయా లను చర్చించండి.

-- మీరు వ్రాసిన Notes గురువుల మీద అనుగ్రహంలా వ్రాస్తే, వాటిని చింపివేయటమే కాక, ఈ జన్మలో మళ్ళీ మీరు యుగసైనికులుగా నా ద్వారా నమోదు కాబడరు.

-- అందువల్ల Notes ను అందముగా హెడ్డింగ్‌లు, సబ్ హెడ్డింగ్‌లు, ఉదాహరణలు, రంగు రంగుల ఇంకు లతో వ్రాయండి.

☆ ఈ ఉత్తరము మీకు అందిన రోజు నుండి శ్రీ దత్త దర్శన పారాయణము, స్వాధ్యాయము Notes తో సహా వ్రాయడం జరగాలి.

☆ అంతే కాక త్రికరణ శుద్ధికి ప్రతీకగా ప్రతిరోజు 3 రూపాయలను వేరుగా ఒక డబ్బాలోగాని, లేక విశేష మైన స్థలములోగాని తీసి పెట్టుకొనవలెను.

-- నెలరోజుల తరవాత ఈ వంద రూపాయలు ...

(30 x 3 = 90+10. ఈ పది రూపాయలు విడిగా కలపాలి. ఈ పది రూపాయల ఆంతర్యం, 5 జ్ఞానేంద్రి యాలు + 5 కర్మేంద్రియాలను గురువునకు సమర్పిం చుకొనుట)

... విశేష సైనిక లక్ష్యసాధన A/C లో వేయబడుతుంది.

-- దీనిని అపరేట్ చేసేవాళ్ళు Notes ను బాగా వ్రాసి కాలాన్ని వృధా చేయని వారి నుండి దత్త జయంతి నాడు ఎన్నుకోబడతారు.

☆ ఈ విధముగా నెలకు సమకూరే వందరూపాయలు ఏ అవసరానికి ఖర్చు పెట్టవలసినది కూడా అందరూ కలసి (యుగసైనిక సాధనా కార్యక్రమాలను నిర్వహిం చేవారు) నిర్ణయిస్తారు.

☆ గాయత్రీ, షోడశీ విద్యలయందు నిష్ణాతులవటమే కాక, మీరు ఆ 'ఆది గురువు'కి త్రికరణశుద్ధిగా సమర్పణ అలవాటు చేసుకోండి.

మీ యొక్క తీవ్రతను బట్టి కచ్చితముగా ఆ ఆదిగురువు
తనదైన విచిత్ర రీతిలో మీకు దర్శనమిస్తాడు. సశరీరముగా!
ఆ గురువు యొక్క అనుగ్రహము మీకు లభించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ,

మీ
శ్రీరామకృష్ణ

N.B. I :- 1. గాయత్రీ మహావిజ్ఞాన్, షోడశీవిద్య, స్వాధ్యాయం మరియు Notes.
2. రోజుకు 3 రూపాయలు త్రికరణశుద్ధిగా ప్రక్కన పెట్టుట
3. వ్రాసిన Notes ను ఇతర సాధకులతో చర్చించటం
4. త్రికరణశుద్ధిగా గురువు యొక్క భౌతిక దర్శనానికై నిరీక్షించుట విధిగా ఆచరించండి.

N.B. II :- నేను గత నెలలోనే 'యుగసంధి ప్రబోధం' ద్వారా నాకు ఫోన్ చేయవలసిన సమయములను తెలిపినప్పటికి దానిని ఆచరణలోనికి తీసుకున్నట్లులేదు.
ఇప్పుడు తెలియజేయుటకాదు, ఆజ్ఞాపిస్తున్నాను. ఎవరైనా నాకు ఫోన్ చేయాలనుకుంటే, ఆదివారమునాడు రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే చేయాలి.
దానిని అతిక్రమించి ఎట్టి పరిస్థితులలోనూ నాకు ఫోన్ చేయకండి.

N.B. III :- సాధనాపరంగా చాలా పని ఉన్నది. కనుక పదే పదే వచ్చి నన్ను డిస్టర్బ్ చేయకండి.
ఎవరైనా నన్ను కలుసుకోవాలనుకుంటే ఆదివారము సాయంత్రము 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు మాత్రమే ఉపయోగించుకొనండి. విడిగా ఏ రోజు అయినా నన్ను కలిసేందుకు ప్రయత్నించకండి.

---

సుకృతావిల్లా,
12.05 పి.ఎమ్., 21.12.97

యుగసైనికులకు,

దత్త జయంతినాడు ఇవ్వబడిన కుండలినీ, సావిత్రీ సాధనలు ఈపాటికి మీకు చేరే ఉంటాయి.

✡ మంత్రజపములో సాధారణముగా 108 గాని, 1008 సంఖ్యగాని మనకు తరచూ వినిపిస్తూవుంటాయి.

-- నిజానికి ఈ సంఖ్యలు మంత్రజపానికి సంబంధించినవి కావు. మూలాధారము నుంచి ఆజ్ఞ వరకు 50 నామాలు, ఆజ్ఞ నుంచి తిరిగి మూలాధారము వరకు వస్తే 100 నామాలు పూర్తి అవుతాయి. ఈ విధానాన్ని కుండలినీ జాగరణ సాధన అంటారు.

-- దీని తరవాత 8 నామాలతో సావిత్రి సాధన చేయవలసి ఉంటుంది. ఆజ్ఞ నుంచి సహస్రారము వరకు 4 నామాలు, మళ్ళీ సహస్రారము నుంచి ఆజ్ఞ వరకు రావటానికి 4 నామాలు, మొత్తము మీద 8 నామాలు.

✡ అష్టోత్తర శతము జపము చేసేటప్పుడు మూలాధారం నుంచి ఆజ్ఞ, ఆజ్ఞ నుంచి మూలాధారం వరకు వచ్చి (50 + 50) = 100 నామాలు. ఆ తరవాత సావిత్రీ సాధనగా 8 నామాలు చేస్తాము.

-- అదే 1008 (సహస్ర నామాలు) చెయ్యవలసి వచ్చినపుడు మూలాధారము నుంచి ఆజ్ఞ, ఆ ఆజ్ఞ నుంచి మూలాధారము వరకు 10 సార్లు రిపీట్ చేస్తాము. అప్పుడు 1000 నామాలు పూర్తిఅవుతాయి. ఆ తరువాత 8 నామాలతో సావిత్రీ సాధన పూర్తి చేస్తాము.

-- అంటే ఎప్పుడు జపానికి కూర్చున్నా కేవలము చివరి 8 నామాలే సావిత్రీ సాధనకు ఉపయోగిస్తాము.

✡ జపసంఖ్య ఎప్పుడూ 100 యొక్క Multiples గా ఉంటుంది. అది ఎన్ని Multiples అయినా సావిత్రీ సాధన మాత్రము ఒక్కసారి 8 నామాలతో చేస్తాము.

✡ ఈ విధంగా ఎంత ఎక్కువ గురుదేవుల అష్టోత్తర శత నామావళి చేస్తారో చెయ్యండి.

-- వీలయితే వారానికి ఒకరోజు సాయంత్రము 6 నుంచి నెక్స్‌ట్ డే ఉదయం 6 వరకు 12 గంటల ప్రోగ్రామ్ పెట్టుకోండి. వివరాలు తెలియజేస్తూ ఉండండి.

మీ

శ్రీరామకృష్ణ

---



శ్రీ హంస రామ ఆశ్రమము

కాకివాయి

17.1.98

సూర్యుడు నుంచి ఉద్భవించిన సప్తకిరణాలు సప్త ఋషుల కుటీరాలవలె శ్రీ హంస రామ ఆశ్రమంలో 14వ తేదీ రాత్రి పంచ సహస్ర కుండీయ యజ్ఞం ద్వారా దిగినవి.

ఈ సప్తఋషుల కార్యక్రమాలనే మనము గురుసత్తా పేరుతో సి.వి.వి., బ్లావెట్స్కీ, నుంచి శ్రీరామశర్మ ఆచార్య, మాతా భగవతీదేవి వరకు కార్యక్రమాలను విపరీతమైన వేగముతో చేపట్టవలసియున్నది.

❀ దానికి నాందిగా మన వాళ్ళందరూ ప్రొద్దున 6 నుంచి సాయంత్రము 6 వరకు 'గాయత్రీ',
సాయంత్రం 6 నుంచి పగలు 6 వరకు 'షోడశి'
ఇంటిలో ప్రార్థనా స్థలములో ఎవరో ఒకరు నిత్య అఖండ గాయత్రీ, షోడశీ జపం జరిగేటట్లు చూడండి.

-- వ్యక్తులు కూర్చోలేని టైమ్‌లో టేప్ పెట్టుకుని అతి మంద్రస్వరంలో మంత్రం విన్పించేటట్లు పెట్టుకోండి.

-- ఆ టేప్ సౌండ్ ఎంత నెమ్మదిగా ఉండాలంటే, మనం మాట్లాడుకోవటానికి అది అడ్డు రాకూడదు.

-- మనం మౌనంగా ఉన్నప్పుడు అతి మంద్రస్వరంలో విన్పించాలి.

ప్రస్తుతానికి ఈ కార్యక్రమము చేపట్టిన తరవాత ఇళ్ళలో అఖండ గాయత్రీ, షోడశీ జపము జరుగుతున్నది అని 15 రోజుల లోపల ఆ స్థాయికి చేరుకుని, మిగతా 15 రోజులు ఆ స్థాయిలో జీవించిన వాళ్ళు మాత్రమే నాకు మీరు ఈ స్థాయికి చేరుకున్నట్లు ఉత్తరాలు వ్రాయండి.

❀ ఈ ఉత్తరాన్ని మీరు చదువుకుని మీ ఇంటిలో మీకు అర్థమైన రీతిలో ఆచరణలో పెట్టండి.
<u>ఎలా చెయ్యాలి అని మీ స్నేహితులనికాని, ప్రక్క వాళ్ళనికాని అడగకండి.</u>

❀ ఈ ఉత్తరాన్ని కుటుంబ సభ్యులందరు కూర్చుని నెమ్మదిగా 5 సార్లు చదువుకుని మీకు అర్థమైన రీతిలో ఆచరణలో పెట్టండి.

-- ఇంటిలోవున్న కుటుంబ సభ్యులను తప్ప ఎవరినీ సలహా అడగకండి. వారు ఎంత దగ్గరవారైనా సరే.

'గాయత్రీ', 'షోడశీ' మంత్రముల ద్వారా అతి త్వరలో మనము గురుసత్తా అనుగ్రహంతో శ్రీ హంస రామ ఆశ్రమములో ఆచరణ యోగ్యమైన, నిత్య జీవితానికి సరిపడే వేదవిజ్ఞానాన్ని దింపుకోగలమని ఆశిస్తూ,
నిరంతర మౌనాన్ని సాధించగలరు అని అభిలషిస్తూ,
మీ ప్రయత్నాలలో గురుసత్తా ఆశీర్వాదాలు లభించాలని ప్రార్థిస్తూ,

మీ

శ్రీరామకృష్ణ

33, కెనరాటవర్స్
విజయవాడ
25.2.98

నా యుగసైనికులకు,

"భారతదేశము జగద్గురు పీఠము వహిస్తుందని" మనకందరకు తెలుసు.

* కానీ ప్రకృతిలో జరిగే ఖచ్చితమైన మార్పులు ఒక నిర్ణీత కాలపరిమితిలో జరిగి తీరుతాయి అన్నది ఒక శాశ్వత సనాతన సత్యమైనప్పటికీ, అపరిమిత స్వేచ్ఛ కలిగిన మానవజాతిలో ఎవరి ద్వారా ఆ సంఘటన జరుగుతుందో చెప్పలేము.

* "మహాభారత యుద్ధము జరుగుతుంది. దానిలో దైవలక్షణాలు కలిగినటువంటి వర్గము గెలుస్తుంది" అన్నది ఒక సునిశ్చితమైనటువంటి తథ్యము.

-- తారీఖులతో సహా కృష్ణజననానికి ముందే ఇది నిర్ణయింపబడివున్నది.

-- కానీ ఏ సమూహము ద్వారా అది జరుగుతుంది అన్న స్వేచ్ఛ మాత్రము ప్రతి వ్యక్తికి పరిపూర్ణ స్వేచ్ఛ వున్నది.

* చిన్నతనము నుంచీ కృష్ణునితో కలసిమెలసి తిరిగిన వ్యక్తులలో మహాభారత యుద్ధము తప్పదని తెలిసిన అర్జునుడు కూడా మోహవశమున "నాకు విజయము వద్దు. రాజ్యాన్ని నేనేం చేసుకుంటాను. ఇంతకంటే అడుక్కుని తినటం మేలు" అని

ఆ యుద్ధము ఏదో తన స్వంత, స్వార్థ ప్రయోజనాల కొరకు జరుగుతోందని భ్రమకు లోనైతే,

-- విశ్వరూపాన్ని చూపిస్తూ, "భీష్మ, ద్రోణ, కర్ణ, జయద్రథులను నేను ముందే హతమార్చాను. చనిపోయిన వాళ్ళను చంపి పెద్ద వీరుడవు అనిపించుకో" అని మానవజాతి మీద జగద్గురు చేతనత్వము ఒక అద్భుతమైనటువంటి వ్యంగ్యాన్ని ప్రదర్శించింది.

* అంతేకాక ఒకవేళ అర్జునుడే యుద్ధరంగము నుండి తప్పుకొని వుంటే అతని స్థానములో అయిదుగురు వ్యక్తులను ప్రకృతి మాత తయారుగా ఉంచిందని మహనీయులు చెప్తారు.

* చరిత్ర మళ్ళీ పునరావృతము కాబోతోంది. ఈసారి మహాభారతము భౌతికమైన తలములోనే కాక సూక్ష్మ, కారణ తలములలో కూడా ఒకేసారి జరుగుచున్నది.

* మొదటివరుసలో నుంచొని పోరాడే వీరులు 1985 నుండి వారికి తెలిసిన విధానములో పోరాటం కొనసాగిస్తూనే వున్నారు.

-- అందువల్ల యుద్ధం మొదలైన 12 సంవత్సరాల తరవాత ఇప్పుడు మీన, మేషాలు లెక్క పెట్టుకుంటూ వుత్తర ప్రజ్ఞలు చూపించే వ్యక్తులు సహజంగానే మహాకాలునికి పనికిరారు.

* కానీ మహాకాలుని సమరములో పాలుపంచుకొనదలిస్తే ఒక హనుమంతుడే కానక్కరలేదు,

ఒక ఉడత కూడా సహాయం చేయగలదు.

-- మహాకాలుడు ఆ సహాయాన్ని గుర్తించి ఆ మొత్తము జాతికే తన చేతి వ్రేలిముద్రలను బహుమతిగా యివ్వగలడు.

* అందువల్ల 12 సంవత్సరాల క్రితమే మొదలిడిన ఈ సమరంలో మీరు ఏమి చెయ్యాలో నేను కచ్చితంగా మహాకాలుని ఆజ్ఞలను మీ వరకూ చేరుస్తాను. దానిని మనం అక్షరాల తుచ తప్పకుండా ఆచరించవలసిందే.

-- ఆ లక్ష్యసాధనకు మీరు శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా మీ ప్రభావక్షేత్రంలో నూటికి నూరుపాళ్ళు సహకరించి తీరాలి.

* ఈ స్థితి కొరకే మిమ్మల్నందరినీ మహాకాలుడు ఒక చోటకి చేర్చాడు. 'యథేచ్ఛసి తథాకురు' ఏం చేయదలచుకున్నారో మీ యిష్టం.

* నా వద్దకు మీరు ఏం చేయదలచుకున్నారో చెప్పటానికి రండి. మీ వ్యక్తిగత కుటుంబ బాధలను 'స్మర్తుగామి' సిద్ధక్షేత్రములో నిర్ణయించుకోండి. అది మీ హక్కు అని మరవకండి.

* బాధల నుండి నివృత్తి అడగటము తప్పు కాదు. దానికి పరమ గురువుల వాగ్దానము కూడా వున్నది.

-- నా దగ్గరకు మాత్రము యోధులుగా మాత్రమే రండి. ఏం చేయదలచుకున్నారో? ఎలా చేయదలచుకున్నారో? ఏ విధమైనటువంటి మొఖమాటం లేకుండా నన్ను అడగండి.

శ్రీ ఈ మహాసమరంలో మీరు ఏ నిర్ణయం తీసుకున్నా, అది మీ దృష్టిలో ఎంత చిన్న విషయమైనా, ఎంత అనుకూల, అననుకూల సమయం, కాలమూ అయినా నాతో సంప్రదించకుండా ఆచరణలోకి పెట్టకండి.

-- నాతో సంప్రదించటానికి మీరు వుత్తరాలు కానీ, టెలిఫోన్ కానీ, టెలిగ్రాం కానీ, వ్యక్తిగతంగా రావటం గాని, ఎవరు ఏం చెప్పినా, ఏవిధమైనటువంటి జంకూ లేకుండా డైరెక్టుగా నన్ను కలవండి.

-- నేనేమనుకుంటానో అన్నది మీరు వూహించకండి.

-- కలవొచ్చా, కలవకూడదా అని ఇతరులను అడగకండి.

-- కానీ, ఈ వీలు కేవలము ఖచ్చితముగా యుగసైనికులకు మాత్రమే అన్నది గుర్తుంచుకోండి.

-- ఏ ఊరిలో వున్నా నన్ను యుగసైనికులు ఏవిధమైన మొఖమాటము లేకుండా సంప్రదించవచ్చును.

శ్రీ ఈ మహా యుద్ధములో నన్ను సంప్రదించకుండా ఏ యుగసైనికుడూ స్వంతంగా నిర్ణయాలు తీసుకోకూడదు. ఇది ఒక 'మిలటరీ ఆర్డర్' అని గుర్తుంచుకోండి.

* ఉత్తరముల ద్వారాగాని, టెలిఫోన్ ద్వారాగాని, లేక వ్యక్తిగతంగా గాని మీ యొక్క యుగసైనిక సంసిద్ధతను మార్చి 15 లోపల లేదా ఈ పుస్తకం అందిన మరునాడే తెలపండి.

ఉత్తరాన్ని 5, 6 సార్లు చదువుకొని అర్థం చేసుకోండి.

శ్రీ మళ్ళీ మళ్ళీ చెప్తున్నాను, స్వంతముగా ఏ నిర్ణయము నాకు తెలపకుండా అమలులో పెట్టకండి.

మహాకాలునితో కలసి చేయగలిగే ఈ మహాయుద్ధములో
యుగసైనికులుగా మీరందరూ తరలివస్తారని ఆశిస్తూ,

మీ
శ్రీరామకృష్ణ

---

సుకృతవిల్లా
గుంటూరు
11.30 ఎ.ఎమ్., 10.4.98

ఆచరణ యోగ్యమైన ఆధ్యాత్మిక పథంలో
నాతోపాటు నడిచే ప్రియమైన సాహసవంతులకు,

ఈ మార్గంలో ప్రాథమిక దశలో లేరని భావిస్తూ,

ఆధ్యాత్మిక పథంలో, ఆదర్శవంతమైన, అత్యున్నతమైన శిఖరాలను అధిరోహించటానికి అవరోధంగావించే భౌతికమైన, మానసికమైన, ఆధ్యాత్మికమైన ప్రమాదకరమైన ఇబ్బందులను సాహసోపేతంగా దాటుకుంటూ ముందుకు వెళ్ళగల్గుతున్నారని ఆశిస్తున్నాను.

* ఈ పంక్తులు జన్మజన్మాంతరాల వరకు సాధనా పథము గల్గిన మన ఆధ్యాత్మికతలో గురి తప్పకుండా, లక్ష్యము, దానిక్కావల్సిన సాధనములు, దానిక్కావల్సిన పృష్ఠభూమిని మీరు తెల్సుకొనగల్గటానికి ఉపయోగపడతాయి.

* సత్యమనే కొండలో ఏర్పడిన దారుల గుండా పయనించటానికి కొన్ని మార్గదర్శక సూత్రాలను మనం నిరంతరం గుర్తుంచుకోవాలి.

* మొదటిది, ఒక శాశ్వతమైన నియమం ఉంది. దాని ప్రకారము, "బ్రహ్మ సత్యము. ప్రపంచమంతా ఆత్మమయయే. ఈ భూమి, ఈ జీవితము, ఈ మనుషులు - ఆత్మకు బాహ్యమైనదేదీ లేదు.

-- ఈ దృశ్యమాన ప్రపంచం అంతా అవినాశమైన బ్రహ్మమే. అంతకంటే అతీతమైనదేదీ లేదు.

-- మన ముందు బ్రహ్మ, మన వెనుక బ్రహ్మ, మన ప్రక్కల దక్షిణాన, ఉత్తరాన కూడా బ్రహ్మమే! మన

స్థాపనకు మతాలు అన్నిటినీ ఏకీకరణ చేయుటకు కావలసిన అనుసంధాన కార్యక్రమము రూపుదిద్దు కుంది.

- 26.4.98 వ తేదీన "ధృవనక్షత్ర సమాఖ్య" తరపున మేదరమెట్లలో సుమారు 1 ఎకరంలో అంతర్జాతీయ కార్యాలయానికి "సమర్పణ" అను పేరుతో భవన నిర్మాణానికి పునాది వేయడమైనది.
- మేదరమెట్లలో ఉన్న పై స్థలానికి సుమారు 5 కి.మీ. దూరంలో ఉన్న ఎఱ్రబాలెంలో సుమారు 18 ఎకరాల స్థలంలో "సూర్యకిరణ విజ్ఞాన అనుసంధాన కేంద్రం" VIBGYOR ACADEMY (సప్తరశ్మి పీఠం) అను పేరుతో అంకురార్పణ జరిగినది.
- అదే రోజున సింగరకొండ వద్ద "శ్రీ జగన్మాతృకాపీఠం" సుమారు 4 ఎకరముల స్థలములో ఏర్పడింది.

-- 6.5.98 ఉదయానికి అక్కడ త్రిముఖీ గాయత్రీ స్థాపన, 3 కుటీరాలు తగు వసతిలో ఏర్పడి 108 యజ్ఞకుండాలతో ఒక కార్యక్రమం జరిపించటానికి 'కార్యాచరణ సభ్యులు' నిర్ణయించారు.

-- ఇంతేకాక 41 రోజులలో అనగా జూన్ 6 వ తేదీ నాటికి 24 జగజ్జనని యొక్క గాయత్రీ మంత్రాక్షర పీఠములు కూడా స్థాపించబడి 5 రోజుల సాధనాశిబిరంతో పాటు 'మహోత్సవ' కార్యక్రమాలు జరిపించబడతాయి.

- ఋషి ప్రణాళికా అవతరణ కూటమిలో ఆవిర్భవించిన శక్తిధారలు నెల తిరగక ముందే చూపించిన ఈ పరిణామాలు,

భూమి మీద సప్తఋషుల అవతరణ జరిగినది అనటానికి నిదర్శనము.

యుగసైనికులమైన మనము ఈ నవరాత్రికి ఈ క్షేత్రాలలో సక్రమమైన కార్యక్రమములు నిర్ధారించుకొని దేవీ నవరాత్రి శక్తిధారలను కూడా ఆయా స్థలములలో దింపుకొని ఒక అంతర్రాష్ట్రీయ (International) చైతన్య ధారకి ఆనకట్ట నిర్మిద్దాం.

యుగసైనికులైన మీకు ఇప్పటికే మీ శక్తి అర్థం అవుతుంది.
(కలలు కనేవారిని మినహాయించి).
మీ శక్తిని సక్రమముగా చూపిస్తారని ఆశిస్తూ,

మీ
శ్రీరామకృష్ణ



కెనరా టవర్స్
విజయవాడ
1.6.98

ఆత్మీయ యుగసైనికులారా!

ఋషి ప్రణాళిక అవతరణ కూటమి తరవాత వచ్చిన మార్పుల్ని గమనించి అర్థం చేసుకోగలిగితే, నూతన యుగావతరణ యొక్క ఉషోదయం స్పష్టంగా కనిపిస్తుంది.

- ఈ ఉషోదయము వేళలో ఒక్క నిమిషము ఆగి మన లక్ష్యము గురించి చాలా స్పష్టమైన అవగాహనను ఏర్పర్చుకొనకపోతే, కల చూస్తూ కలలోనే నిద్ర మేల్కొన్న వ్యక్తివలే, మనమందరము ఘోరమైన నిద్రాస్థితిలో ఉంటూ, మెలకువగా ఉన్నాము అనే అపోహకి గురి అవుతాము.

- ఉపోదయము యొక్క మొట్టమొదటి లక్షణము, ప్రేమ.
- -- అది లేకపోతే మనం ఏమి చేసినా కచ్చితముగా అది ఆసురీ శక్తి యొక్క ప్రభావానికి లోనై ఉంటుంది.
- -- 'God is Love' నినాదాలు వినటానికి బాగానే ఉంటాయి. కాని ఆచరణలోకి వచ్చేసరికి అందరము ఈ విషయములో అనుత్తీర్ణులమే.
- -- అందువల్ల ఒక వారము రోజుల పాటు మీరు చేస్తున్న కార్యక్రమాలు అన్నిటిని ఆపి ప్రేమ మీద ధ్యానము చేయండి.
- -- నారద భక్తి సూత్రాలు అధ్యయనం చేసి నోట్స్ తయారుచేసుకోండి.
- -- అప్పటికీ మీలో ప్రేమతత్వము రాకపోతే 24 గంటలు ప్రపంచమంతటినీ ప్రేమిస్తున్నట్లు నటించండి.
- శ్రీ ఈ నటన కూడా చేతకాకపోతే నా జోలికి రావద్దు.
- -- ఇప్పటికే అన్ని రకాలుగా విసుగెత్తిపోయిన నేను ప్రేమ రాహిత్యాన్ని భరించలేను.
- ఉపోదయము యొక్క రెండవ లక్షణము, అందరితోను కలిసి మెలిసి సేవా కార్యక్రమాలలో శరీరము అలసి - సొలసి పడిపోయేంత వరకు పనిచేయుట.
- -- దీనికి ఉదాహరణలు హనుమంతుడు, అర్జునుడు, ఉడుత - జటాయువు.
- -- ఆ స్థాయిలో పనిచేయలేకపోతే మీరు నాతో కలిసి ఇక ముందుకు రాకండి.
- -- "మేము రామకృష్ణ చెప్పినట్లు చేస్తాము" అని ప్రగల్భాలు పలికే ఉత్తర కుమారులకు ఒక నమస్కారం. దయచేసి నన్ను వదిలివేయండి. ఆ స్థాయిలో పని చేయలేకపోతే నేనే స్పష్టముగా మీకు చెప్పవలసి ఉంటుంది.
- ఉపోదయపు మూడవ లక్షణము, బాధ్యతను అన్ని రంగాలలో పరిపూర్ణముగా నెరవేర్చుట.
  ఇతరుల చేత అవి నెరవేరేటట్టు చూచుట.
- పై విషయాలు గురించి 18 సంవత్సరాలుగా చెప్పి చెప్పి విసుగెత్తింది.
- -- అందువల్ల ఇన్ని ట్రస్టులను ఏర్పర్చి, నిర్మాణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన తరవాత నేనింక ఏ విషయాన్నీ మీకు చెప్పదల్చుకోలేదు.
- -- మీరు కార్యక్రమాలు ఏర్పర్చుకొని నాకు తగిన పనిని అప్పజెప్తే, అది నా లౌకిక బాధ్యతలకు అడ్డు తగలకపోతే మీ ఆజ్ఞలను తప్పని సరిగా శిరసావహిస్తాను.
- -- ప్రణాళికలు వేసి వాటికి స్పష్టమైన రూపకల్పన చేసే బాధ్యత మీది.
  నన్ను ఒక పనిముట్టుగా మాత్రమే వాడుకోండి.
- ఈరోజు నుంచి నా అంతట నేను ఏ ప్రణాళికా ఇవ్వదల్చుకోలేదు. కానీ మీరు ఎంత పెద్ద ప్రణాళిక వేసినా నాకు అభ్యంతరం లేదు. నాకు చేతనైనంతగా మీరు నిర్దేశించిన పనిని మాత్రమే మీ కార్యక్రమములలోనే ఒక సేవకుడిగా పనిచేస్తాను.
- ఈ మార్పుని గమనించుకొని మీరందరు "ఎవరి మర్గానికి వారే సేనాధిపతులుగా" స్వయముగా బాధ్యతలను స్వీకరించి, ఉపోదయము వెలుగుని చూడగలుగుతున్నారని నిరూపించుకుంటారు అని ఆశిస్తున్నాను.
- -- ఒకవేళ మీరు ప్రణాళికలు వేయలేము అనుకుంటే, ఇంక మీకు ఎంత చెప్పినా అది వంటబట్టదు.

మీ నిర్దేశాలకు, మీరు మాకు అప్పజెప్పబోయే పనుల కొరకు నిరీక్షిస్తూ,

మీ
శ్రీరామకృష్ణ

# యుగసంధి ప్రబోధం - 4



♣ నా చుట్టూ చేరిన వ్యక్తుల యొక్క అవగాహనా సామర్థ్యము ఎలా ఉన్నది అంటే,

"మాష్టరుగారు ఇన్ని కార్యక్రమాలు చేపడితే ఎలా? ఒకే దాని మీద దృష్టి కేంద్రీకరింపకపోతే ఏదీ సాధించ లేమని ఆయనకి తెలియదా?"

(ఇంత మర్యాదగా వారి మాటలు ఉండవు. కానీ అచ్చులో వారి మాటలు, భావాలు యధాతధముగా వ్రాయలేము కదా!!!)

♣ కొంతమంది వ్యక్తులకు ట్రస్టులు ఏర్పరచి ఒక విశేష మైన బాధ్యత అప్పచెప్పబడినప్పుడు, తిరిగి మాస్టరు గారు మాకు చెప్పాలి అనే అద్భుత సమర్పణ చేసు కున్న వ్యక్తులు నాకు వద్దు.

-- మిమ్మల్ని మీ అంతట మీరు ఒక ట్రస్టుగా ఏర్పడి వ్యక్తిగతంగా అత్యున్నత స్థాయి చేరుకోమంటే, జరిగింది మీకు విదితమే కదా!

♣ కానీ, మీ అందరి సలహాలు నాకు నచ్చి, సుకృతా నిలయములో వ్యక్తిగతంగా నా స్వంతమైన ట్రస్టును పెట్టుకున్నాను.

-- ఇటువంటి పరిస్థితి కల్పించిన ప్రత్యక్ష మహనీ యులు అందరికీ నా కృతజ్ఞతలు!



50, వేణుగోపాలనగర్
గుంటూరు - 4
4.27 పి.ఎమ్., 3.7.98

........?

"ఋషి ప్రణాళిక అవతరణ కూటమి" అనంతరం మనము ఏర్పరచుకున్నటువంటి తపోక్షేత్రాల శక్తికేంద్ర బిందువులు ఋషి అవతరణ కూటమిలో దిగిన అద్భుత శక్తిధారల మహిమను తెలియజేస్తున్నాయి.

కాకివాయిలో భగవాన్ శ్రీ శ్రీ శ్రీ వెంకయ్యస్వామి తనకు శక్తి నందించిన 101 మంది గురువుల విశేష అనుగ్రహాన్ని భైరవకోన, పెంచలకోన, కోటితీర్థంలో స్థాపిస్తే, వాటి నుండి దిశను పొందిన శ్రీ హంస రామ ఆశ్రమము ద్వారా జులై 4 వ తారీఖు నుంచి మనము, మన కార్య క్రమాల మీద విశేష అభిమానము కలిగిన సప్తఋషులైన భరద్వాజ, విశ్వామిత్ర, కశ్యప, జమదగ్ని, వశిష్ఠ, అత్రి మరియు గౌతముల అనుగ్రహాన్ని, జ్ఞానాన్ని, ప్రజ్ఞను, విశిష్ఠ దిశానిర్దేశక సూత్రాలను పొందగలము.

- దీని కొరకు ఏర్పరచిన సప్తఋషుల వ్రతాన్ని జూలై 1వ తారీఖున గ్రహించటం జరిగింది.

-- కానీ ఈ ఋషి పరంపరా దీక్షను మనమందరము కూడ ఒక అసిధారావ్రతముగా తీసికొనవలసి ఉంది.

ఎందువల్లనంటే, ఇంతవరకూ మీకిచ్చిన దీక్షలలో నేను వ్యక్తిగతంగా మీరు ఆ నియమాలను పాటిం చారో లేదో పట్టించుకొనలేదు.

-- కేవలము అనంత విశ్వంలో ప్రవహిస్తున్న ప్రచండ శక్తిధారలను ఒకానొక దిశకు మళ్ళించి, భౌతికంగా మీకు అర్థమయ్యే భాషలో ఆ శక్తుల గురించి మీకు గత 18 సంవత్సరాలుగా వివరిస్తూ వచ్చాను.

భగీరథుడు భూమిపైకి గంగను దింపాడు. కొంతమంది ఋషులు ఆ గంగానది ఒడ్డున తమ సాధనల యొక్క సత్ఫలితాలను పొందగలిగారు.

- అలాగే ఈనాటి వరకు పరమపూజ్య గురుసత్తా, నా ద్వారా అందించిన అద్భుత విజ్ఞానాన్ని ఎంతమంది స్వీకరించారో, ఎంతమంది అర్థం చేసుకున్నారో,

-- ఎంతమంది అర్థం చేసుకున్నా ఆచరించలేక పోతు న్నారో,

-- ఆచరించక పోయినా మేము ఆ సాంప్రదాయానికి చెందిన వారమే అని ఎంతమంది అనవసరంగా ముద్ర వేసుకొని ఇంకా స్పష్టముగా రూపుదాల్చని ఆ సప్త ఋషుల ప్రణాళికను, జ్ఞాన, విజ్ఞానాన్ని ఆదిలోనే సర్వనాశనం చేస్తున్నారో నాకు తెలియదు.

తెలియాల్సిన అవసరం కూడా లేదు.

- గురుసత్తా ఆదేశం మేరకు ఇదివరకు మీకు అంద జేసిన దీక్షలు ఒకవైపు, జూలై 4వ తారీఖు నుంచి భూమి యొక్క వాతావరణంలోకి పరిపూర్ణముగా దిగి వచ్చిన సప్తఋషుల ప్రఖరప్రజ్ఞ యొక్క తీవ్రస్పందన ఒక వైపు!

సూర్యుని యొక్క ప్రఖర తీవ్రతగా ఆ సప్తఋషుల యొక్క అనుగ్రహ వేడిమి మనకందరికి అప్పుడే రుచి తెలిసింది కదా!

- మన నికట పరివారము వారిలో ఆ స్థాయి వ్యక్తులు లేకపోయినా, ఇది వరకు లాగే ఈ దీక్షను కూడ మీకు అందరికి అందచేద్దామని మొదట అనిపించినా, అక్షర రూపములో ఆ దీక్షా వివరాలను పొందుపరుస్తా నంటే ఒక్క ఋషీ ఒప్పుకోలేదు.

- దానికి ప్రత్యామ్నాయంగా గురుశిష్య సంబంధానికి మూలభూతమైనటువంటి, దీక్ష తీసుకున్న తరువాత జన్మ జన్మాంతరాలకు నిలబడేటటువంటి విచిత్ర

గురు - శిష్య సంబంధాన్ని మీకు నిరంతర గురు సాన్నిధ్య అనుభూతి శిబిరముగా అందించాను.

-- దీనిని సక్రమముగా తెలుసుకొని ఆచరణలోకి పెడితే ఆ ఋషులు మీ ప్రజ్ఞలో కూడ అవతరిస్తారు.

- అనిత్యమైన భౌతిక బంధాలకూ, ప్రాముఖ్యత నివ్వ కూడని విషయాలకూ ప్రాముఖ్యతనిస్తూ, వివేకము - మృత్యువు తమ రెండు భుజాలుగా కలిగిన ఋషుల వద్దకు మీరు వెళ్ళలేరు.

*నేను నిరంతరము చెప్పేది ఒకటే,*

మీ ఆచరణ మీ నమ్మకాన్ని తెలుపుతుంది.

లాహిరీమహాశయలాంటి వ్యక్తే గురు అనుగ్రహాన్ని దుర్వినియోగము చేసుకుంటే "నీవు ఎప్పుడు పిలుస్తే అప్పుడు కనిపిస్తాను" అనే అనుగ్రహాన్ని పోగొట్టుకుని, "నీకు నేను అవసరమయినప్పుడు మాత్రమే కని పిస్తాను" అన్న నియంత్రిత అనుగ్రహంగా మారింది.

ఈ వాక్యను మళ్ళీ తిరిగి చదువుకోండి.
రహస్యమంతా ఈ వాక్యలోనే ఉంది.

"మీకు నిజంగా ఆయన అవసరము ఉందా?"

-- ఈ ప్రశ్నను నెమరేసుకొని నిరంతరము ఆ గురువుల సాన్నిధ్యం కొరకు పరితపించగలిగితే, సూర్యకిరణాల ద్వారా ప్రత్యక్షం అవుతున్న ఆ సప్త ఋషుల, గురుసత్తా అనుగ్రహ కిరణాలు మీకు ఎందుకు కనిపించవు?

- రానున్న అవకాశాన్ని వదులుకోకుండా, మీ పిచ్చి, పిచ్చి కోరికలను బాధ్యతలుగా ఊహించుకుంటూ ఆ ఋషుల అనుగ్రహాన్ని పోగొట్టుకొనరు అని ఆశిస్తాను.

- అంతేగాక గురు-శిష్య సంబంధములో దీపకుడి వలె స్వయంగా ఆ దేవతలే దిగివచ్చి వరం కోరుకోమన్నా గురువు ఏ వరం కోరుకోమంటే ఆ వరం కోరుకుంటాను అనే సమర్థతను తెచ్చుకోండి.

భౌతిక జగత్తులోని ప్రతి కష్ట, నిష్ఠూరాన్ని గురుసత్తా అనుగ్రహమే అని
నోటితో మాత్రమే చెప్పకుండా ఆనందభాష్పములతో ఆ బాధను భరిస్తూ,
నిరంతరమూ ఆ గురుసత్తా వైపు మీ దృష్టి పెట్టుకొనే ప్రయత్నము చేస్తూ,
అతి త్వరలో మీ జీవితములోని ప్రతి క్షణము గురుసత్తా అనుభూతితో నిండాలని ఆశిస్తూ,

మీ
శ్రీరామకృష్ణ

---

సుకృతవిల్లా
50, వేణుగోపాలనగర్
గుంటూరు
11.8.98

అనేక జన్మల ప్రేమ బంధముగల ఆత్మీయులైన పరిజనులకు,

కాలచక్రము త్వరితగతిలో తిరుగుతోంది.

- 1980 నుంచి 2000 వరకు యుగసంధికాలము అని పూజ్య గురుదేవులు ఖచ్చితంగా తెలిపారు.

-- యుగసంధి కాలములో ఆధ్యాత్మిక పథములో పయనిస్తున్న సాధకులు (మనమందరము కనీసము 30 జన్మల నుంచి గురుసత్తా సంరక్షణలో ఆధ్యాత్మిక పథములో సక్రియమైన అడుగులు వేస్తూనే ఉన్నాము) విశేషమైన బాధ్యతలను స్వీకరించవలసి వస్తుంది.

❋ దేశ స్వాతంత్ర్యము కోసము ఉత్సాహం చూపిన అనేక మంది వ్యక్తులు ఏవిధముగా వారి వ్యక్తిగత కుటుంబ సమస్యలు పక్కకు పెట్టి కార్యక్రమాలు నిర్వహించి ఈనాడు మన అందరి మన్ననకు పాత్రులయ్యారో,

-- అదేవిధముగా ఖచ్చితంగా 2000 సం॥ల నాటికి రానున్న అద్భుతమైన చేతనత్వపు క్రాంతి (Revolution in Consciousness) కొరకు మనము మనలను సంస్కరించుకొనుటయేగాక, ఆతృత, ఆవేశము, తీవ్రమైన కోరిక ఉన్న అనేకులకు లక్ష్యము గురించి స్పష్టమైన అవగాహన ఇవ్వవలసి ఉన్నది.

❋ దీని కొరకు నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి సాధన శిబిరము పేరుతో 2000 సం॥ల లోపలనే కనీసము 1000 మంది చేతనత్వక్రాంతిని సాధించిన వ్యక్తులను తయారు చేయవలసి ఉన్నది.

❋ ఈ కార్యక్రమంలో, కనీవినీ ఎరుగని రీతిలో ఋషులే కాక, ఇతర గ్రహవాసులే కాక, 50,000 సం॥లకు మించి భౌతిక శరీరములోనే ఈ పృథ్వీ గ్రహము మీద జీవిస్తోన్న 16000 మందికి పైగా మహానుభావుల ఆశీస్సులు ఉన్నాయి.

❋ ఋషులు ఉన్నారా లేదా?

-- నిజంగా 50,000 సంవత్సరాల వయస్సుగల వ్యక్తులు పృథ్విపై ఉన్నారా?

-- ఇతర గ్రహవాసులు నిజంగా ఉంటే మన మీద వాళ్ళకి ఉన్న ఆపేక్షకు గల కారణమేమిటి?

అనే ప్రశ్నలకు నా దగ్గర జవాబు లేదు.

❋ అందువల్ల దయచేసి పైన చెప్పిన విషయాలలోని నిజానిజాల గురించి మీరు చర్చించుకోవద్దు.

నన్ను అడగవద్దు.

ఇది కేవలము వ్యక్తిగత విశ్వాసానికి సంబంధించిన విషయము.

❋ మీరు విశ్వసించినా, విశ్వసించకపోయినా మనము చర్చించుకుంటున్న సాధనా విషయాలు శాస్త్రప్రమాణానికి, పెద్దలు చెప్పిన విభిన్న మార్గాలకు సరిపోతున్నాయో, లేదో చూసుకోండి.

-- మీరు స్వయముగా ఆలోచించుకొని మన శిబిరాలలో చర్చించుకున్న విషయాలు మీకు, కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడతాయని విశ్వసించగలిగితే, ఈ విచిత్ర క్రాంతికి మీరందరూ సహకరిస్తారని ఆశిస్తున్నాను.

**నేను మిమ్మల్ని మళ్ళీ మళ్ళీ కోరేది ఒక్కటే,**

దయచేసి ఈ విషయాన్ని ఆచరణలో పెట్టనటువంటి వ్యక్తుల మధ్య ఒక చర్చనీయాంశంగా రానీయకండి.

-- ఒకవేళ అలాంటి పరిస్థితే వస్తే, మీరు "ఎవరి నమ్మకాలు వాళ్ళవి. ఎవరి .. వారికి ఆనందము. మా వ్యక్తిగతమైన జీవిత విధానాలను, నమ్మకాలను మేము చర్చించుకోదలచుకోలేదు" అని చెప్పండి.

నిరంతర గురుసాన్నిధ్య శిబిరములో తరచూ పాల్గొంటారని, విషయాలను అవగాహన చేసుకొనుటయే గాక, 1000 మంది క్రాంతి దర్శనము చేసిన సాధకులలో మీరు కూడా ఉంటారని ఆశిస్తూ,

మీ
శ్రీరామకృష్ణ





సుకృతవిల్లా
50, వేణుగోపాల్‌నగర్
గుంటూరు
1.10.98

నా ఆత్మీయ యుగ సైనిక మిత్రులారా,

నవరాత్రి సుసంపన్నమైనది. మనకు తెలిసినా, తెలియకున్నా కొన్ని అద్భుతాలు జరిగాయి.

***ఏమిటీ ఆ అద్భుతాలంటే,***

శ్రీశైలం విలువ తిరుపతి కంటే మెల్లిగా పెరిగింది. (అంటే తిరుపతి విలువ తగ్గుతుందని కాదు. దాని విలువ దానిదే). దానికి బీజాలు ఈ నవరాత్రులలో పడినవి.

- శ్రీశైలం అంటే ఏమిటో తెలియని మానవజాతికి దాని ప్రాముఖ్యత రానున్న కొన్ని నెలలలో చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. దానికి కావలసిన పునాది ఈ నవ రాత్రులలో పడింది.
- రెండవ అద్భుతం అంతర గ్రహయాత్రకి పునాది పడింది. ఎలా పడింది? ఎప్పుడు పడింది? నేనేం చెప్పలేనిపుడు.
- శ్రీశైలంలో ఉన్న పృథ్వీగ్రహ మూలాధారం (ఇష్ట కామేశ్వరి) జాగరణ జరగటం వల్ల ఇక నుండి అంతర గ్రహాలకు చాలా మంది వెళ్ళగలరు.

-- చంద్రగ్రహ యానం చేయాలంటే అమెరికాలోని నాసా కేంద్రంలో 4 సంవత్సరాల పాటు చాలా తీవ్రమైన ట్రెనింగ్ పొందాలి.

మామూలు ట్రైనింగ్ కాదు, ఒళ్ళు హూనం అయ్యే ట్రెనింగ్ పొందాలి.

-- మరి అంతర్ గ్రహయాత్రకు ఏ ట్రెనింగ్ పొందాలి అనే విషయానికి బీజాలు ఈ నవరాత్రులలో పడి పోయాయి.

దీపావళి లోపు దీని గురించి పేపర్ల ద్వారానో లేక వేరే దాని ద్వారానో తెలుస్తుంది.

- ఈ 9 రోజులలో ఇతర గ్రహాలకు మన సాధకులలో కొంతమంది గ్యారంటీగా వెళ్ళివచ్చారు. గ్యారంటీగా.

"ఇది మాకు ఎలా తెలుస్తుంది మాష్టారు?" అంటే, మీ జీవితాలలో ఊహించని మార్పులు జరుగుతున్నా యంటే మీరు ఇతరగ్రహాలకు వెళ్ళివచ్చినట్లే.

"నేను వెళ్ళాలంటే ఎలా మాష్టారు?"

మీ మానసిక దృక్పథములో మార్పురావాలి.

- మీరు శరీరధారులుగా ఉన్నారు. బాధలు వచ్చినా ఆ వచ్చిన బాధలు మీ శరీరానికే తప్ప మీకు కాదు అనే భావన స్థిరంగా ఉండాలి.

-- ఈ విధమైన మానసిక స్థితి ఉంటే మీరు అంతరగ్రహ యాత్రకు అర్హత సంపాదించినట్లే.

-- మీ జీవితంలో మీరు ఊహించని సంఘటనలు జరి గితే, మీరు వెళ్ళి వచ్చినట్లే.

- ***ఇంకొక అద్భుతం ఏమిటంటే,***

మీరు వూహించలేని, నమ్మలేని అద్భుతం,

మానవ శరీరధారులు అంతా, శరీరధారులు కాని జీవాత్మలు కూడా ఆధ్యాత్మిక జగత్తులో మొదటి మెట్టు దాటారు.

-- మీరు చేసిన ఈ నవరాత్రి సాధన మానవజాతికి ఇంతటి మహోన్నతను అందించిందంటే అదొక గొప్ప.

***నేనెప్పుడూ చెప్తూవుంటాను కదా,***

మా తాతగారు ఆయన బావమరిది కలిసి 100 ఉపవాసాలు చేసారు. అందులో 99 మా తాతగారి బావ మరిది చేశాడు. ఒకటి మా తాతగారు చేశారు. కానీ 100 ఉపవాసాలు చేసిన ఘనత ఇద్దరికీ కలిపి లభించింది.

కానీ మీరు చేసే సాధనలు అలా కూడా ఉండ కూడదుకానీ, ముఖ్యంగా అష్టమినాడు రాత్రి జరిగిన మార్పు మానవ శరీరధారులందరినీ ఆధ్యాత్మిక జగత్తులో మొదటి మెట్టు ఎక్కించింది. దానికి నవరాత్రులలో ప్రూఫ్స్ ఇక్కడే లభించినవి.

✤ ***ఇంకొకటీ ఏం జరిగింది?***

ఇతర లోకాల నుండి ..... ఇది కొంచెం తికమక.

-- కానీ మీరు జాగ్రత్తగా అర్థం చేసుకుంటే, మీలో కొందరిలో దానికి కావలసిన బీజాలు ఉన్నవి.

-- గత ఎన్నో జన్మలుగా దాన్ని సాధించుకోవటానికి ఆత్మాహుతి ప్రయత్నాలు కూడా చేశారు.

***ఏమిటంటే,***

ఈ ఒకటిన్నర సంవత్సరాలలో పృథ్వి స్వయంగా దీక్ష తీసుకోబోతోంది.

అంటే మన శరీరం మీద అనేక బ్యాక్టీరియాలు కంటికి కనిపించనంత చిన్నవి ఉన్నాయి. 98.4 డిగ్రీల వేడి ఈ శరీరం నుండి బయటకు వస్తూవుంటే ఆ బ్యాక్టీరియాలు ఏమనుకుంటున్నాయి? ఇక్కడ పెద్ద సూర్యుడు ఉన్నాడు. అందువలన ఇంత వేడి వస్తోంది అని.

✤ మీరు డిగ్రీ పుచ్చుకున్నారు. ఆ బ్యాక్టీరియాకు అర్థం కాదు. ఎందుకని? అది అంత చిన్నది. దాని పరిధి అంత వరకే.

-- అలాగే మనం కూడా పృథ్వి మీద నివశిస్తున్న బ్యాక్టీరియాలమే. పారసైట్‌లమే.

✤ భూమి ఈ 9 రోజులలో క్రొత్త దీక్ష తీసుకుంది.

"మరి మానవులకు అర్థం కాలేదుకదా!"

మరి మీరు డిగ్రీ తీసుకుంటే బ్యాక్టీరియాకు అర్థం అవుతుందా? అలాగే ఇది.

✤ మరి మనకు ఎలా అర్థం అవుతుంది?

-- భూమి ఎలా పుట్టింది? అది మనలను ఎలా భరిస్తుంది? అని పృథ్వి గురించి ఆలోచించే వారికి పృథ్వి యొక్క ఆత్మతో దగ్గిర సంబంధం ఉంటుంది కనుక అప్పుడు మనకు అర్థం అవుతుంది.

✤ ఇన్ని మార్పులు తెచ్చిన ఈ నవరాత్రి కొన్ని క్రొత్త బాధ్యతలు కూడా తీసుకువచ్చింది.

-- శ్రీశైలం 4 ద్వారాలను సాధకులకు అనుకూలంగా మార్చటం.

-- త్రిపురాంతకం, ఉమామహేశ్వరము, అలంపురం, సిద్ధవటంలలో వాటి ధర్మకర్తలతో, పూజారులతో సంబంధం పెట్టుకొని అక్కడ అభివృద్ధి పథం వైపు నడవడం.

-- ఈ నాలుగు క్షేత్రాలు మూలాధారం (శ్రీశైలం)నకు ఉన్న 4 దళాలకు ప్రతీకలు మాత్రమే.

✤ ఇంతేకాక శ్రీశైలం నుండి తిరుపతికి వెళ్ళే దారి మధ్యలో 5 సిద్ధక్షేత్రాలు ఉన్నాయి. ఈ అన్ని క్షేత్రాలలో ఆసుపత్రులు రావాలి.

-- కచ్చితంగా అవి ఏర్పడతాయి. ఏ చక్రానికి సంబంధించిన జబ్బులు నయం చేయటానికి, ఆ చక్రం వద్ద ఆసుపత్రి పనిచేస్తుంది.

-- వీటి మీద మీకున్న అవగాహన మీకే కాకుండా ఇతరులకి పంచగలిగితే, ఆ స్థలాలలో హాస్పటల్స్ నిర్మాణం చేయగలరు.

✤ భూమి దీక్ష తీసుకునే కార్యక్రమము 1971 లోనే మొదలు పెట్టబడినా, ఈ నవరాత్రికి అది చాలా అద్భుతరూపం దాల్చింది.

-- భూమి దీక్ష తీసుకున్న ఈ తరుణంలో, శరీరధారులంతా ఆధ్యాత్మిక జగత్తులో మొదటి మెట్టు ఎక్కిన ఈ తరుణంలో, కొన్ని వేల మంది దివ్య శరీరధారులు భూమి చుట్టూ ఒక వలయంగా ఏర్పడ్డారు.

-- రాబోయే రెండన్నర సంవత్సరాలలో ఆ దివ్య శరీరధారులతో మీరు సంపర్కం పెట్టుకోదలుచుకుంటే, వారు రెడీ.

శ్రీ హల్యూషనేషన్స్‌లో పడిపోకండి.

-- దివ్య శరీరధారులతో సంపర్కం అంత తేలిక కాదు. పరిణామక్రమంలో వారు మనకంటే కొన్ని కోట్ల కోట్ల సంవత్సరాలు ముందున్నారు.

వ్యక్తుల సముదాయానికి ఈ శివరాత్రినాడు ఒక విశేష దీక్ష నేనే స్వయముగా ఇస్తాను.

-- ఈ దీక్ష మిమ్మల్ని, నాతో రాబోయే 24 కోట్ల సం॥ల వరకు కలిపి ఉంచుతుంది.

**ఒకటే షరతు,**

రోజుకు రూ. 5/- లు,

4 గంటల కాలము నా కొరకే వెచ్చించాలి.

ॐ నా వ్యక్తులైన మీకు నేనిచ్చే మొదటి నిర్దేశం ఏమిటంటే, పై నిర్దేశాలకు భంగం వాటిల్లకుండా మీ బాధ్యతల్ని ఎంత త్వరగా పూర్తి చేసుకోగలరో, ఉన్న బాధ్యతలేవో నాకు శివరాత్రి కంటే ముందు తెలపాలి.

♠ ఇది First Phase లో Enrolement మాత్రమే.

-- ఆ తర్వాత ప్రతీ పూర్ణిమకు ఈ Enrolement కార్యక్రమము + విశేష దీక్షా శిబిరం ఎక్కడో అక్కడ జరుగుతూనే ఉంటాయి.

-- వాటిని నేను లిఖిత పూర్వకంగా అధికారం ఇచ్చిన వ్యక్తులు మాత్రమే నిర్వహిస్తారు.

ॐ కానీ ఈ అధికారం పొందిన వ్యక్తులు నాకు అతి దగ్గరవారనుకునే ప్రమాదం ఉన్నది.

-- అది వారి ప్రవర్తనను బట్టి ఉంటుంది. ఇచ్చిన అవకాశం సదుపయోగం చేసుకుంటే చాలా దగ్గర వారౌతారు. లేదా Nature is Always Right.

మీ యొక్క సంపూర్ణ సమర్పణను ఆకాంక్షిస్తున్న

మీ

శ్రీరామకృష్ణ

---



రైల్వే స్టేషన్

గుంటూరు

8-57 ఎ.ఎమ్., 24-2-99

ప్రియమైన అపరిచితులైన పరిచితులకు,

యుగసంధి సంవత్సరాల యొక్క చరమ బిందువుకు చేరుకున్నాము. అనేక ట్రస్టులు పెట్టాను. పుస్తకాల పబ్లికేషన్ తెలుగులో పెట్టాను. ప్రతీ కార్యక్రమం కొద్ది మంది వ్యక్తులకు బాధ్యతగా ఇవ్వబడినది.

♣ కానీ, చుట్టూ చేరిన వ్యక్తుల యొక్క అవగాహనా సామర్థ్యము ఎలా ఉన్నది అంటే,

<u>"మాస్టరుగారు ఇన్ని కార్యక్రమాలు చేపడితే ఎలా? ఒకే దాని మీద దృష్టి కేంద్రీకరింపకపోతే ఏదీ సాధించలేమని ఆయనకి తెలియదా?"</u>

(ఇంత మర్యాదగా వారి మాటలు ఉండవు. కానీ అచ్చులో వారి మాటలు, భావాలు యధాతథముగా వ్రాయలేము కదా!!!)

♣ కొంతమంది వ్యక్తులకు ట్రస్టులు ఏర్పరచి ఒక విశేషమైన బాధ్యత అప్పచెప్పబడినప్పుడు, తిరిగి మాస్టరుగారు మాకు చెప్పాలి అనే అద్భుత సమర్పణ చేసుకున్న వ్యక్తులు నాకు వద్దు.

-- మిమ్మల్ని మీ అంతట మీరు ఒక ట్రస్టుగా ఏర్పడి వ్యక్తిగతంగా అత్యున్నత స్థాయి చేరుకోమంటే, జరిగింది మీకు విదితమే కదా!

♣ కాని మీ అందరి సలహాలు నాకు నచ్చి, సుకృతా నిలయములో వ్యక్తిగతంగా <u>నా స్వంతమైన ట్రస్టును పెట్టుకున్నాను.</u>

-- <u>ఇటువంటి పరిస్థితి కల్పించిన ప్రత్యక్ష మహనీయులు అందరికీ నా కృతజ్ఞతలు!</u>

- విభిన్న ట్రస్టులలో ఉన్నాము అనుకుంటూ పని చేయని వారికి మీరు ఇంత వరకు నా మాటలు ఏ విధంగా వినలేదో అలాగే దీనిని కూడ ఏమాత్రం పట్టించుకోరని తెలిసినా ఒక ఉచిత సలహా -
-- ట్రస్టులో ఉండదలుచుకుంటే, పనిచేయండి.
-- పని చేయలేని నపుంసకులు, అవకాశవాదులు, బాధ్యత తీసుకొనలేని వారు ట్రస్టు నుంచి రిజైన్ చేసి, సమర్థవంతులను బ్రతిమాలుకొని ట్రస్టు బాధ్యతలను నిర్వహించమని వేడుకోండి.
- అలా చేయలేని పక్షంలో ఆ మహాకాలుడే చేయవలసింది చేస్తాడు.
ఇది నా భవిష్యవాణిగా కూడ స్వీకరించవచ్చు.
- ఈ ఉత్తరాన్ని అవకాశముగా తీసుకొని పలాయనవాదులు పారిపోవచ్చు.
- సర్వ సమర్పణ నిజముగా చేసుకొనగలిగే గురుసత్తా శిష్యులకు కర్తవ్యము వారికే బోధపడుతుంది.

తస్మాదుత్తిష్ఠ కౌన్తేయ యుద్ధాయ కృతనిశ్చయః

మళ్ళీ గుర్తుంచుకోండి,

పిరికివాళ్ళు, చేతకానివాళ్ళు నాకు దూరంగా ఉండండి.

చేతనైన వాళ్ళు నన్ను ఏమీ అడగవద్దు.

మీరు సొంతంగా ఎదగండి.

ఎవరైనా, ఎప్పుడైనా నన్ను సృజనాత్మక క్రియా కలాపాలు చేపట్టదలుచుకుంటే సలహాలు అడగవచ్చు.

నా క్రింద పని చేయవద్దు. నాతో కలసి పని చేయండి.

మీ సహకారాన్ని ఆశించే,

మీ

శ్రీరామకృష్ణ

---



సుకృతావిల్లా
50, వేణుగోపాలనగర్
5.40 పి.ఎమ్., 12.3.99

ప్రియ మిత్రులకు,

సంబోధనలో మార్పు గమనించుకోండి.

- ఒకప్పుడు ఒక విశేషమైన యుగసైనికులుగా బాధ్యతను పూర్తిగా మన మీదే వేసుకొని నవయుగ నిర్మాణం కొరకు గురువుల, మానవేతర ప్రాణుల సహాయము కోరనక్కర లేదని చాలా తీవ్రముగా ప్రయత్నించాను.
-- కానీ పరిస్థితులు <u>మానవేతర ప్రాణుల</u> సహాయము తీసుకోక తప్పదని నిరూపిస్తున్నాయి.
- గురువులు ఎప్పుడూ అవకాశము ఇస్తూనే ఉంటారు.
-- 27 మందికి తగ్గకుండా ఒక సమూహముగా ఏర్పడి, వారిలో ప్రతి ఒక్కరూ రోజుకు రూ. 5.00, నాలుగు గంటల సమయము ఇస్తూ,
-- చెప్పిన పని చెప్పినంతే చేస్తూ, లక్ష్యసాధన మాత్రము చెప్పిన దాని కంటే ఎక్కువ సాధించగలిగే ప్రేమమయ సమూహాన్ని ఏర్పరచగలిగితే,
-- ప్రతీ అమావాస్య, పౌర్ణమికి ఆ రూ. 5.00 లను నా వద్దకు, సుకృతావిల్లాకు తీసుకుని వస్తే,
-- ఆ సమూహపు కాలాన్ని, ధనాన్ని ఎలా ఉపయోగించుకోవాలో నేను సలహాలు ఇవ్వగలను.
- ఈ వాక్యాలను మళ్ళా చదువుకోండి.
-- VIBGYOR VEDIC TRUST, GUNTUR పూర్తిగా నా బాధ్యత.

-- నాతో కలిసి పని చేయాలనుకొనేవారు రోజుకు రూ. 5.00 లు, 4 గంటల కాలాన్ని నేను చెప్పినట్లు ఉప యోగించుకోవలసి ఉంటుంది.

-- ప్రతీ నెల అమావాస్య, పౌర్ణమికి 15 x 5 = రూ. 75.00, 15 x 4 = 60 గంటల కాలము నాకు సమర్పించవలసి ఉంటుంది.

-- వరుసగా రెండు పక్షములు అనగా అమావాస్య, పౌర్ణమిలు Miss అయితే, మరి, మీరు నాతో ఏ విధమైన సంబంధము పెట్టుకోవక్కరలేదు.

❋ ఒక విధంగా ఇటువంటి వారు అందరూ నా అంశ ములే. నా ఆధ్యాత్మిక శరీరములోని భాగములే.

-- అంచేత వారే నేను, నేనే వారు!
నాకు వారికి అభేదము!!

❋ మిత్రులని సంభోదించబడిన మీరు ఈ స్థాయికి ఉండనక్కరలేదు.

-- మీకు తోచినప్పుడు, పరిస్థితులు అనుకూలించిన ప్పుడు, ఇంకా మీరు స్వయముగా పెట్టుకునే అవ రోధాలు నుంచి ముక్తి చెందించుకొనగలిగితే, మన యొక్క అనేక ట్రస్టులలో మీ సమయాన్ని, ధనాన్ని వెచ్చించి చాలా గొప్ప కార్యకర్తలని పేరు తెచ్చుకోండి.

❋ "ఒక్క అనుగ్రహ నగర్‌కు తప్ప ఇతర ట్రస్టుల యొక్క ఏ విధమైన ఆర్థిక, లేక ఇతర ప్రణాళికలు, కార్య క్రమాలలో తీసుకునేవి వారి స్వయం నిర్ణయాలే.

-- మరెళ్ళ శ్రీరామకృష్ణ అను పేరుగల, శ్రీకామరాజు పుత్రుడినైన నాకు ఎటువంటి సంబంధము లేదు.

❋ నా సలహాలుకాని, ఎటువంటి కార్యాలు చేయాలి అనే అనుమానాలు కాని ఈ సంవత్సర కాలములో ట్రస్టు కన్వీనర్‌లకుగాని, ట్రస్టీలకు గాని రాలేదు.

-- అందువల్ల అదే ఆదర్శాన్ని ఇంకనూ కొనసాగిస్తూ,

-- ఆ మహాకాలుని పర్యవేక్షణలో మీదైన రీతిలో జీవిస్తా రని ఆశిస్తూ,

గురుసత్తా మరియు మహాకాలుని యొక్క ప్రేరణ మీకు లభించాలని, దానిని మీరు గమనించి తదను గుణ్యంగా ఆచరిస్తారని ఆశిస్తూ,

మీ మిత్రుడు,
శ్రీరామకృష్ణ

P.S. : చెప్పింది చెప్పినా అర్థం అవకపోవటం మన సుగుణాలలో ఒకటి. కనుక మళ్ళా చెప్తున్నాను.

VIBGYOR VEDIC TRUST మరియు అనుగ్రహనగర్ నిర్మాణము మాత్రమే సంపూర్ణముగా నా పర్యవేక్షణలో ఉన్నది. వీటి యొక్క ఆర్థిక, ఇతర వనరుల సమీకరణ నా బాధ్యత కాదు.
పని చేసే తీరు మాత్రమే నా సలహాల మేరకు జరుగుతుంది.

-- మిగతా ట్రస్టుల యొక్క కార్యక్రమాలుగాని లేక ఇతరులు ఎవ్వరైనా నా సలహానుకాని, నాకు అనుకూలముగా ఉన్న సమయములో కోరవచ్చు.

-- సలహా అడిగిన మీరు తక్షణమే దానిని పాటించారా లేదా అన్నది నేను పట్టించుకోను. మీరు సలహాలు అడిగినా మీరు నిశ్చింతగా ఉండవచ్చు.

-- అడగటం మానవద్దు. కనీసం ఆ మాత్రము సంబంధము నన్ను మీతో ఉంచుకోనివ్వండి.



# డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 6. | శ్వాస ధ్యానము | 20.00 |
| 7. | నవ్యయుగావతరణకు ఏకాదశ పుష్పాలు | 18.00 |
| 8. | అనుగ్రహ మాలామంత్రము | 35.00 |
| 12. | పతంజలి యోగసూత్రాలు | 10.00 |
| 13. | స్వర్ణయుగము మాసపత్రిక పాతసంచికలు | 160.00 |
| 15. | శ్రీమహాకాల చక్రవర్తి యంత్ర ధ్యానము | 75.00 |
| 16. | గుప్తవిద్య - ఒక పరిచయం | 45.00 |
| 17. | మహాకాలుని పిలుపు | 100.00 |
| 18. | మహాకాలుని శంఖారావం | 120.00 |
| 001. | సాయి భక్తుల జీవిత విధానం | 5.00 |
| 002. | సాయి అనుగ్రహానికి ఆచరణ సూత్రాలు | 5.00 |
| 003. | నా లక్ష్యము - నా సందేశము | 5.00 |
| 004. | ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే | 5.00 |
| 005. | త్రిముఖీ గాయత్రీమాత ధ్యానవిధానము | 5.00 |
| 006. | కాలము - లక్ష్యము | 5.00 |
| 007. | యుగసైనికులుగా మన కర్తవ్యము | 5.00 |
| 008. | భూమిపై సశరీరంగా ఉన్న కల్కి అవతారమూర్తి | 5.00 |
| 009. | శ్రీచక్రము | 5.00 |
| 010. | మహాత్ములు నివసించిన స్థల ప్రభావము - | 3.00 |
| 013. | టైమ్ అండ్ స్పేస్‌ని అధిగమించే ప్రక్రియ | 3.00 |
| 014. | కృష్ణ చేతనత్వం వైపు ప్రయాణం | 3.00 |
| 015. | పృథ్వీగ్రహానికి రక్షణా కవచం | 3.00 |
| 016. | నిరంతర మౌనము | 3.00 |
| 017. | ఒకే విశ్వము - ఒకే ధర్మము - ఒకే భాష | 3.00 |
| 018. | సమస్యల పరిష్కారానికి 3 అద్భుత సూత్రాలు | 3.00 |
| 019. | హిమాలయ శక్తిధారలు | 3.00 |
| 020. | వైద్యాలయము - విద్యాలయము - దేవాలయము | 3.00 |
| 021. | సమయదానము - అంశదానము - ప్రతిభాదానము | 3.00 |
| 022. | గతకాలపు తప్పిదం - ఈనాటి కర్తవ్యం | 3.00 |
| 023. | దీక్షా విజ్ఞానము - గురువు యొక్క పాత్ర | 3.00 |
| 024. | లక్ష్యాన్ని సాధించటానికి స్వాధ్యాయంతో సాగండి | 3.00 |
| 029. | దేవాలయాలు - మానసికస్థితి | 3.00 |
| 030. | భగవన్నామము యొక్క మహిమ | 3.00 |
| 031. | స్వాధ్యాయంతో సామూహిక కుండలినీ జాగరణ | 3.00 |
| 032. | గురువుకు తగిన శిష్యులం కాగలమా? | 3.00 |
| 033. | ఆధ్యాత్మిక విజ్ఞానము - నియమాలు | 3.00 |
| 034. | విప్లవకారులం కాగలమా? | 3.00 |
| 035. | ఆలోచనలలో విప్లవం - విచారక్రాంతి | 3.00 |
| 036. | గాయత్రీ మంత్రంతో ప్రతిరోజూ క్రొత్త జన్మ | 3.00 |
| 037. | యుగసంధి - ఈశ్వరేచ్ఛ | 3.00 |
| 038. | 2000 A.D. తరవాత వస్తున్న మార్పులు | 3.00 |
| 039. | ఈనాటి ఈశ్వరేచ్ఛ పృథ్వీ స్వర్గంగా మారటం | 3.00 |
| 040. | అనుగ్రహ మాలామంత్రము | 3.00 |
| 043. | ధ్యానానికి మొదటి మెట్లు యమ, నియమాలు | 20.00 |
| 044. | భగవద్గీత ఉపన్యాసాలు - 1 | 20.00 |
| 045. | భగవద్గీత ఉపన్యాసాలు - 2 | 20.00 |
| 046. | భగవద్గీత ఉపన్యాసాలు - 3 | 20.00 |
| 047. | భగవద్గీత ఉపన్యాసాలు - 4 | 20.00 |
| 048. | భగవద్గీత ఉపన్యాసాలు - 5 | 20.00 |
| 049. | భగవద్గీత ఉపన్యాసాలు - 6 | 20.00 |
| 050. | భగవద్గీత ఉపన్యాసాలు - 7 | 20.00 |
| 051. | భగవద్గీత ఉపన్యాసాలు - 8 | 20.00 |

ప్రతులకు:

పి. సీతారాముడు, H/o. శ్రీ కె. భాస్కరరావు, 7-3-14, నరసయ్య అగ్రహారం,
భీమవరం - 534 203, ప.గో. జిల్లా. ఫోన్ నెం. 94407 53115